ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, జూలై 18, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VI నంబరు -- 4

శకసంవత్సరము - 1924, ఆషాఢం - 27

## THURSDAY, THE 18th JULY, 2002

### 11 L.A. VIII S. VOL-- VI No. - 4

*27- ASHADH , 1924 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( ఎనిమిదవ సమావేశము : నాల్గవరోజు )

## గురువారము, జూలై 18, 2002

## సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

------

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

7. ప్రభుత్వ బిల్లు

2002, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్సు బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో సాగుచేయగల పేదప్రజలకు ప్రభుత్వ మిగులు భూమిని, బంజరు భూములను పంపిణీ చేయుట గురించి.

9. ప్రకటన

శాసనసభ కార్యకలాపాలను తేజా టీవి ద్వారా ప్రసారం చేయుట గురించి

--------

## సభా కార్యక్రమము

MADAM SPEAKER: There is an Adjournment Motion given notice of by Dr.Y.S. Rajasekhara Reddy and others regarding failure of Government in controlling the sale of spurious seeds in the open market and unable to supply good quality of seeds on subsidy by the Government thereby causing huge losses to the farmers and the ryots who are on the verge of committing suicides in the State.

There is another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding failure of Government in controlling the supply of spurious seeds by the Government to the farmers in the State thereby causing huge losses and the farmers in the State are agitating very much.

Both the Adjournment Motions have been disallowed.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- రైతుల కల్తీ విత్తనాల విషయంలో గవర్నమెంట్ ఈ విధంగా ఉదాసీన వైఖరితో వుండడం ఎంతవరకు సమంజసం?

మేడమ్ స్పీకర్:- మీరు ఇంకో రూపంలో ఇస్తే రేపటికి పోస్ట్ చేస్తాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఏ రూలు క్రింద నోటీసు ఇవ్వమంటే ఆ రూలు క్రింద నోటీసు క్రింద ఇస్తాము.

మేడమ్ స్పీకర్:- 304లో మీకు అవకాశం వస్తుంది. ఇవ్వండి. పోస్ట్ చేస్తాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- 304 వేరే ఇచ్చాము. కాలింగ్ అటెన్షన్ అయినా ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- మీరు ఇస్తే నేను కాలింగ్ అటెన్షన్ క్రింద పోస్ట్ చేస్తాను. కూర్చోండి. క్వశ్చన్ నెం. 4536-జెడ్ (21).

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## విశాఖపట్టణం జిల్లా, అచ్యుతాపురం వద్ద స్పెషల్ ఎకనమిక్ జోన్‌ను ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం. 21 (4536-జెడ్).

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పర్వాడ)- గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విశాఖపట్టణం జిల్లాలోని అచ్యు తాపురం వద్ద ఒక ప్రత్యేక ఆర్థిక జోన్‌ను నెలకొల్పడానికి ఏదేని ప్రతిపాదన వుందా?
ఆ) అయితే, దానికి సంబంధించిన వివరాలు ఏమిటి?

**భారీ పరిశ్రమలు శాఖా మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు)**

అ) అవునండీ.
ఆ) అచ్యుతాపురం వద్ద అభివృద్ధి చేస్తున్న ప్రత్యేక ఆర్థిక జోన్‌కు, భవిష్యత్తులో రాష్ట్రంలో అభివృద్ధి పర్చే ప్రత్యేక ఆర్థిక జోన్‌లకు కూడా ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్ (ఎ.పి.ఐ.ఐ.సి) ను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. విశాఖపట్టణం జిల్లాలోని అచ్యుతాపురం, రాంబెల్లి మండలాల లోని 9200 ఎకరాల భూమిని సేకరించే ప్రక్రియను ఎ.పి.ఐ.ఐ.సి. ప్రారంభించింది. ఒకటవ దశలో 3500 ఎకరాలు, రెండవ దశలో 5700 ఎకరాలు ప్రత్యేక ఆర్థిక జోన్‌ను ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడమవుతుంది. ఎస్.ఇ.జడ్.ల కోసం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలననుసరించి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేక ఆర్థిక జోన్‌లను నెలకొల్పడం కోసం సమగ్రమైన స్వరూపాన్ని సమకూర్చడానికి ప్రత్యేక ఆర్థిక జోన్ విధానాన్ని ఆమోదించింది.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, గౌరవనీయ భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

1) 9,200 ఎకరాల భూ సేకరణ చేస్తున్నందుకు స్థానిక రైతాంగం ఆందోళన చెందుతున్నారు. రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వ కమిటీ ద్వారా న్యాయమైన, సరసమైన నష్ట పరిహారం చెల్లిస్తారా?

2) స్పెషల్ ఎకనమిక్ జోన్‌కు చాలా భారీ ఎత్తున ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మేము, ముఖ్యమంత్రిగారి మరియు మంత్రిగారి దయవలన చైనా వెళ్లి వచ్చాము. అక్కడ సంఘై జి.డి.పి. రేటు వల్ల కానీ, ఇతర ఆదాయాల వల్ల కానీ, దేశ చరిత్రలోనే అది స్పెషల్ ఎకనమిక్ జోన్‌గా అభివృద్ధి చెందిందని మాకు అర్థం అవుతున్నది. ఇలాంటి స్పెషల్ ఎకనమిక్ జోన్ మన రాష్ట్రంలోని మా జిల్లాలోని మా ప్రాంతంలో రావడం మన అదృష్టంగా భావించి ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ స్పెషల్ ఎకనమిక్ జోన్‌కు కేంద్ర ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయం అందిస్తూ వున్నదా?

3) విశాఖపట్టణానికి యాక్సెస్ కోసం పోర్ట్, ఎయిర్ పోర్ట్ అలాగే సింగిల్ లైన్ ఎక్స్‌ప్రెస్‌వే రోడ్డు ఎందుకంటే కొన్ని వందల, వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం వున్నది గనుక ఈ మూడు మౌళిక సదుపాయాలను కల్పిస్తారా?

4) ఎవ్వరైతే భూములు కోల్పోయి నిర్వాసితులు అవుతారో వారికి రీ హాబిలిటేషన్, రీ సెటిల్‌మెంట్ ప్రొవైడ్ చేస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సత్యనారాయణమూర్తి చెప్పినట్లు 9,200 ఎకరాల భూ సేకరణ అంటే 3,500 ఎకరాలు మొదటి దశలో, 5,700 ఎకరాలు రెండవ దశలో చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ల్యాండ్ ఎక్విజేషన్ యూనిట్స్‌ను డెప్యూటి ఇకలెక్టర్ న్యాయకత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు ల్యాండ్ ఎక్విజేషన్ ప్రారంభం అయింది. త్వరిత గతిన జరుగుతుందని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవది ఈ స్పెషల్ ఎకనమిక్ జోన్ అనేది కేవలం ఒక రాష్ట్రానికి, ఒక దేశానికే గాకుండా ఆ ప్రాంతంలో వున్న అన్ని పరిశ్రమల పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సౌదీ కంట్రీస్‌ను మార్గదర్శకంగా తీసుకుని భారత దేశ ప్రభుత్వం కూడా మంజూరు చేయడం జరిగింది. ఈ స్పెషల్ ఎకనమిక్ జోన్‌ని ప్రయివేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్‌లో అది టేకప్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి ఒక ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేయడాకి కె.పి.ఎం.జి. కన్సల్టెంట్ ద్వారా చేయడం జరిగింది. ఇప్పుడు దానికి కావలసిన కనీస వసతులన్నీ కూడా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ప్రక్రియ ప్రకారమే ఏర్పాటు చేయడం జరిగింది. దాని కోసం ప్రత్యేకంగా గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ కూడా గంగవరంలో డెవలప్ చేయడం జరుగుతుంది. పోర్ట్ నుంచి కూడా స్పెషల్ ఎకనమిక్ జోన్‌కు ప్రత్యేక కారిడార్‌ను కూడా ఏర్పాటు చేసి అన్ని రకాల సదుపాయాలు అటు ఎయిర్‌పోర్ట్, సీ పోర్ట్ , రోడ్స్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌తో తయారు చేసి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమై విషయం. విశాఖపట్టణం జిల్లాకే గాకుండా దేశానికే అత్యంత ముఖ్యమైనది. ఇప్పుడు సభ్యులు చెప్పినట్లుగా ఇటీవల నాలుగైదు దేశాలు తిరిగాము. బీజింగ్, సియోల్, హాంకాంగ్, మరియు సింగపూర్ తిరిగినప్పుడు అక్కడ ఆర్థిక పెను మార్పులు కేవలం ప్రత్యేక స్పెషల్ ఎకనమిక్ జోన్ వలన వచ్చిన సంగతి మేము గమనించడం జరిగింది.
ఉ.8.40

దీనివల్ల అన్ఎంప్లాయ్‌మెంట్ కూడా చాలా వరకు సాల్వ్ అవడమే కాకుండా ఆర్థిక వ్యవస్థ కూడా చాలా వరకు అభివృద్ధి చెందడానికి అవకాశం వుంది. అటువంటి కార్యక్రమాలలో స్థానిక శాసన సభ్యులను, పార్లమెంట్ సభ్యులను ఇన్‌వాల్వ్ చేస్తే, భూ సేకరణ వంటి సమస్యలను, రైతుల సమస్యలను వెంట వెంటనే వేగంగా పరిష్కారం చేయడానికి వీలుంటుంది కాబట్టి నేను మంత్రి గారిని కోరేది, దీనిని ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా తీసుకోవాలి. భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారు చాలా అనుభవం వున్న వ్యక్తి కాబట్టి పంచవర్ష ప్రణాళికల క్రింద తీసుకుని, 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు టైమ్ తీసుకోకుండా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ క్రింద తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర రావు (వరదన్నపేట): అధ్యక్షా, తెలంగాణాలో వరంగల్ జిల్లాకు చాలా ప్రాముఖ్యత వుంది. వరంగల్లు జిల్లా పెద్ద జిల్లా. హైదరాబాదు టు వరంగల్లును ఇండస్ట్రియల్ కారిడార్‌గా గుర్తిస్తామని చాలా సార్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది. అక్కడి ప్రజలు ఆ మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది, అది ప్రభుత్వ ఆలోచనలో కూడా వుంది. దయచేసి హైదరాబాదు టు వరంగల్ ను ఇండస్ట్రియల్ కారిడార్‌గా గుర్తించి డవలప్ చేసే ఆలోచన ఎంతవరకు వచ్చిందనేది చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా విశాఖపట్నం నుండి కాకినాడ వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌గా గుర్తిస్తామని ప్రభుత్వం చెప్పినట్లుగా పేపర్లలో చూసాము. దాని విషయంలో ఏమి చేయబోతున్నారో చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) : అధ్యక్షా, మేము షాంఘై వెళ్లినపుడు ఫారిన్ ఇన్‌వెస్ట్‌మెంట్‌తో వారి పెర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగిందని, అక్కడ నేషనల్ ఇన్‌కమ్ పెంచుకున్నామని వారు చెప్పడం జరిగింది.

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)**

తప్పేమీ లేదండి. If it is a good suggestion it can be adopted. మైండ్ ఓపెన్‌గా వుండాలి, బాగా వున్న ఏ పాలసీ అయినా తీసుకోవచ్చు. Nothing is wrong in it and it is the policy of Sri N. Chandrababu Naidu. అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఫారిన్ ఇన్‌వెస్ట్‌మెంట్‌ను విపరీతంగా వాడుకోవడంవల్ల అక్కడ పెర్ క్యాపిటా ఇన్‌కమ్ బాగా పెరిగిందని అంటూ వారు పబ్లిష్ చేసిన బుక్‌లోనే వ్రాసారు. I have purchased one book. అందులోనే వారు వ్రాసారు. ఇక్కడ మీరేమన్నారంటే, In the State they are guidelines of the Government of India. అన్నారు. అసలు ఈ గైడ్ లైన్స్ ఏమిటి, వాటి గురించి బ్రీఫ్ చేయగలరా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. జి.ఉమ(తెనాలి) : అధ్యక్షా, స్పెషల్ ఎకనామిక్ జోన్ అనేది ప్రారంభించడం శుభసూచకమైనా, ఎకనామిక్ జోన్‌లో కొంత మేరకు ట్రేడ్ జోన్‌గా, హైటెక్ జోన్‌గా డవలప్ చేయడానికి అవకాశం వుంది. ఇటువంటి స్పెషల్ ఎకనామిక్ జోన్‌లను ఇతర పట్టణాలలో ప్రారంభించడానికి ఏదైనా ఆలోచనలు ప్రభుత్వం దగ్గర వున్నాయా అని అడుగుతున్నాను.

శ్రీ కె.విద్యాధర రావు : అధ్యక్షా, ఇందాక, I have answered one part. సత్యనారాయణ గారు రిహాబిలిటేషన్ గురించి అడిగారు. రిహాబిలిటేషన్ విషయంలో వారికి అనుభవం వుంది. తప్పకుండా వారిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, జిల్లా అడ్మినిస్ట్రేషన్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని వారిని రిహాబిలిటేట్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుని, ఇన్ టైమ్‌లో డబ్బు కూడా డిపాజిట్ చేసింది. అది వారికి కూడా తెలుసు. అదే విధంగా రిహాబిలిటేషన్స్‌లో ఏ మాత్రం లోపం లేకుండా అన్ని చర్యలూ తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

రెడ్డి సత్యనారాయణ గారు మాట్లాడుతూ, టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా చేస్తారా, శాసన సభ్యులను, ప్రజా ప్రతినిధులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలని అడిగారు. We are always taking peoples' representatives into confidence while acquiring land. ఎందుకంటే చాలా మంది రైతులు, అక్కడ వున్న ప్రజల యొక్క భూములు ఇన్‌వాల్వ్ అయి వుంటాయి కాబట్టి వారితో నెగోషియేట్ చేసి చేయడానికి We will take them into confidence and do it as a time bound programme. తరువాత దీనికి కూడా ఒక టైమ్ బౌండ్ ఛార్ట్ పెట్టుకుని చేయడం జరుగుతుంది. ఇప్పుడు రోడ్ షోస్ జరుగుతున్నాయి. స్పెషల్ ఎకనామిక్ జోన్‌లు మార్కింగ్ చేయడం కోసం, తరువాత డెవలపర్స్‌ను ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి ఐడెంటిఫై చేయడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో వుంది. అదే విధంగా ఫేజ్-1 ను 2003 నాటికి పూర్తి చేయాలని, డవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నాము. అట్లాగే, ఫేజ్-2 క్రింద 2007 నాటికి మొత్తం 9,200 ఎకరాలనూ డవలప్ చేయడం జరుగుతుంది.

అలాగే, అప్పల సూర్యనారాయణ గారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ గురించి చెబుతారా అని అన్నారు. It is a policy matter. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎగ్జిమ్ పాలసీని కూడా అనౌన్స్ చేసింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాని, స్టేట్ గవర్నమెంట్ కాని దీనికి ప్రత్యేకమైన పాలసీ మేటర్‌ను కూడా డిసైడ్ చేయడం జరిగింది. అది చాలా పెద్దది. తమరు హౌజ్‌లో ప్లేస్ చేయమంటే, I do not mind in placing a copy of the policy on the Table of the House. కాని ముఖ్యంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉద్దేశ్యం ఏమిటంటే, ఈ డ్యూటీ ఫ్రీ ఎన్‌క్లేవ్స్‌గా స్పెషల్ ఎకనామిక్ జోన్‌లను ఇయర్ మార్క్ చేయాలని. అందులో ట్రేడ్ కాని, కామర్స్ కాని, ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్ కాని, వీటినన్నిటినీ కూడా డ్యూటీ ఫ్రీగా ప్రభుత్వం కొన్ని రాయితీలను కల్పించింది. ఉదాహరణకు ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్ డ్యూటీ వుండదు. అందులో వచ్చిన లాభాలను తిరిగి వారి దేశాలకు తీసుకుని వెళ్లాలంటే ఎటువంటి ఆటంకమూ లేకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నారు. అలాగే రుపీ టు డాలర్, డాలర్ టు రుపీ కన్వర్టబిలిటీకి కూడా ఏ రకమైన ఆటంకమూ లేకుండాను, ఫారిన్ డైరక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ కూడా తీసుకోవడానికి ఫారిన్ బ్యాంక్స్ యొక్క బ్రాంచెస్ ఇక్కడ ఓపెన్ చేసి, వాటి ద్వారా ఇన్‌వెస్ట్‌మెంట్స్ తీసుకురావడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇన్‌కమ్ టాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం కూడా జరిగింది.

అలాగే కస్టమ్స్ క్లియరెన్స్ విషయంలో స్పీడీ క్లియరెన్స్ కూడా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. Simplification of procedure and certification for Central Taxes and Customs. ఇటువంటివి అన్నిటికీ కూడా ఈనాడు గవర్నమెంట్ రాయితీలను కల్పించడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధంగానే, ఆ గైడ్‌లైన్స్‌తోనే, ఈనాడు అనేక ప్రొసీజర్స్‌ను సింప్లిఫై చేస్తూ, టాక్స్ ఫ్రీ చేస్తూ, ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను అట్రాక్ట్ చేయడం కోసం అనేక రాయితీలను ఇవ్వడం జరిగింది. ఈ ఇండస్ట్రియల్ జోన్ అనేది, స్పెషల్ ఎకనామిక్ జోన్ అనేది, It is going to be treated like a country within a country.

నేను ఇందాకే మనవి చేసాను, ఇది ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో సంబంధించింది కాదు. ఆ ప్రాంతాలలో వుండే దేశాలు అన్నీ కూడా పెట్టుబడులను అక్కడ పెట్టుకుని, ఎక్స్‌పోర్ట్ చేస్తే, తద్వారా ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతుంది, ఎకానమీ కూడా స్ట్రెంగ్దెన్ అవుతుంది, ఇన్‌వెస్ట్‌మెంట్స్ కూడా భారీ ఎత్తున వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు దయాకర రావు గారు అడుగుతూ, కాకినాడ టు వైజాగ్ ఇండస్ట్రియల్ కారిడార్ గురించి అడిగారు. కాకినాడ టు వైజాగ్ కారిడార్‌లోనే స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను పెట్టడం జరిగింది. దాని ద్వారా అక్ కడ ఇండస్ట్రియల్ కారిడార్ పెరిగే అవకాశం వుంది. హైదరాబాదు టు వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ గురించి కూడా వారు అడిగారు. Though it is a separate thing and though it is not a special economic zone ఇండస్ట్రీస్‌ను కొన్ని ప్రాంతాలలో ఐడెంటిఫై చేసి, కేవలం హైదరాబాదుకో, విశాఖపట్నానికో పరిమితం అవకుండా, మౌలిక సదుపాయాలు ఎక్కడెక్కడైతే వున్నాయో వాటిని అన్నిటినీ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హైదరాబాదు టు వరంగల్ మధ్య ఇండస్ట్రియల్ కారిడార్‌ను డవలప్ చేయడం జరుగుతుంది.

అట్లాగే ఉమ గారు అడిగారు, ఇంకా ఎక్కడైనా ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లను ప్రోత్సహిస్తున్నారా అని. అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ జోన్ అని ఇప్పుడు కుప్పంలో ఏర్పాటు చేయడం జరిగింది. స్పెషల్ ఎకనామిక్ జోన్ క్రింద ఈనాడు కాకినాడ పోర్ట్‌ను పెట్టుకుని, పోర్ట్ అథారిటీ వారు డవలప్ చేసుకుందామంటే, దానికి అనుమతినివ్వడం జరిగింది. ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్ కాన్‌సెప్ట్ అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్, అక్వాకల్చర్, సీ ఫుడ్ ఇండస్ట్రీ కోసం 1, 2 చోట్ల డవలప్ చేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఈనాడు ఇండస్ట్రీలను ప్రమోట్ చేయడానికి, ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను అట్రాక్ట్ చేయడానికి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికీ, ఉపాధి కల్పించడానికీ ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్‌ల ఏర్పాటుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదైతే నిర్ణయం తీసుకుందో, దానిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించడానికి సిద్ధంగా వున్నదని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, ఒక పదం వాడారు. దానిని వాడకుండా వుంటే బాగుండేది. 'కంట్రీ వితిన్ ఎ కంట్రీ' అనే పదం వాడారు. దానివల్ల తప్పుడు సంకేతాలు బయటకు వెళతాయి. ఇక రెండోది, లేబర్ లాస్ విషయంలో, చైనాలో కాని, మిగతా ప్లేసెస్‌లో కాని, సెపరేట్‌గా లేబర్ లాస్ వర్తించేటట్లు చేస్తున్నారు. ఇక్కడ కూడా ఆ రకమైన ఆలోచన వుందా అనేది కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ కె.రామచంద్ర రాజు (ఉండి): అధ్యక్షా, తమరి, ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల శాసన సభ్యులందరూ సుమారు 5, 6 దేశాలు పర్యటించి, వారి అనుభవాలను చెప్పినపుడు మేము కూడా అక్కడకు వెళ్లడం జరిగింది. అక్కడ కాంగ్రెస్ శాసన సభ్యులతో సహా అందరూ ఏమన్నారంటే, ఎక్కడైతే ఎయిర్‌పోర్ట్స్ వున్నాయో, ఎక్కడైతే ఓడ రేవులు వున్నాయో, ఎక్కడైతే ఎకనామిక్ జోన్స్ వున్నాయో అక్కడ బాగా అభివృద్ధి చెందింది, అందుచేత మనం కూడా మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా చేయాలని వారందరూ కూడా ఏకగ్రీవంగా చెప్పడం జరిగింది. అయితే అదే ఉద్దేశ్యంతో కాకినాడ పోర్ట్‌ను ప్రైవేటీకరణ చేసి అభివృద్ధి చేయాలంటే, ఎంతోమంది దానికి అడ్డం తగలడంవల్ల ఆ పని ఇంకా పూర్తి కాని పరిస్థితి ఏర్పడింది.

ఉ.8.50

అలాగే, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణ జిల్లాలు అక్వాకల్చర్ సాగులో దేశంలోనే ప్రథమంగా ఉన్నాయి. అయితే, బందరులో కూడా దాన్ని అభివృద్ధి చేస్తే, ఫారెన్ ఎక్స్ఛేంజ్ రావడానికి, చేపల ఎగుమతికి ఆస్కారం ఉంటుంది. కాకినాడ, బందరు రేవులను అభివృద్ధి చేసే ఆలోచనేదైనా ఉందా అని మంత్రి గార్ని అడుగుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు నేను వాడిన పదాన్ని సరిగా అర్థం చేసుకున్నట్లు లేదు. duty free enclosure అని చెప్పాను. అది కొంత మందికి అవగాహనకి రాదన్న ఉద్దేశ్యంతో, వాటికి ప్రత్యేకమైన చట్టాలు వర్తిస్తే, అవి స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏరియాకి వర్తిస్తే it is like a country within the country... రాష్ట్రంలో ఉన్న నిర్ణయాలు, ట్యాక్సెస్ అన్ని చట్టాలు ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో పెట్టిన పరిశ్రమలకు వర్తించవు. వాటికి ప్రత్యేకమైన చట్టాలు ఉంటాయని నేను ఆ మాటా వాడానే కానీ దేశభక్తికి, దేశానికి మరో రకంగా ఉద్ధేశించలేదు. ఇంద్రసేన రెడ్డి గారు ఆ విధంగా ఆ పదాన్ని అర్థం చేసుకొంటే నేనేమి చేయలేను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- ఆ రకమైన పదాలు వాడడం వల్ల బయట ఇబ్బంది వస్తోంది.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధరరావు :- అందరికీ దేశభక్తి ఉంది. మొన్న సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా, దేశ ప్రజలందరూ కలసికట్టుగా మనమంతా ఒకటే అని ప్రకటించడం జరిగింది. ప్రతి పదాన్ని వక్రీకరిస్తే మరొక

రకమైన అర్థం వచ్చే అవకాశం ఉంది. లేబర్ లాస్ విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు చైనా దేశాన్ని పర్యటించి వచ్చిన తరువాత, మనం అనేక మార్గదర్శకాలు తీసుకోవాలని పదే పదే చెప్పారు. నర్సింహయ్య గారు అభ్యంతరాలు పెట్టినా, ఆయన్ని ఒక పర్యాయమైనా చైనా పర్యటిస్తే ఆ విషయాలు అర్థం చేసుకోవచ్చని చెప్పడం జరిగింది. లేబర్ లాస్ విషయంలో ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కొన్ని అమెండ్‌మెంట్స్ కూడా చేసింది. కేంద్ర ప్రభుత్వ అనుమతి నిమిత్తం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాన్‌కరెన్స్ కోసం పంపించడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లేబర్ లాస్‌ని మారుస్తోందని, దానిని అనుసరించి నిర్ణయాలు తీసుకోండని ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. "We are already on that job. We have already amended certain laws and sent to the Government of India for concurrence" అని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. శ్రీ రామ చంద్రరాజు గారు మాట్లాడుతూ, పోర్టులు ఉన్న చోట స్పెషల్ ఎకామిక్ జోన్స్‌ని ఏర్పాటుచేయడానికి అవకాశం ఉందని, కాకినాడ పోర్టు గురించి ప్రస్తావించారు. క్యాప్టీవ్‌గా స్పెషల్ ఎకనామిక్ జోన్ కావాలంటే, వారు ఏర్పాటు చేస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చి, కేంద్ర ప్రభుత్వ అనుమతిని కోరడం జరుగుతోంది. కోస్తా ప్రాంతంలో సీ ఫుడ్ ఇండస్ట్రీస్‌ని అభివృద్ధి చేయడానికి, అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్‌తో ఏర్పాటు చేస్తామని ముందే చెప్పాను. మనం గుర్తించిన 12 స్మాల్ పోర్టుల్లో మచిలీపట్నం పోర్టు కూడా ఉంది. దాన్ని కూడా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- మొన్న నేను చైనా దేశం పర్యటించి వచ్చాను. అక్కడ ఎకానమి డెవలప్ కావడానికి అగ్రికల్చర్ మరియు ఇండస్ట్రియల్ బేస్ కారణ మని తెలిసింది. అక్కడ ఉన్న ప్రతి రైతు పరిశ్రమల్లో పనిచేస్తూ పార్ట్‌టైమ్ గా అగ్రికల్చర్ చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. మీరు భవిష్యత్తులో పెట్టబోయే భారీ పరిశ్రమలు స్పెషల్ ఎకనామిక్ జోన్‌తోబాటు గ్రామాలకు దగ్గరలో మేజర్ ఇండస్ట్రీస్‌ను పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి):- అధ్యక్షా, ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్ లాగా wherever economy is getting...సింగపూర్, మలేషియాల్లో కొన్ని టూరిజం స్పోర్ట్స్ they are giving maximum amount of money to the Government rather than major industry. కాబట్టి, వాటర్ వరల్డ్, వాటర్ స్పోర్ట్స్ వంటివి ఎకనమిక్ జోన్‌లో ఇంక్లూడ్ చేసే ప్రతిపాదన ఉందా ? మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణ గారు చైనా వెళ్లి వచ్చానని అంటున్నారు. చాలా సంతోషం. అక్కడున్న రైతాంగం పరిశ్రమలలో పనిచేస్తూ, పార్ట్‌టైమ్‌గా వ్యవసాయపనులు చేస్తున్నారని అన్నారు. ఒక విషయం గుర్తుంచుకోవాలి. అక్కడ ఉన్న చట్టాలను పరిగణలోకి తీసుకోవాలి. 'షామీన్' అన్న ప్రాంతం 'షాంగైకి' ప్రక్కనే ఉంది. దాన్ని ఒక్క గంటలో డెవలప్ చేశారు. 26 వేల కుటుంబాలను వారం రోజులు రిహాబిలిటేట్ చేసి, ల్యాండ్ అక్విజేషన్ చేసి తైవాన్ దగ్గర స్పెషల్ ఎకనామిక్ జోన్‌ని డెవలప్ చేయాలని నిర్ణయించారు. Stroke of a pen తో సంతకం చేశారు. చట్టం, శాసనం క్రింద తీసుకొని వ్యవహారం చేస్తున్నారు. ఆ రకమైన పరిస్థితుల్లో వారు అనేక నిర్ణయాలు తీసుకొన్నారు. ఆ స్థాయికి మనం ప్రజాస్వామ్య పరిపాలనలో ఎదగల్గుతామా అన్నది ఒక ప్రశ్న.

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- రూరల్ ఇండస్ట్రీస్ డెవలప్ చేయడం గురించి అడిగాను. దానిని ఎవరు వద్దన్నారు.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, నన్ను చెప్పనీయకుండానే " గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకొంటున్నారు"ఎందుకు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మంత్రిగారు సభ్యతగా మాట్లాడితే బాగుంటుంది. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె.విద్యాధరరావు :- నేను ఎవర్ని విమర్శించడం లేదు. I don't know why he is offended.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- రూరల్ ఎకానమి డెవలప్ చేయడానికి, రూరల్ ఇండస్ట్రీస్ కావాలని, చైనా మేము వెళ్లి చూశాము. అక్కడ రైతులు, వ్యవసాయం పార్ట్ టైమ్‌గా చేసుకొంటూ, పరిశ్రమలో పనిచేస్తున్నారు. కాబట్టి ఇక్కడ కుడా గ్రామల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తారా అని అడిగాను. దానికి గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకొంటున్నామని అంటారేమిటి?

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, నేను కన్నా లక్ష్మీ నారాయణ గార్ని ముందుగానే అభినందించాను. స్పెషల్ ఎకనామిక్ జోన్, రూరల్ ఇండస్ట్రీస్‌కి ఏ రకమైన సంబంధం లేదు. ఆగ్రో బేస్డ్ పరిశ్రమలు, రూరల్ ఎకానమి డెవలప్ చేయడానికి అగ్రో ఇండస్ట్రీస్ గానీ, కాటేజీ ఇండస్ట్రీస్ గానీ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయడానికి పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నది. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటోంది. దానికి స్పెషల్ ఎకనామిక్ జోన్‌కి సంబంధం లేదు. శ్రీమతి శోభ గారు టూరిజం గురించి చెప్పారు. శ్రీ చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం టూరిజంని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతోంది. It is a major service industry. It finds no place in the special economic zone concept. కానీ, స్పెషల్ ఎకనామిక్ జోన్ అనుసంధానం క్రింద because of the attraction of industrialists-- సోషల్ యాక్టివిటీలు కావాలి కాబట్టి సైమల్టేనియసగా టూరిజం కుడా డెవలప్ చేస్తాము.

(అంతరాయం )

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) :- నర్శింహయ్య గారు మీరు చైనా వెళ్లి చూసి రండి.

(అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- మీరు (డి.నాగేందర్) మీ ప్రక్కన ఉన్న నర్శింహయ్య గార్ని మారిస్తే దేశం మొత్తం మారుతుంది. నర్శింహయ్య గార్ని కూడా మీతో చైనా పర్యటనకు తీసుకువెళ్లండి

శ్రీ నోముల నర్శింహయ్య(నక్రెకల్):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి కోరికను శిరసావహిస్తాను. కానీ, చైనా దేశం ముందుగా అభివృద్ధిని ఎటువైపు నుండి తీసుకు వచ్చి, ఎటువైపు వెళ్లారు అన్న విషయాలను పరిశీలించండి. వారు గ్రామీణ వాతావరణంలో కనీస అవసరాలు తీర్చిన తరువాత, ఇప్పుడు వారు ఈ పద్ధతికి వచ్చారు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నర్శింహయ్య గారు ముందుగా చైనా వెళ్లి అక్కడ ఏమి జరిగిందో తెలుసుకొని వచ్చి మళ్లీ మాట్లాడమనండి. కావాలంటే స్పెషల్‌గా అరగంట సేపు డిబేట్ పెట్టుకొని చర్చిద్దాం. ముందుగా ఆయన్ని చైనా చూసివచ్చిన తరువాత శాసనసభలో కూడా చర్చిద్దాము. ఒకసారి వెళ్లి రావడం మంచిది. కమ్యూనిస్ట్ పార్టీ వారు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. కమ్యూనిస్టులు ముఖ్యంగా సి.పి.ఐ. (ఎం) వారికి చైనా వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వీరి డెలిగేషన్ ఆ దేశానికి, ఆ దేశపు డెలిగేషన్ ఈ దేశానికి వెళ్లి వస్తుంటాయి. ఓపెన్ మైండ్‌తో వెళితే చైనాలో ఏమి జరిగాయో అవి

చూసిన తరువాత, వాటిని మనం చేయమంటామేమో నని బయపడి పోయి, వారు వెళ్లడం లేదు. ప్రపంచం మొత్తం మారుతున్నా మీ సి.పి.ఐ.(ఎం) వారు మాత్రం మారడం లేదు. మీరు కూడా మారే రోజు వస్తుంది. మరకపోయినట్లయితే మీకు సర్వైవల్ లేదు. తప్పకుండా మారతారు. ఆ మారేదేదో తొందరగా మారితే బాగుంటుందని నర్సింహయ్య గార్కి, వారి పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.9.00

MADAM SPEAKER: Question No. 22 (4795) is postponed at the request of the member.

## అనంతపురం జిల్లాలో సి.జి. ప్రాజెక్టు దగ్గర ఎస్.టి.ల హాస్టలు నిర్మాణం

ప్రశ్న నెం. 23(4539-ఐ)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ)- గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తనకల్ మండలంలో షెడ్యూల్డు తెగల జనాభా అధికంగా ఉన్నందున సి.జి. ప్రాజెక్టు సమీపాన షెడ్యూల్డ్ తెగల వారికి హాస్టలును నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

ఆ) అయితే, ఈ హాస్టలును నిర్మించడానికి ఎంత కాలం పడుతుంది.

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తరపున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ )**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి:- అధ్యక్షా, 1991 జనాభా లెక్కల ప్రకారం నా నియోజకవర్గంలో 10573 ఎస్.టి.లు, 120 గిరిజన తండాలు ఉన్నాయి. చాలా వెనుకబడిన ప్రాంతం. ఎస్.టి.ల్లో అక్షరాశ్యత పది శాతం కంటే కూడా తక్కువగా ఉంది. ఇక్కడ ఎస్.టి. బాయస్, గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేస్తె అది నా నియోజకవర్గం వారికే కాకుండా, గోరంట్ల మరియు కదిరి నియోజక వర్గాల ఎస్.టి. లకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎస్.టి.ల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :-అధ్యక్షా, గౌరవ సభ్యులు సి.జి. ప్రాజెక్టు సమీపాన ఒక ఎస్.టి. హాస్టల్ మంజూరు విషయంపై ప్రశ్న వెయడం జరిగంది. ఆ సి.జి. ప్రాజక్టు తనకల్ మండల హెడ్ క్వార్టర్‌లోని ఒకప్రక్క భవనంలో ఎస్.టి. హాస్టల్ నిర్వహించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా, ప్రతి నియోజకవర్గంలోనూ ఎస్.సి. ఎస్.టి. మహిళల గురించి రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉంది. చాలా నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. లేని చోట్ల రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? ఉంటే ఎప్పటిలోపు ఏర్పాటు చేస్తారు.

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూరు) :- అధ్యక్షా, విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన మావడి గ్రామంలో 2001వసంవత్సరంలో ఒక ప్రాధమిక గిరిజన ఆశ్రమ పాఠశాల మంజూరైంది. అక్కడ 120 నుండి130 మంది గిరిజన బాలబాలికలు చదువుకుంటున్నారు. ఆ గ్రామంలో సరైన వసతి సౌకర్యాలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చి ఆశ్రమ పాఠశాల భవనాన్ని ఇంప్రూవ్ చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు(బుగ్గారం) :- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని రాయకల్ మండలంలో గిరిజన పాఠశాలను మంజూరు చేయడం జరిగింది. అక్కడ వసతి లేదు. అది చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడి ప్రజలు స్థలం ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నందున క్రొత్త బిల్డింగ్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తారా ? మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ :-అధ్యక్షా, రాష్ట్రములో ఎస్.సి.,ఎస్.టి. మరియు బి.సి. వెల్ఫేర్ తరపున రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహించబడుతున్నాయి. దీనితోబాటు ఇటీవల ఎంపికచేసిన ఆరు జిల్లాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్‌ని మంజూరు చేయడం జరిగింది. ''వెలుగు-2'' కార్యక్రమం క్రింద 16 జిల్లాల్లో 64 రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయడం జరిగింది. ఇంకా ఎక్కడైనా రెసిడెన్షియల్ స్కూల్స్ లేకపోతే ప్రారంభించే క్రమంలో ఆ నియోజకవర్గంలో ప్రారంభించడానికిప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు తమ తమ నియోజకవర్గాలకు సంబంధించిన అంశాల గురించి ప్రశ్నలు అడిగారు. స్పెసిఫిక్ రిప్రజంటేషన్‌తో వస్తే Government will consider.

శ్రీ నోముల నర్శింహయ్య :- అధ్యక్షా, ఎస్.సి. రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించిన సగానికి సగం స్కూల్స్‌లో ప్రిన్సిపాల్స్ ఉండడం లేదు. వారు లేకపోయినట్లయితే రెసిడెన్షియల్ స్కూల్ స్పిరిటే నాశనమౌతుంది. అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు కూడా రెసిడెన్షియల్‌గా ఉండడం లేదు. ఉదాహరణకి 'నకిరేకల్' హెడ్ క్వార్టర్స్‌లో కూడా లేరు. వాస్తవాలు పరిశీలించి ఇటువంటి విషయాలను సరిచేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ :-అధ్యక్షా, ఈ విషయమై ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే జవాబు చెపుతాను.

## చిత్తూరు జిల్లా, కైగల్ జలపాతం వద్ద సదుపాయాలు

ప్రశ్న నెం.24(4832)

డా. ఎమ్. తిప్పేస్వామి(పలమనేర్) - గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) మూడు రాష్ట్రాలు అంటే కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలను ఆకర్షిస్తున్న చిత్తూరు జిల్లాలోని బైరెడ్డిపల్లి మండలంలో కైగల్ వద్దగల '' కైగల్ జలపాతం'' ఒక పర్యాటక కేంద్రమనే విషయం వాస్తవమేనా?
ఆ) అశ్రద్ధవల్ల, స్థలం వద్ద ప్రభుత్వం తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనందువల్ల అనేకమంది చనిపోయిన విషయం కూడా వాస్తవమేనా ?
ఇ) అయితే, స్థలాన్ని అభివృద్ధి పరచి, సదుపాయాలను సమకూర్చడం ద్వారా అట్టి మరణాలు జరగకుండా చూడడానికి ప్రభుత్వం ఏవేని ప్రణాళికలు రూపొందిస్తున్నదా ?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్ )**

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఎమ్. తిప్పేస్వామి:- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానంగా అవునండి అని మంత్రి గారు చెప్పారు. ఈ వాటర్ ఫాల్స్ మండల కేంద్రానికి 8 కి.మీ దూరంలో కుప్పం – పలమనేరు నేషనల్ హై వేకి రెండు కి.మీ. దూరములో మంచి దట్టమైన అడవుల్లో కొండలో '' కైగల్ జలపాతం'' ఉంది. అక్కడ ఒక శివ లింగం కుడా ఉంది. లక్షలాది మంది అక్కడికి వస్తుంటారు. అయినా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించలేకపోయింది. ఈ ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది.

రెండవ ప్రశ్నకు సమాధానంగా లేదండి అని మంత్రి గారు అన్నారు. నేను పలమనేరులో డాక్టరుగా పనిచేసినప్పుడు చాలా మంది స్కూల్ పిల్లలు చనిపోగా వారి శవాలు పోస్టుమార్టం నిమిత్తం వచ్చేవి. ఆ జలపాతంలో పడి దాదాపు పది పదిహేను మంది ప్రతి సంవత్సరం చనిపోతుండేవారు. అక్కడికి వచ్చే వారు చనిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం తగు చర్యలు గైకొని, బాధ్యతగా వ్యవహరించాలి. ఆ జలపాతం దగ్గరకి వెళ్లాలంటే నది దాటి వెళ్లాలి. వెస్ట్ వైపు నుండి ఈస్ట్ వైపుకి నది దాటి 50 అడుగుల వరకు వెళ్లాలి. నది ప్రవహించడం వల్ల రాళ్లు జారుతున్నాయి. సుడిగుండాలు ఏర్పడడం వల్ల దాంట్లో పడి చనిపోతున్నారు. ఈ విధంగా పర్యాటకులు మృత్యు వాత పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అక్కడ కాజ్ వేని గానీ, ఇనుప కమ్మీలు గానీ ఏర్పాటు చేయాలి. అప్పుడు మరణాలు సంభవించకుండా ఉంటాయి. అక్కడ ఉన్న శివాలింగం చుట్టూ గుడిని కట్టాలి. అలాగే టూరిస్టులు ఉండేందుకు గెస్ట్ హౌస్‌లను కట్టాలి. బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలి. ఇవి చేసినప్పుడు టూరిజంగా ఆ ప్రాంతం చాలా అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వానికి మంచి ఆదాయం కూడా వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.శ్రీనివాస్‌యాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు కైగల్ వాటర్ ఫాల్స్ పలమనేరు–కుప్పం రహదారిలోగల బైరెడ్డిపల్లి మండలం కైగల్‌కి రెండు కి.మీ. దూరంలో ఉన్నాయి. ఇక్కడ వాటర్ ఫాల్స్ చూడడానికి ప్రజలు వస్తున్నందున ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యములో పంచాయితీరాజ్ శాఖ వారితో సంప్రతించి అప్రోచ్ రోడ్డు వేయించడం జరిగింది. కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాంతము ఉంది. కొన్ని కారణాల వల్ల కైగల్ గ్రామస్థుడు, వ్యవసాయ ఉద్ధరణ మండలి అధ్యక్షుడు కోర్టుకి వెళ్లడం వల్ల అక్కడ పనులు ఆగిపోయాయి. ఈ విషయమై కలక్టర్ గారితో మాట్లాడడం జరిగింది. కోర్టులో హియరింగ్ అయిన వెంటనే తప్పకుండా అభివృద్ధి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ.9.10

## కె.సి. కాలువకు నీటి విడుదల

ప్రశ్న నెం .25 (4543–సి)

శ్రీమతి  బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)– గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కె.సి. కాలువకు ఎప్పటి వరకు నీటిని విడుదల చేస్తారు?
ఆ) పై కాలువకు మార్చి చివరి వరకు నీటిని విడుదల చేసే  ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి ):-**

అధ్యక్షా,  ఇది పోయిన బడ్జెటులో  వేసిన ప్రశ్న , రెలెవెంట్‌గా లేదు.  అయినప్పటికీ సమాధానం చెబుతాను.

అ) ఖరీఫ్ పంటల కోసం సుంకేసుల వద్ద కె.సి. కాలువకు 28-2-2002 వరకు నీటిని సరఫరా చేయడమైంది.   కడప జిల్లాలోని రాజోలి ఆనకట్ట దిగువ ప్రాంతానికి కూడా 7-3-2002 వరకు కూడా నీటిని సరఫరా చేయడమైంది.
ఆ) లేదండీ.

శ్రీ ఎం . శిఖామణి (కోడుమూరు):- అధ్యక్షా,   మంత్రి గారు కెసి కెనాల్‌కు నీటిని పంపుతాము అంటున్నారు.  ఎప్పుడు పంపుతారు?  ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. రాబీ టైము ఐపోతోంది.   ఇంకా ఎప్పుడు పంపుతారు?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా,  తుంగభద్రలో  ఇంకా ఇన్‌ఫ్లోస్ లేవు.  కనుక ఇన్‌ఫ్లోస్  వచ్చిన తర్వాత మాత్రమే కెసి కెనాల్‌కు నీటిని వదలడానికి అవకాశం ఉంటుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి(కమలాపురం):-  మంత్రి గారు  నిన్న ఈ సభలో చర్చ జరిగినప్పుడు తుంగభద్ర నదిలో నీరు డ్రా చేసేప్పుడు  కె.సి.కెనాల్‌కు  ఆర్‌డిఎస్‌కి సంబంధించిన  నీటిని మాత్రం వాడలేదని తీసుకోలేదని చెబుతున్నారు.   తుంగభద్ర నుంచి మంచి నీటిని మాత్రమే ఇచ్చారు.   అది మంచి నీటి కోటా  కాదు.    అది కె.సి. కెనాల్‌కు సంబంధించిన కోటా  కూడా.   డ్రా చేసి  ఇన్‌ఫ్లో  లేవని అంటే ఎలా?  అక్కడి వారికి అన్యాయం జరుగుతుంది కదా?

శ్రీమతి  బి. శోభా నాగి రెడ్డి :- అధ్యక్షా,  కె.సి. కెనాల్ మోడ్రనైజేషన్ పనులు జరుగుతున్నాయా? దానిని ఎప్పుడు స్టాప్ చేసి కె.సి. కెనాల్‌కు  నీటిని వదలుతారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :-  తుంగభద్ర రిజర్వాయరులో ప్రస్తుతం 1600  ఫీట్ వరకు  నీరు వచ్చింది   మనం హెచ్‌ఎల్‌సికి గాని,  ఎల్‌ఎల్‌సికి గానీ 1602 ఫీట్  ఎఫ్‌ఆర్‌ఎల్ ఉన్నప్పుడు మాత్రమే నీరు కెసి కెనాల్‌కు నీరు వదలడం జరుగుతుంది.   ఇన్‌ఫ్లో ఉంటేనే మనం కెసి కెనాల్‌కు నీరు ఇవ్వగలుగుతాము.   ప్రస్తుతం 21.37 టిఎమ్‌సిల నీరు ఉంది .  ఐతే మనం సాధారణంగా 1602 అడుగుల వరకు నీరు చేరితేనే హెచ్‌ఎల్‌సి ద్వారా  కెసి కెనాల్‌కు సప్లిమెంటేషన్ రిజర్వాయిరు ద్వారా  నీరు తీసుకుంటాము. ప్లస్ తుంగభద్రలో  ఎప్పుడు అనుకున్న మేరకు  ఇన్‌ఫ్లోస్  వస్తాయో అప్పుడే  వదలాలనే  నిర్ణయం తీసుకుంటాము.

శ్రీమతి  బి. శోభా నాగి రెడ్డి :- అధ్యక్షా, శ్రీశైలం  రిజర్వాయరు వాటర్ కూడా గత 4, 5 సంవత్సరాలుగా కెసి కెనాల్‌కు వదులు తున్నారు.   మరి ఆగస్టు ఫస్ట్ నుంచి మా వద్ద నాట్లు పడతాయి.  కాబట్టి  మాకు ఆ టైము లోపల  వాటర్ వదలగలరా లేదా అన్న విషయాన్ని మంత్రి గారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ  కడియం శ్రీహరి ః- అధ్యక్షా, శ్రీశైలం రిజర్వాయరు నుండి కెసి కెనాల్ సప్లిమెంటేషన్ అన్న మాట వాస్తవం .  కానీ ఇప్పుడు శ్రీశైలంలో కూడా నీరు లేదు.  కాబట్టి నీరు వదలే ప్రశ్న లేదు.

## యోజన మరియు ఆజ్‌కల్ ఉర్దూ పత్రికల నిలిపివేత

ప్రశ్న నెం .26 (4547-ఎం)

శ్రీ అసదుద్దీన్ ఒవైసి (చార్మినార్)- గౌరవనీయులైన సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత అరవై   సంవత్సరాలుగా ప్రచురితమవుతున్న 'యోజన ' , 'ఆజ్‌కల్ ' అనే ఉర్దూ పత్రికల ప్రచురణను నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మాట నిజమేనా?
ఆ) అయితే , భారత దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ తెలిసిన ప్రజలకు సమాచారం అందించే అట్టి పత్రికల ప్రచురణలను నిలిపి వేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతుందా?

**సమాచార ,పౌర సంబంధాల శాఖ మంత్రి ( శ్రీ ఎస్. చంద్ర మోహన్ రెడ్డి ):-**

అ) లేదండీ . కేంద్ర ప్రభుత్వం నుండి అట్టి ప్రతిపాదన ఏదీ రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదు.
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

جناب سید سجاد - اردو میں دو magazines یوجنا اور آجکل تقریباً 60 سال سے سنٹرل گورنمنٹ کی جانب سے نکالے جارہے ہیں ان میگزین کو بند کرنے کی کوشش کی جارہی ہے- میں ریاستی حکومت سے خواہش کرتا ہوں کہ جس طریقہ سے تلگو میں میگزین نکالے جارہے ہیں اسی طریقہ سے یہ اردو میگزین نکالے جارہے ہیں -ان میگزین کو بند ہونے نہیں دینا چاہیے -

శ్రీ ఎస్. చంద్ర మోహన్ రెడ్డి ః- అధ్యక్షా, ఈ రెండు మాగజైన్స్‌ను నిలుపుదల చేస్తున్నారన్న కమ్యూనికేషన్ మాకు లేదు. ఓరల్‌గా  మేము కనుక్కున్నాము. ఫోన్ చేస్తే ఎటువంటి ప్రతిపాదన లేదన్నారు.  ప్రస్తుతానికి ఆ రెండు పత్రికలు కంటిన్యూ అవుతున్నాయి.

## దేవాదాయశాఖలో అసిస్టెంట్ కమీషనర్ పదవులను భర్తీ చేయుట

ప్రశ్న నెం.27(4553-ఎల్)

సర్వశ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి), ఎస్.ఉదయబాను, పి. వెంకటేశ్వర రావు(ముదినేపల్లి), ఎం .ఏ.వేమ(నగరం) - గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రస్తుతం దేవాదాయ శాఖలో ఖాళీగా వున్న అసిస్టెంటు కమీషనరు పదవుల సంఖ్య ఎంత?
ఆ) ఈ ఖాళీ పదవులను ఎప్పటిలోగా భర్తీ చేయడం జరుగుతుంది?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ డి. శివ రామరాజు ):-**

ఎ) మల్టీ జోన్ -1 ..... ఏమీ లేవు
మల్టీ జోన్ - 2 ..... 1
మల్టీ జోన్ - 3 ...... 3
------
మొత్తం 4
---------

ఆ) కోర్టు కేసు పరిష్కారమై, అర్హతగల వ్యక్తులు లభ్యమైన వెంటనే ఈ పదవులను భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ :- మేడమ్ స్పీకర్, నేను ఇచ్చిన ప్రశ్న సెన్సార్ చేశారు. నేను అడిగిన ప్రశ్నను తక్కువ చేశారు. మంత్రి గారికి సరైన ఇన్ఫర్మేషను రాలేదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం అసిస్టెంట్ కమిషనర్స్ రెండు జిల్లాలకు ఒకరు పనిచేస్తున్నారు. అందులోనూ బాధ్యతా రహితంగా పని చేస్తున్నారు. ఇక ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్, జ్యుడిషియల్ డిపార్ట్‌మెంటుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రులకూ కూడా లేనన్ని ఎక్కువ అధికారాలు ఉన్నాయి. అసిస్టెంట్ కమిషనర్స్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్స్ చేస్తున్నారు. వారు ఎల్.డి.సి . , అటెండర్స్, స్వీపర్స్‌ను డైరెక్ట్‌గా రిక్రూట్ చేస్తున్నారు. అందులో ట్రాన్స్‌పరెన్సీ, అకౌంటబిలిటీ లేదు. నార్మల్‌గా ప్రొసీజర్ ప్రకారం పేపర్ అడ్వర్‌టైజ్ చేసి, త్రూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ గాని రిక్రూట్ చేసుకోవాలి. కానీ వారలా చేయడం లేదు. ఏ డిపార్ట్‌మెంట్‌కీ లేని కన్సెషన్, ప్రిఫరెన్స్ , ట్రీట్‌మెంట్ ఎండోమెంట్ వారికి ఎందుకు ఉంది? అసెస్టెంట్ కమిషనర్స్‌కు రిక్రూట్‌మెంట్ అధికారం ఎందుకు ఇచ్చారు?

నాకు తెలిసినంత వరకు ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ క్లియరెన్స్ కావాలి . ఆ అధికారులు క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతనే జి.ఓ. గా మారుతుంది. కానీ అక్కడ అసిస్టెంట్ కమీషనర్స్ రూ. 40 వేల నుంచి రూ. లక్ష వరకూ డబ్బు తీసుకుని కొన్ని దేవాలయాలలో దేవాదాయం లేకపోయినా , ఆదాయానికి మించి సిబ్బందిని పెడుతున్నారు. దేవాలయాలకు వాటి పునరుద్ధరణ నిమిత్తం ప్రభుత్వ పరంగా ఇచ్చే డబ్బు ఏమీ లేదు. వారికి వచ్చే ఆదాయం తక్కువే అయినప్పటికీ , ప్రభుత్వ ఆస్తులు, దేవాలయాల ఆస్తులు సిబ్బంది జీతభత్యాలకే పోతున్నాయి. ఈ విషయం మంత్రి గారు ఆలోచించాలి. కొన్ని దేవాలయాలలో రూ . 5 వేలు ఆదాయం ఉన్న చోట్ల కూడా సిబ్బంది జీతభత్యాలకు రూ.20 వేలు ఇవ్వడం జరుగుతోంది. అసిస్టెంట్ కమీషనర్స్ అనాథరైజ్డ్‌గా, ఇల్లీగల్‌గా అప్పాయింట్ చేసిన స్టాఫ్ కొన్ని చోట్ల పది, పన్నెండు సంవత్సరాలుగా జీతాలు లేకుండా పని చేస్తున్నారు. అక్కడ షోకాస్ నోటీసులు కూడా ఇచ్చారు. అలా జీతాలు ఎప్పటికో రాకపోతాయా అని 10 లేక 12 సంవత్సరాలుగా పని చేస్తూ ఎదురుచూస్తున్న వారు 10,000 మంది దాకా ఉన్నారు. వారిని

తీసి వేసే విధంగా ఆర్డర్స్ తయారవుతున్నాయని తెలిసింది. అడిషనల్ కమిషనర్స్, అసిస్టెంట్ కమిషనర్స్ రెండు మూడు జిల్లాలకు ఒకరు ఉంటున్నారు. వారు ఆయా దేవాలయాలను విధి నిర్వహణ నిమిత్తం విజిట్ చేయాలంటే సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోగా పుణ్యకాలం గడచిపోతుంది. పోస్టులను ఫిలప్ చేయాలి. తొందరలో భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను. మనం తలచుకుంటే కోర్టు కేసులను పది నెలలలో డిస్పోజ్ చేయవచ్చు. అదర్ సైడ్ కోపరేట్ చేయదలచుకుంటే 10 ఏళ్లయినా పడుతుంది . జీవిత కాలం పడుతుంది. కనుక తమరు కోర్ట్ డిస్పోజల్‌కు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎలిజిబిలిటీని బట్టి ప్రమోషన్స్ ఎప్పుడు ఇస్తారు?

శ్రీ డి. శివ రామరాజు :- మేడమ్ స్పీకర్, వారు చెప్పింది ఎలా ఉందంటే దేవాదాయ శాఖా మంత్రి గారు తప్పుడు సమాచారం చెబుతున్నారు. ఇక్కడ తప్పుడు సమాచారం చెబితే it is clear breach of privilege and If, the Minister will get out of this House.
ఉ.9.20

1999 నుంచి మొత్తం 29 అసిస్టెంటు కమీషనర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం 2000 నవంబరులో 19 అసిస్టెంటు కమీషనర్ పోస్టులు అప్‌గ్రేడ్ చేసి 6 పోస్టులు నూతనంగా శాంక్షన్ చేసి 20+19+6=45 పోస్టులు క్రియేట్ చేసింది. తెలంగాణాలో 10 జిల్లాలు ఉంటే 8 జిల్లాలో మాత్రమే అసిస్టెంటు కమీషనర్ పోస్టులు ఉన్నాయి. ఇది న్యాయం అయిన పద్ధతి కాదు అని జిల్లాకు ఒక్క ఆఫీసర్ ఉండాలని, గౌరవ ముఖ్యమంత్రిగారిని ఒప్పించి ఆ రెండు జిల్లాలకు రెండు పోస్టులు ఇవ్వడం జరిగింది. ఇది కాకుండా జంటనగరాలలో కోట్లాది రూపాయలు విలువ కలిగిన దేవస్థానాలకు సంబంధించిన వేకెంటు ల్యాండ్స్ ఉన్నాయి. వీటిని రక్షించడానికి ఇంకొక ఆఫీసర్‌ను వేయడం జరిగింది. అంటే తెలంగాణాకి మూడు అడిషనల్ పోస్టులు శాంక్షన్ చేయబడ్డాయి. తెలంగాణాలో 10 జిల్లాలు ఉంటే 11 పోస్టులు శాంక్షన్ చేశాము. ఇది కాకుండా ఒక డిప్యూటీ కమీషర్ పోస్టు మొత్తం తెలంగాణా జిల్లాలకు ఉంటే ఇంకొక డిప్యూటీ కమీషనర్ పోస్టు శాంక్షన్ చేసి , ఒక డిప్యూటీ కమీషనర్ హైద్రాబాదులోను ఇంకొక డిప్యూటి కమీషనర్ వరంగల్‌లోను ఉంటారు. ఇప్పుడు అన్నీ భర్తీ చేశాము. జోన్ 2లో ఒక పోస్టు ఖాళీగా ఉంటే కోర్టుకు వెళ్లితే ఆ వేకెన్సీ అట్టిపెట్టమని కోర్టు డైరక్షన్ ఇచ్చిన మూలంగా ఆ వేకెన్సీ ఖాళీగా వుంది. జోన్ 3 అంటే మొత్తం తెలంగణా జిల్లాలు ఉన్నాయి. 3:3:1 క్యాటగిరి అంటే 3 గ్రేడ్ 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నుంచి ప్రమోషన్ చేయాలి 3-ఈస్ట్ అంటే గవర్నమెంటు ఎంప్లాయిస్ నుంచి ప్రమోట్ చేయాలి 1 అంటే దేవస్థానం ఎంప్లాయిస్ నుంచి ప్రమోట్ చేయాలి. కాని గ్రేడ్ 1లో క్వాలిఫైడ్ కాండిడేట్సు లేరు, క్వాలిఫైడ్ అంటే ఎట్ లీస్టు గ్రేడ్ 1లో 3 సంవత్సరాలు సర్వీస్ ఉండాలి, 2 సంవత్సరాలు కూడా ఎవరికి లేని మూలంగా ఈ మూడు పోస్టులు అలా ఖాళీగా పెట్టవలసి వచ్చింది, అవి ఇన్ చార్జీలతో నడపవలసి వుంది. ఆ ప్రకారంగా కేవలం 4 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంటు కమీషనర్ 24 పోస్టులలో జిల్లాలో 4 జ్యుయలరీ ఆఫీసర్సు అని డిప్యూటీ కమీషనర్ దగ్గర ఉంటాయి. మిగిలిన 56 పోస్టులలో టెంపుల్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్సుగా ఉన్నారు. మొత్తం 4 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని సవినయంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, మంత్రిగారిని క్వొశ్చన్ చేయడం కాదు. మీకు మా మనవి ఏమిటంటే 930 తరువాత మీరు సప్లమెంటరీకి అవకాశం ఇవ్వరు. మంత్రిగారు చెప్పిన సమాధానం వినవల్సిందే. అందువల్ల దయచేసి శివరామరాజుగారి మంత్రిత్వంలో ఉన్నటువంటి అన్నీ కూడా ప్రజలకు తెలియచెప్పాలి అనేటటువంటి ఆవేశం ఉన్నటువంటి వ్యక్తి. ఎవ్వరికి సప్లమెంటరీ అవకాశం ఇవ్వరు. అందువల్ల వారి క్వొశ్చన్ లిస్టులో పోస్టు చేసేటప్పుడు 10వ క్వొశ్చన్‌గా వేస్తే అన్నీ రకాలుగా సరిపోతుంది. మీరు సప్లమెంటరీకి అవకాశం ఇవ్వరు, వారు సప్లమెంటరీకి అవకాశం ఇవ్వకుండా సమాధానం చెబుతారు. దయచేసి వారి క్వొశ్చన్‌లు అన్నీ కూడా 10వ క్వొశ్చన్‌గా వేయవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: ఈ నిర్ణయం కూడా బిఎసిలోనే చేయాలి.

## చారిత్రక దేవాలయాల జీర్ణోద్ధరణ

ప్రశ్న నెం .28(4967 )

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ)– గౌరవనీయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) దశలవారిగా రాష్ట్రంలోని చారిత్రాత్మక దేవాలయాలను పునరుద్ధరించేందుకోసం మాస్టర్ ప్లానును తయారు చేసిన విషయం నిజమేనా:
ఆ) అయితే,సదరు దేవాలయాలన్నింటిలో యాత్రికులకు సమకూర్చదల్చిన సౌకర్యాల వివరాలేమిటి?

**శ్రీ డి. శివరామరాజు:–**

అ) మాస్టరు ప్లానును రూపొందించడం జరుగుతున్నది.
ఆ) ప్లాను ప్రకారం మొత్తం సముదాయాన్ని చెట్లను పెంచి సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు త్రాగునీరు, మురుగు పారుదల, క్యూ కాంప్లెక్సిల్లు, సందర్శకుల జోను, సులబ్ కాంప్లెక్స్, కనీసవసతి మొదలగునటువంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు:అధ్యక్షా, రాష్ట్రంలో చారిత్రిక ఆలయాల సంఖ్య ఎంత వుంది? ఎన్ని దేవాలయాలు ఆర్కియాలజీ డిపార్టుమెంటు పరిధిలో ఉన్నాయి? మొదటి దశలో ఎన్ని దేవాలయాలు మాస్టరుప్లాన్‌లో అభివృద్ధి చేయాలని చెప్పి తీసుకుంటున్నారు. ఒక్కొక దేవాలయానికి ఎంత ఖర్చు అవుతుంది అనుకుంటున్నారు? ప్రభుత్వం కాని, దేవాలయాలు కాని ఏ విధంగా డబ్బు సమకూర్చుకోవాలని ఆలోచన ఉంది? వీటికి సంబంధించిన సమాచారాన్ని పాఠ్యాంశాలలో చేర్చే ఆలోచన ఏమైనా ఉందా? టెంపుల్సు కూడా టూరిజంలో భాగంగా వారితోకలిసి కార్యక్రమం చేసే ఆలోచన ఏమైనా ఉందా? అదే విధంగా కామన్ గుడ్ ఫండ్ దేవాలయాల పునరుద్ధరణ కోసం రాష్ట్రంలో ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో దేవాలయాలకు సంబంధించిన ఆస్థులు, భూములు ఒక ప్రణాళిక ప్రకారంగా ప్రతి నియోజకవర్గం శాసన సభ్యుని పరిధిలో వారికి అందుబాటులో వుండే విధంగా సమగ్ర సమాచారాన్ని మాకు ఇచ్చేఆలోచన ఏమైనా ఉన్నదా? దేవాలయాల పునరుద్ధరణకు కాలపరిమితి ఏమైనా ఉందా? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, ఈ చారిత్రిక దేవాలయాల జీర్ణోద్ధరణ నిర్ణయం ప్రకారం వెంకటగిరి నియోజకవర్గంలో పారవోలు గ్రామంలో ఆ దేవాలయం తిరిగి నిర్మించే దానికి కొంత డబ్బు శాంక్షన్ చేయడం జరిగింది.ఇప్పటికి 3,4సంవత్సరాలు అయినా కూడా ఇంకా అసంపూర్తిగా వుంది ఎన్ని సార్లు అప్లికేషన్ పెట్టినా పూర్తి కావడం లేదు. దయచేసి దేవాలయం పూర్తి చేయాలి. తిరిగి విగ్రహాలు అన్నీ కూడా దేవాలయం లోపల పునఃప్రతిష్టించి పూజలు జరుపుకొనే దానికి వీలు కల్పించాలి. దానికి కొంత డబ్బు శాంక్షన్ చేయాని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎస్.పార్థసారధి(కదిరి): అధ్యక్షా, కదిరి క్షేత్రంలో ఖాదిరిలక్ష్మినరసింహస్వామి దేవస్థానం వుంది. ప్రపంచంలోనే ఏకైక ప్రహ్లాదసమేత క్షేత్రం అది. ప్రజానీకం సుమారు 70,80 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఈ రెండు సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేశారు. ప్రభుత్వంయొక్క జీర్ణోద్దరణ దేవాలయాల్లో ఈ క్షేత్రం లేదు. దీనిని కూడా ఇన్క్లూడ్ చేసి అభివృద్ధి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో గార మండలంలో శ్రీకూర్మం దేవాలయం, జనకూరు మండలంలో శ్రీముఖలింగం దేవాలయం విజయనగరం జిల్లాలో చీపురుపల్లిలో ఉమారామలింగేశ్వర దేవాలయం ఈ మూడింటిని పునరుద్దరణ చేయడానికి మాస్టర్ ప్లాన్ 1, 2లో పెట్టారు, ఇవి ఎంత లోపల పూర్తి చేస్తారు?

శ్రీ కె.చంద్రశేఖరరావు(సిద్దిపేట): అధ్యక్షా, రాష్ట్రంలో జీర్ణదేవాలయలు పునరుద్దరణ చేయాల్సినవి చాలా ఉన్నాయి. వీటిని ఎవరో రిప్రజంట్ చేస్తేనో పైరవి చేస్తేనో చేయడం అనే పద్ధతి కాకుండా ఉన్నటువంటి జీర్ణదేవాలయాలు పునరుద్దరించడానికి ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ప్రణాళిక ఏమైనా పెట్టే దానికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి ప్రభుత్వం దగ్గర ప్రతిపాదన ఏమైనా ఉందా? లేకుంటే ఆలోచన చేస్తారా? ధాత్రుత్వానికి, దాతలకు కొదవలేదు. ఒక మంచి సత్కార్యం, దైవకార్యం చేయడానికి చాలా మంది సిద్దంగా ఉన్నారు.

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, హైద్రాబాదులో మురళిధరబాగ్లో ఉన్నటువంటి కనకదుర్గమ్మ దేవాలయం ఉంది, విజయనగర్ కాలనీలో వెంకటేశ్వర దేవాలయం ఉంది, వీటికి సంబందించిన ఆస్తులు కొంతమంది దుర్వినియోగం చేసుకుంటున్నారు. వీటికి సంబంధించి మంత్రిగారికి రిప్రజంటేషన్ పంపించాను. శాసన సభలోకూడా చెప్పాను. ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాను. ఈ టెంపుల్సును రెనోవేషన్ చేయడానికి ఏమైనా చర్య తీసుకుంటారా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.డి.శివరామ్:అధ్యక్షా, ఒల్లెటవారిపాలెం మండలం ప్రకాశం జిల్లాలో 14, 15 వందల సంవత్సరాల క్రిందట కట్టబడిన జనార్దనస్వామి దేవాలయం,రామలింగస్వామి దేవాలయం ఉన్నాయి. ఈ మధ్య మంత్రిగారు చూడడం కూడా జరిగింది. అవి బాగా జీర్ణదశలో ఉన్నాయి . వాటిని ఎప్పటి లోపల రిపేరు చేయిస్తారు? వాటికి చాలా ల్యాండ్సు ఉన్నాయి, ఎవరి పేరు న ఉన్నాయో కూడా తెలియదు.

శ్రీ పి.బ్రహ్మయ్య(రాజంపేట): అధ్యక్షా, కడపలో 14వందల సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి ఒంటిమెట్ట కోదండరామస్వామి దేవస్థానం ఉన్నది. ఆర్కాలజి డిపార్టుమెంటు వారు 1995 నుంచి రిపేరు చేస్తున్నారు. తూర్పుగోపరంలో తలలు పెట్టకుండా ఉండిన దానివల్ల ఆ ప్రాంత ప్రజలందరు కూడా గ్రామాలకు ఏదో అనిష్టిలి కల్గుతుందని భయపడుతున్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు.
ఉ.9.30

శ్రీ ఎస్. రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న శ్రీరామగిరి దేవాలయం 1800 సంవత్సరాల పురాతన దేవాలయం. గోదావరి నది ఒడ్డున కొండ ప్రాంతంలో ఉన్నటువంటి ఈ దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు. అదేవిధంగా పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని కూడా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు సందర్శిస్తూంటారు. ఇవి అభివృద్ధికి నోచుకోలేదు. వీటిని నిధులు ఇచ్చి అభివృద్ధిచేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి): అధ్యక్షా, తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరిల మధ్యలో ఉన్న పట్టిసీమ దేవస్థానం సరైన ఆదరణకు నోచుకోవటంలేదు. ఇది చాలా ప్రాశస్త్యమైన దేవాలయం. గోదావరినదికి పుష్కరాలు వస్తున్నాయి. రాజమండ్రిలోని ఉమారామలింగేశ్వరస్వామి దేవాలయం క్రింద మురుగునీరు ప్రవహిస్తున్నది. కంచి కామకోటి పీఠాధిపతులు ఈ దేవాలయాన్ని పునరుద్ధరణ చేయవలసిన అవసరమున్నదని చెప్పారు. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని యజ్ఞేశ్వరస్వామి దేవాలయం సుమారు 150, 200 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయం. ఇది చాలా ప్రాచీనమైనది. దీనికి నిధులు మంజూరుచేయాలని కోరుతూ నేను, ఎమ్.పి.గారు ప్రభుత్వానికి లెటర్ పంపించాము. కనుక ఈ దేవాలయానికి వెంటనే నిధులు మంజూరుచేయాలని కోరుతున్నాము.

డా. ఎన్. సుధాకరరావు(చెన్నూరు): చెన్నూరు నియోజకవర్గంలోని పాలకుర్తి దేవస్థానం, సోమేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలు అతి ప్రాచీనమైనవి. వైశ్యులకు ఆరాధ్యదైవం. ముఖ్యమంత్రిగారు, దేవాదాయశాఖామంత్రిగారు వీటిని దివ్యక్షేత్రాలుగా గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. హనుమంతరావు(మంగళగిరి): మంగళగిరి పట్టణంలోగల అతి పురాతనమైన పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం గాలిగోపురం శిథిలావస్థలో ఉన్నది. దీనిని పునర్నిర్మించాలని, దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు: ఇప్పుడు ఎనిమిదిమంది ప్రశ్నలు అడిగారు. ఎంతో పురాతనమైన పుణ్యక్షేత్రాలకు, దేవాలయాలకు ఆంధ్రప్రదేశ్ నిలయమై ఉన్నది. రాష్ట్రంలోని కొన్ని దేవాలయాల్లో నెలకొన్న కొన్ని దారుణమైన పరిస్థితులవల్ల మన కళలు, సంస్కృతి భ్రష్టుపట్టిపోయే స్థితి వచ్చింది. లేపాక్షి, ఒంటిమెట్ట, వరంగల్‌లోని వెయ్యి స్థంభాలగుడి, ద్రాక్షారామంవంటి కళాక్షేత్రాలన్నీ ఆర్కియోలాజికల్ డిపార్ట్‌మెంట్‌కు, మనకు సంబంధించినవి. వీటిని ప్రభుత్వం చేపట్టాలంటే కేంద్రప్రభుత్వం పర్మిషన్ కావాలి. ఇటువంటి దేవాలయాలన్నీ కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, అవసరమైతే ప్రధానమంత్రితో సంప్రదించి మన కళలు, సంస్కృతి పాడుపడిపోకుండా చూసేందుకు సర్వత్రా ప్రయత్నిస్తాము.

మిగిలిన దేవాలయాలగురించి చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. ఏయే దేవాలయాలు మేము చేపట్టామని అడిగారు. సి.జి.ఎఫ్. నుండి అప్లై చేసిన టెంపుల్స్ వివరాలన్నీ తీసుకువచ్చారు. ఒక పద్ధతి ప్రకారం ఈ దేవాలయాలన్నీ డెవలప్‌చేయాలి. సమగ్ర సమాచారాన్ని ఎమ్.ఎల్.ఎ.లకు తెలియచేస్తే బాగుంటుందని గౌరవసభ్యులు చెప్పారు. రాజ్యలక్ష్మిగారు కదిరి టెంపుల్‌గురించి చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోగల శ్రీకూర్మం, శ్రీముఖలింగం గురించి అడిగారు. నాగేందర్‌గారు హైదరాబాద్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాల గురించి అడిగటం జరిగింది. శ్రీరామగిరి గురించి రాజయ్యగారు ప్రస్తావించారు. సి.జి.ఎఫ్.నుండి వచ్చే 3% ఎమౌంట్‌తో కట్టాలి. అది చాలా చిన్న ఎమౌంట్. మీరు ఈనాడు అడిగినవన్నీ పూర్తిచేయాలంటే సుమారు రూ.22,89,99,958 ఇప్పుడు ఇవ్వాలి. అవికాక ఇంకా రూ.5,88,24,000 మొత్తానికి క్రొత్తగా ప్రపోజల్స్ మనకు వచ్చాయి. మొత్తం దాదాపు రూ.29 కోట్లు అవుతుంది. అంత మొత్తం శాంక్షన్ ఇవ్వలేని పరిస్థితిలో నేడు ఉన్నాము. ఈ 3% తీసుకునేదానికే సర్వ ప్రయత్నాలు చేస్తున్నాము. ఈనాడు అగ్రికల్చురల్ ల్యాండ్, అర్బన్ ల్యాండ్ ఏమిచేయాలనేదానిపై ఆలోచిస్తున్నాము. ఏమైనా సరే అన్ని దేవాలయాలను రెన్నొవేట్ చేసి ధూపదీప నైవేద్యాలను ఖచ్చితంగా కల్పిస్తాము. అర్చకుల పరిస్థితి బాగోలేదు. వారికి జీతాలు సక్రమంగా ఇచ్చే ప్రయత్నం చేస్తాము. మీ ఆందోళన సభద్వారా తెలియచేసినందుకు కృతజ్ఞతలు. మీ సహకారాన్ని కూడా నేను కోరుతున్నాను. ముందుగా ఒక ముప్పై గుళ్లు మెయిన్‌గా తీసుకున్నాము. శ్రీశైలం, శ్రీకాళహస్తి, మహానంది, బాసర, అన్నవరం, యాదగిరిగుట్ట, భద్రాచలం, గుడిమల్కాపూర్, శ్రీకూర్మం,

అరసువెల్లి, రామతీర్థం, తోటపల్లి, పద్మనాభం, కళినికోట, సింహాచలం, గోల్కొండ, పక్షీసీమ, పులిగట్టు, యాగంటి, అహోబిలం, కనకదుర్గమ్మ గుడి, కొండకట్టు, కమలవల్లి మొదలగున్నవి. రాజమండ్రి రామలింగేశ్వరస్వామి టెంపుల్‌గురించి బుచ్చయ్యచౌదరిగారు అడిగారు. అది పుష్కరాల సమయంలో టేకప్ చేస్తాము. గౌరవసభ్యులు అడిగిన మిగిలినవాటన్నింటికి ఫండ్స్ చూసుకుని తప్పనిసరిగా ఇవ్వటానికి ప్రయత్నించేస్తాము. దేవాదాయశాఖకు వచ్చే ఆస్తిపాస్తుల రక్షణకు యాక్ట్ ప్రకారం ముందుకు వస్తున్నాము. అందుకు మీరందరూ సహకరించినట్లయితే ఇవన్నీ పూర్తి చేయటం సులభదాయకమే. దేవాదాయశాఖ వీటన్నింటిని పూర్తిచేయటానికి కంకణం కట్టుకున్నదని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ.9.40

## మహబూబాబాద్‌లో గిరిజన బాలికల వసతి భవన నిర్మాణం

ప్రశ్న సంఖ్య.29 (4548-ఆర్)

శ్రీ శ్రీరామభద్రయ్య (మహబూబాబాద్) - గౌరవనీయులైన గిరిజన సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ ప్రధాన కార్యస్థానంలో గిరిజన సంక్షేమశాఖకు చెందిన బాలికల హాస్టలును ఒక ప్రైవేటు భవనంలో నడుపుతున్న మాట వాస్తవమేనా?

ఆ) సదరు భవనానికి ఏవిధమైన మౌళిక సౌకర్యాలు లేని మాట వాస్తవమేనా?

ఇ) ఇటీవల 16 మంది బాలికలు భవనంనుండి క్రిందపడి తీవ్రంగా గాయపడిన మాట కూడా వాస్తవమేనా?

ఈ) అయితే సదరు హాస్టలు కోసం ఒక భవనాన్ని నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**గిరిజన సంక్షేమశాఖామంత్రి తరపున సాంఘిక సంక్షేమశాఖామంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్):**

అ) అవునండీ. మహబూబాబాద్‌లోని ఎస్.టి. బాలికల హాస్టల్‌ను ఒక ప్రైవేటు భవనంలో నడుపుతున్న మాట వాస్తవమే.

ఆ) లేదండీ.

ఇ) అవునండీ.

ఈ) అవునండీ.

శ్రీ శ్రీరామభద్రయ్య: అధ్యక్షా, మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో అట్టడుగు బడుగు, బలహీన, గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల కొరకు ఉద్దేశించబడిన 12 హాస్టల్స్ కనీస సౌకర్యాలు లేని ప్రైవేటు గృహాల్లో నిర్వహిస్తున్న విషయం వాస్తవం, నగ్నసత్యం. ఇటీవల 16 మంది గిరిజన విద్యార్థినులు ప్రైవేటు గృహంలో నిర్వహిస్తున్న ఈ హాస్టల్ పైభాగంనుండి క్రిందపడి కాళ్లు, చేతులు విరిగి వికలాంగులయ్యారు. ఆ ప్రాంతంలో ఎక్కువగా గిరిజన, దళిత, అట్టడుగు బడుగు, బలహీనవర్గాలవారు నివశించే ప్రాంతం. అక్కడ ఉన్న అన్ని వర్గాలవారికి ఆ 12 హాస్టల్స్ సముదాయాన్ని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. కనీసం గిరిజన బాలికల హాస్టల భవన నిర్మాణమైనా వెనువెంటనే చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అక్కడ ఎవరైనా దాతలు సైట్ ఇచ్చే పక్షంలో వెంటనే హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం చేపడతాము. లేకపోతే గవర్నమెంట్ తరపునె సైట్ తీసుకుని హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం చేపడతాము.

శ్రీ శ్రీరామభద్రయ్య: మంత్రిగారు స్థలం కావాలని అంటున్నారు. మా మహబూబాబాద్ పట్టణంలో గవర్నమెంట్ స్థలం కోసం ప్రయత్నం చేస్తాము. ఒకవేళ గవర్నమెంట్ స్థలం దొరకకపోతే నా సొంత భూమినుండి ఒక అర ఎకరం స్థలాన్ని భవన నిర్మాణానికి ఇస్తాను.

( గౌరవసభ్యుల చప్పట్లు)

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: గౌరవసభ్యులు ఎంతో ఉదాత్తంగా ముందుకురావటం జరిగింది. Straightaway we are sanctioning the hostel to that place.

## గ్రామకార్యదర్శుల నియామకాలలో రిజర్వేషన్లు

ప్రశ్న సంఖ్య.30 (4553-ఓ)

సర్వశ్రీ డి. గోపాల్(సూర్యాపేట్), నరసింహయ్య - గౌరవనీయులైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గ్రామ కార్యదర్శుల నియామకాలలో రిజర్వేషన్ నియమావళిని పాటించడం జరుగుతున్నదా?
ఆ) అయితే, రిజర్వేషన్ నియమావళి క్రింద ఇప్పటివరకు నియమించబడిన వారి సంఖ్య, సంబంధిత వివరాలు ఏమిటి?
ఇ) రిజర్వేషన్ నియమావళికి సంబంధించి హైకోర్టు ఏమైనా సూచనలు చేసిందా?
ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి (శ్రీ పి. శ్రీనివాసరెడ్డి):**

అ) ఇతర శాఖలనుండి ఉద్యోగులను తిరిగి నియమించటం ద్వారా మాత్రమే పంచాయితీ కార్యదర్శుల పదవులను భర్తీచేయటం జరుగుతున్నది.
ఆ) తిరిగి నియమించటంద్వారా చేసే నియామకాలకు రిజర్వేషన్ నియమావళి పాటించడం సాధ్యం కాదు.
ఇ) లేదండీ.
ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. గోపాల్: పంచాయితీరాజ్‌శాఖామాత్యులు వివిధ శాఖలనుండి ఉద్యోగులను తీసుకుని గ్రామకార్యదర్శులుగా నియమించటం జరిగిందన్నారు. ఇటువంటి వ్యవస్థను క్రొత్తగా ఆంధ్ర రాష్ట్రంలో ఇంట్రడ్యూస్ చేయటం జరిగింది. సుమారు 24,453 పోస్టులు శాంక్షన్ అయ్యాయి. అందులో 15% రిజర్వేషన్ ప్రకారం ఎస్.సి.లకు సుమారు 3,068, ఎస్.టి.లకు 1,431, బి.సి.లకు 4,500 మరియు 33% మహిళలకు కేటాయించాలి. మంత్రిగారు సింపుల్‌గా క్రొత్తగా క్రియేట్ చేసిన గ్రామకార్యదర్శుల పోస్టులు వివిధ శాఖలనుండి తీసుకువచ్చిన ఉద్యోగులతో భర్తీచేశామని అంటున్నారు. ప్రభుత్వం క్రొత్తగా క్రియేట్ చేసిన ఈ గ్రామకార్యదర్శుల పోస్టులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: ఈ గ్రామకార్యదర్శుల పోస్ట్‌లు శాంక్షన్ చేసిన తరువాత వివిధ డిపార్ట్‌మెంట్‌లలో ఉన్నటువంటి వి.డి.ఓ. గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3, బిల్ కలెక్టర్ కమ్ జూనియర్ అసిస్టెంట్స్, క్వాలిఫైడ్ విలేజ్ అసిస్టెంట్స్‌ను, సర్‌ప్లస్ మ్యాన్‌పవర్ తీసుకుని ఖాళీలను భర్తీచేయటం జరిగింది. క్రొత్తగా అపాయింట్‌మెంట్స్ జరగలేదు, ఉన్నటువంటి ఉద్యోగులనే రీడిప్లాయ్‌మెంట్ చేశాము.

శ్రీ డి. గోపాల్: 24,000 గ్రామకార్యదర్శుల పోస్ట్‌లు క్రియేట్ చేశారు. వివిధ శాఖలనుండి తీసుకువచ్చిన ఉద్యోగులతో ఈ పోస్ట్‌లు నింపటం జరిగిందంటున్నారు. మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉన్నది. 24,000 ఉద్యోగాలలో ఎస్.సి., ఎస్.టి. మొదలగు రిజర్వేషన్‌లు పాటించవలసిన అవసరం ఉన్నది. డెప్యుటేషన్ మీద తీసుకువచ్చిన నియామకాలను రద్దుచేస్తూ క్రొత్తగా నియామకాలు జరపాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ఇప్పటివరకు భర్తీచేసిన గ్రామకార్యదర్శులందరినీ వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులతో భర్తీచేశాము. క్రొత్తగా అపాయింట్‌మెంట్స్ జరిపేటప్పుడు రిజర్వేషన్ పాటించాలి, ఉన్నటువంటి ఉద్యోగులతోనే భర్తీచేశాము కాబట్టి రిజర్వేషన్ ప్రశ్నే ఉత్పన్నం కాదు. కోర్టు ఆర్డర్ ప్రకారం 2,000 పోస్ట్‌లు ఖాళీగా పెట్టాము. ఇంకా 2,876 పోస్ట్‌లు భర్తీచేయాలి. ప్రస్తుతానికి 15,748 గ్రామకార్యదర్శులను వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేసే ఉద్యోగులద్వారానే భర్తీచేశాము తప్పితే క్రొత్తగా అపాయింట్ చేయలేదు.

శ్రీ డి. గోపాల్: ఎస్.సి., ఎస్.టి., బి.సి. మరియు మహిళలకు రిజర్వేషన్ హక్కు ఉన్నది. ఎక్కడినుండో తీసుకువచ్చి వేరే డిపార్ట్‌మెంట్ వారితో ఫిలప్ చేయటం అన్యాయం. అసలే ఉద్యోగాలు లేవు. దయచేసి ప్రభుత్వం క్రొత్తగా క్రియేట్ చేసిన 24,000 పోస్ట్‌లను క్రొత్తగా అపాయింట్‌చేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, వి.డి.ఓ. గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3 వారినుండి ఆప్షన్ తీసుకున్న తరువాతే వారందరినీ గ్రామకార్యదర్శులుగా నియమించాము. బిల్ కలెక్టర్ కమ్ జూనియర్ అసిస్టెంట్స్ మరియు క్వాలిఫైడ్ విలేజ్ అసిస్టెంట్స్‌నుండి కూడా ఆప్షన్ తీసుకున్న తరువాతే వారిని నియమించాము. క్రొత్తగా పోస్ట్‌ల భర్తీ జరగలేదు. క్రొత్తగా భర్తీచేసినట్లయితే రూల్ ఆఫ్ రిజర్వేషన్ చూడాలి. రీడిప్లాయ్‌మెంట్ ప్రాసెస్‌ద్వారా చేశాము కాబట్టి రిజర్వేషన్ ప్రశ్న ప్రస్తుతానికి ఉత్పన్నం కాదు.

ఉ.9.50

( కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి.గోపాల్, డా.ఎమ్.తిప్పేస్వామి, శ్రీ ఎమ్.మారెప్ప, డా.జి.కుతూహలమ్మ ప్రభృతుల నుండి రూలాఫ్ రిజర్వేషన్ పాటించాలని నినాదాలు )

శ్రీ ఎన్.నరసింహయ్య: అధ్యక్షా 24 వేల గ్రామ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయడంలో రూలాఫ్ రిజర్వేషన్ పాటించకపోవడం వల్ల దళితులకు, వెనుకబడి న వర్గాలకు చెందిన వారికి అన్యాయం జరిగింది. రూలాఫ్ రిజర్వేషన్ పాటించి నియామకాలు చేయవలసిన అవసరముండింది. అలా చేయకుండా మంత్రి గారు కావాలని చెప్పి తమకు సంబంధించిన వారికి వి.ఏ.ఓ.లకు, జూనియర్ అసిస్టెంట్లకు ఇలా అందరినీ గ్రామ కార్యదర్శులుగా నియమించడం వల్ల ఇదంతా వచ్చింది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్‌ః  ఫస్ట్ సిగ్నేటరీ శ్రీ గోపాల్ గారికి రెండు, మూడు సార్లు సప్లిమెంటరీలు అడగడానికి అవకాశమిచ్చాను.  సింగిల్ సప్లిమెంటరీ అని చెప్పినప్పటికీ  అందరు సప్లిమెంటరీలు అడుగుతామంటే ఎలా?  సురేష్ రెడ్డి గారూ ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయమంటారా?

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

(ఈ దశలో కాంగ్రెస్  సభ్యులు శ్రీ డి.గోపాల్,  డా.ఎమ్.తిప్పేస్వామి, శ్రీ ఎమ్.మారెప్ప, డా.జి.కుతూహలమ్మ,  శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి ప్రభృతులు పోడియం వద్దకు వెళ్లారు)

MADAM SPEAKER:  This question is postponed at the request of the Member.

(అంతరాయం)

(పోడియం వద్దనున్న సభ్యులు తిరిగి తమతమ స్థానాలలో కూర్చున్నారు.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## తూర్పు గోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో సరుగుడు చెట్ల ధ్వంసం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .30-ఎ (5205-వి)

శ్రీ ఎ.వి.సూర్య నారాయణ రాజు (రాజోల్)-  అటవీ శాఖమంత్రి దయచేసి ఈక్రింది విషయములు  తెలిపెదరాః-

అ.  తూర్పు గోదావరి జిల్లా, రాజోలు నియోజకవర్గంలో కారవాక వద్ద సముద్ర తీరంలో సామాజిక అటవీ  భూములలోని సర్వి చెట్లను స్వార్థపర శక్తులు నాశనం చేస్తున్న మాట వాస్తవమేనా?

ఆ.  వారు చెట్లను అక్రమంగా  నరుకు కొని సొమ్ము చేసుకుంటున్న  మాట  వాస్తవమేనా?

ఇ.  బాగా పెరిగిన చెట్లను నరికేస్తున్న మూలంగా సామాజిక అడవి అంతరించి పోయి, బంజరు భూమిగా మారిపోతున్న మాట కూడా వాస్తవమేనా?

ఈ.  అయితే, దానిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

**అడవులు, పర్యావరణం శాఖ మంత్రి  (శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు):**

అ.  లేదండీ.

ఆ.  లేదండీ.

ఇ.  లేదండీ.

ఈ.  కారవాక గ్రామ సమీపంలో 29.97 హెక్టార్లలో పెంచిన సర్వి  చెట్లు ఒక్కొక్కటి తగ్గిపోవడాన్ని నివారించేందుకు గాను ఆ గ్రామస్తుల  ప్రమేయంతో ఒక వన సంరక్షణ సమితిని ఏర్పాటు చేసేందుకు చర్య తీసుకోవడమవుతున్నది.

శ్రీ ఎ.వి.సూర్యనారాయణ రాజుః  మేడమ్ స్పీకర్,తూర్పు గోదావరి జిల్లా, రాజోలు నియోజకవర్గంలో కారవాక వద్ద సముద్ర తీరంలో సామాజిక అటవీ  భూములలోని సర్వి చెట్లను  నాశనం చేస్తున్న విషయం గురించి అడిగితే మంత్రి గారు లేదండీ అని సమాధానం చెప్పారు. ఇది నా నియోజకవర్గానికి సంబంధించిన విషయం. సుమారు 80- 85 ఎకరాల భూమిని స్వాధీనం

చేసుకొని అక్కడి ప్లాంటేషన్ ను రాత్రికి రాత్రే నరికి వేసి తరలించుకుపోయారు. ప్లాంటేషన్‌ను నరికి వేసిన తరువాత ఖాళీ భూమి మాత్రం మిగిలింది. మంత్రి గారేమో లేదన్నారు. అది సరియైన సమాధానం కాదు. దానికి సంబంధించిన వివరాలన్నీ ఈనాడు పేపర్లో ఫోటోలతో సహా వచ్చాయి. తమరికి ఆ వివరాలన్నీ సబ్మిట్ చేస్తున్నాను. వీటికి సంబంధించి అధికారులు మంత్రి గారికి తప్పుడు సమాచారం ఇచ్చారా అని అడుగుతున్నాను. ఆ గ్రామస్తుల సహకారంతో వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం ద్వారా అటువంటి కార్యక్రమాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో సుమారు156 కిలోమీటర్ల కోస్తా తీర ప్రాంతముంది. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ మరియు ప్రయివేటు భూముల్లో సరుగుడు తోటల పెంపకం చేపట్టడం జరిగింది. 1989-90 లో కాకినాడ డివిజన్‌లో 552.43 హెక్టార్లలో ఈ తోటలను పెట్టడం జరిగింది. గత మూడు సంవత్సరాల్లో గౌరవ సభ్యులు చెప్పినట్లు 29.96 హెక్టార్లలో 49 సార్లు ఈవిధంగా తోటలను నరికి వేయడం జరిగింది.

ఈ సంవత్సరం ఆరు సార్లు నరికివేయడం జరిగింది. ఆవిధంగా మొత్తం 247 కేసులు నమోదు చేసి రు.4.16 లక్షలు సీపేజ్‌గా వసూలు చేయడం జరిగింది. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఆ తోటలను సంరక్షించడానికి గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆ గ్రామస్తులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి వాళ్ల సహకారంతో వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆ తోటలను సంరక్షించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

## రాష్ట్రంలోని డ్రాయింగు, క్రాఫ్టు ఉపాధ్యాయ పదవుల భర్తీ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .30-బి (5207-ఐ)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి – పాఠశాల శాఖ విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః-

అ. ఖాళగా వున్న డ్రాయింగు, క్రాఫ్టు ఉపాధ్యాయ పదవులన 1989 నుండి భర్తీ చేయడం లేదను విషయం వాస్తవమేనా?

ఆ. అయినచో, ఖాళీగా వున్న ఆ పదవులను భర్తీ చేయుటకు ప్రత్యేక డి.ఎస్.సి. నిర్వహించాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద కలదా?

ఇ. అయినచో దానిని ఎప్పుడు నిర్వహిస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి తరపున భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)ః**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, డ్రిల్లు ఉపాధ్యాయ పోస్టులను 1989 నుండి భర్తీ చేయలేదు. గవర్నమెంట్ కూడా యాక్సెప్ట్ చేసింది. ఈ 13 సంవత్సరాలలో ఎంతో మంది రిటైరయ్యారు. అదేవిధంగా ఎన్నో కొత్త పోస్టులు కూడా శాంక్షన్ అయ్యాయి. ఒక వైపు మనం కళలను, క్రీడలను అభివృద్ధి చేస్తామని, ప్రోత్సహిస్తామని చెబుతూ అందుకవసరమైన పోస్టులను భర్తీ చేయకపోతే అవి ఏవిధంగా అభివృద్ధి చెందుతాయి? అసలు స్కూలుకు రికగ్నిషన్ ఇవ్వాలంటే ఇలాంటి టీచర్ పోస్టులను తప్పకుండా ఆ స్కూళ్లలో వుంటేనే రికగ్నిషన్ ఇవ్వాలన్న కండిషన్ ఉండేది. ప్రభుత్వ స్కూళ్లల్లో ఇలాంటి పోస్టుల అవసరం లేదని ఎగ్జెంప్షన్ ఏమైనా ఇచ్చారా? లేకపోతే ఈ పోస్టులను రద్దు చేసేఆలోచన చేస్తున్నారా? క్రీడలను కళలను అభివృద్ధి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఖాళీగా వున్న ఇలాంటి పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి(నెల్లూర్): మేడమ్ స్పీకర్, ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, డ్రిల్లు ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం తీసివేస్తుందన్న అనుమానం వస్తుంది. ఎందుకంటే చాలా కాలం నుండి ఎక్కడా ఈ పోస్టులు భర్తీ కాలేదు. ఎయిడెడ్ స్కూళ్లలో కాని మరే ఇతర స్కూళ్లల్లో కాని ఈ పోస్టులే కాదు సోషల్ స్టడీస్, సైన్సెస్ లాంటి ముఖ్యమైన సబ్జెక్ట్ టీచర్ పోస్టులు యావరేజ్‌గా ప్రతి స్కూలులో రెండు ఖాళీలుంటున్నాయి. ఈలాంటి ముఖ్యమైన పోస్టులు ఫిలప్ కాకపోవడం వల్ల స్కూళ్లలో మంచి రిజల్ట్స్ కూడా రావడానికి కాదు కనీసం విద్యార్థులు పాస్ అయ్యే పరిస్థితులు కూడా తగ్గిపోతున్నాయి. కాబట్టి గవర్నమెంట్ స్కూళ్లలో ఖాళీగా వున్న టీచర్‌పోస్టులను ఎప్పటి లోపల ఫిలప్ చేస్తారని అడుగుతున్నాను.

ఉ. 10.00

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, క్రాఫ్ట్ టీచర్స్‌తోబాటు 1995 నుంచి 2001 వరకు ప్రభుత్వం ఎన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది? రెండవది, మొన్న జరిగిన డిఎస్‌సి-2002 ద్వారా ఎన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నారు? ఇక మూడవది, చాలా జిల్లాల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినప్పటికీ, ఎస్.సి., ఎస్.టి. వుమెన్ కు సంబంధించి చాలా బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వీటి గురించి ప్రత్యేకంగా ఏదైనా డిఎస్‌సి ను కండక్ట్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, బేసిక్ ఎడ్యుకేషన్ మీద ఎక్కువ కాన్‌సంట్రేషన్ పెడుతున్నాము. అందుకుని ఎస్‌జిటి పోస్టులను ప్రాథమిక స్థాయిలో ఎక్కువ భర్తీ చేయడం జరిగింది. ఇంతకుముందు అచ్చన్నాయుడుగారు అడిగిన దానికి సంబంధించి వేకన్సీలు, భర్తీ చేసిన పోస్టులను చూసినట్లయితే ప్రధానంగా 1998 డిఎస్‌సి, 2000, 2001, 2002 డిఎస్‌సి లలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకం జరిగింది. డిఎస్‌సి-2001 వరకు 1,25,957 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. డిఎస్‌సి-2002 ద్వారా 35960 పోస్టులను నోటిఫై చేయడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి వుమెన్‌కు సంబంధించి స్పెషల్ డిఎస్‌సి కండక్ట్ చేస్తారా? అని అడిగారు. ప్రస్తుతం వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని డిఎస్‌సి-2002లో ఎస్.సి, ఎస్.టి లకు క్వాలిఫికేషన్స్ విషయంలో రిలాక్జేషన్ ఇచ్చి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి. క్యాండిడేట్స్‌కు సంబంధించి ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్స్, ట్రెయిన్డ్ ఇంటర్మీడియేట్ స్టూడెంట్స్ కాకపోయినా వాళ్లకు ట్రెయినింగ్ విషయంలో రిలాక్జేషన్ ఇచ్చి రిక్రూట్ చేస్తున్నాము. ఒకవేళ డిఎస్‌సి-2002 అయిన తర్వాత కూడా ఈ రిజర్వ్‌డ్ వేకన్సీస్ మిగిలిపోయినట్లయితే తప్పకుండా వాటికి సంబంధించి స్పెషల్ డిఎస్‌సి కండక్ట్ చేసే ఆలోచన చేస్తాం . క్రాఫ్ట్స్, డ్రాయింగ్ టీచర్స్ పోస్టులను డిఎస్‌సి-2001 మరియు 2002లలో ఇన్‌క్లూడ్ చేయలేదు. ఈ పోస్టులను కూడా తప్పకుండా భర్తీ చేయవలసిన అవసరం వుంది. క్రాఫ్ట్ టీచర్స్ వేకన్సీస్ 1078, డ్రాయింగ్ టీచర్స్, మొత్తం 1600 వేకన్సీలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వున్నాయి. నెక్స్ట్ కండక్ట్ చేసే డిఎస్‌సి లో గాని, రెగ్యులర్ డిఎస్‌సి లో గాని క్రాఫ్ట్ మరియు డ్రాయింగ్ టీచర్స్ వేకన్సీలను ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, సబ్జెక్టును ఎందుకు డీవియేట్ చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. డ్రాయింగ్, క్రాఫ్ట్, డ్రిల్ టీచర్స్ ఈ మూడింటికి సంబంధించి వున్న ఖాళీలను గత 12 సంవత్సరాల నుంచి భర్తీ చేయలేదు. ఈ మధ్య కాలంలో మూడు డిఎస్‌సిలు అయ్యాయి. ఈ డిఎస్‌సి లలో వాటిని ఎందుకు ఇన్‌క్లూడ్ చేయలేదు? ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడుతూ, స్పెషల్ డిఎస్‌సి లోగాని, రెగ్యులర్ డిఎస్‌సి లో గాని భర్తీ చేస్తామన్నారు. ఏవైతే అడ్మిటెడ్ ఎయిడెడ్ పోస్టులున్నాయో, వాటికి సంబంధించి ఫైనాన్స్ డిపార్టుమెంటు కొర్రీ వేసి ఆపి వుంచిన విషయం వాస్తవమా? ఎయిడెడ్ పోస్టుల ఖాళీలను భర్తీ చేస్తే పోస్టులు ఇన్‌క్రీజ్ అవుతాయి. వీటన్నింటినీ కలిపి ఒక స్పెషల్ డిఎస్‌సి కండక్ట్ చేస్తామని గతంలో మండవ

వెంకటేశ్వరరావు గారు చెప్పారు. ఆవిధంగా చేయడానికి ఇప్పుడైనా చర్యలు తీసుకుంటారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, నేను సమాధానం స్పష్టంగానే చెప్పాను. డ్రాయింగ్, క్రాఫ్ట్ మరియు డ్రిల్ టీచర్స్ వేకన్సీలను భర్తీ చేయలేదు. బేసిక్ ఎడ్యుకేషన్ మీద కాన్‌సంట్రేషన్ చేశాం . డిస్‌సి ల ద్వారా ఎస్‌జిటి లను ఎక్కువ నియామకం చేశాం . ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌లో వున్న వేకన్సీలకు సంబంధించి ప్రభుత్వపరంగా ఒక పాలసీ డెసిషన్ తీసుకోవలసిన అవసరం వుంది. ఆ వేకన్సీలను భర్తీ చేయడానికి త్వరలో ఒక పాలసీ డెసిషన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మినిష్టర్ గారు మాట్లాడుతూ, ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ప్రయారిటీ ఇస్తున్నామన్నారు. అయితే స్పోర్ట్స్, డ్రిల్, క్రాఫ్ట్‌ల విషయంలో అంత ప్రయారిటీ లేదని ప్రభుత్వం భావిస్తోందా? అదే విధంగా ఎయిడెడ్ స్కూల్స్ అవసరం లేదనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందా? వీటి గురించి చెప్పండి .

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌లో రిక్రూట్‌మెంటుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. ఆవిధంగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆ రిక్రూట్‌మెంటును పునఃపరిశీలించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఒక పాలసీ డెసిషన్ తీసుకోవలసిన అవసరం వుంది. త్వరలోనే పాలసీ డెసిషన్‌ను ఫైనలైజ్ చేసి రిక్రూట్‌మెంటు టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ః నౌ, జీరో అవర్.

## జీరో అవర్

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి (రాయదుర్గ్)ః అధ్యక్షా, ఈ సహకార రుణాల చెల్లింపు గడువు సెప్టెంబర్ ఆఖరు వరకు పెంచిన విషయాన్ని జాతీయ వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు(నాబార్డు) వాళ్లు అంగీకరించారు. చాలా సంతోషం . కాని వన్ టైమ్ సెటిల్‌మెంటు క్రింద రైతుల నుంచి దాదాపు రూ. 200 కోట్ల పైచిలుకు రావాల్సి వుండగా, ఇంతవరకు రూ. 50 కోట్ల కంటె తక్కువగానే వసూలు అయింది. పోయిన సంవత్సరం కరువు కాటకాల వల్ల, అదే విధంగా ఈ సంవత్సరం కూడా పరిస్థితులు అధ్వాన్నంగా వున్నందున రైతులు రుణాలు కట్టే పరిస్థితిలో లేరు కాబట్టి వన్‌టైమ్ సెటిల్‌మెంటు క్రింద 25 శాతం చెల్లిస్తే సరిపోతుందని, దానికి నాబార్డు కూడా అంగీకరించడం జరిగింది. రుణాల చెల్లింపు గడువును సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగించారు. కాని ఈ దుర్భిక్ష పరిస్థితుల్లో సెప్టెంబర్ ఆఖరు వరకు కూడా రైతులు కట్టే పరిస్థితిలో లేరు. రాయలసీమ లోని అనంతపూర్, తెలంగాణా లోని కొన్ని జిల్లాల్లో పరిస్థితులు ఈవిధంగా వుండడం వల్ల 90శాతం రైతులు ఈ 25శాతం మొత్తాన్ని కూడా కట్టలేని పరిస్థితులో వున్నారు. మాగాణి, నీటిపారుదల సౌకర్యం వున్న ప్రాంతాలలో మాత్రం 50 శాతం రైతులు చెల్లిస్తున్నారు. కావున డిసెంబరు ఆఖరు వరకు గడువును పొడిగించవలసిన అవసరం ఎంతైనా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంతో మన ముఖ్యమంత్రిగారికి సన్నిహిత సంబంధాలున్నాయి కాబట్టి, ఈవిషయాన్ని కేంద్రం ద్వారా రెప్రజెంట్ చేసి నాబార్డును ఒప్పించడానికి గట్టి కృషి చేసి, వన్ టైమ్ సెటిల్‌మెంటును డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించేలా చూడాలి. ఆవిధంగా చేస్తే తప్ప ఈ వన్‌టైమ్ సెటిల్‌మెంటును రైతులు ఉపయోగించుకునే పరిస్థితులో లేరు. దయచేసి దీన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. మన స్టేట్‌లో ఇది 1993-98 వరకు వర్తిస్తోంది. 98లో మామూలుగా రుణాలు వసూలు చేయబడిన రైతులకు మూడు శాతం ఇంట్రెస్ట్‌ను ప్రభుత్వం చెల్లించలేదు. దీని విషయంలో కూడా ప్రభుత్వం అంగీకరించి ఆ మూడు శాతం రిబేటును కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కమర్షియల్ బ్యాంకుల్లో వుండే సిస్టం మనకు లేకుండా

పోయింది. కమర్షియల్ బ్యాంకుల విషయం మీకు తెలియంది కాదు. రైతాంగం క్రుంగి, కృషించి పోయే పరిస్థితులున్నాయి. ఈ వన్‌టైమ్ సెటిల్‌మెంటుకు సంబంధించి కమర్షియల్ బ్యాంకులు చేసే విధంగా చేస్తే బాగుంటుంది. నాకు సహకార బ్యాంకుల్లో అప్పులు, కమర్షియల్ బ్యాం కుల్లో అప్పులున్నాయి కాబట్టి దాని గురించి నాకు బాగా తెలుసు. వన్‌టైమ్ సెటిల్‌మెంటుకు సంబంధించి చాలా మోసపూరితమైన జీ.ఓ. ను జారీ చేశారు. 1998 నుంచి కట్టే రైతుకు ఇంట్రస్ట్ మాఫీ చేస్తారని చెప్పారు. కంతుల వారీగా ఇయర్లీ కట్టాలని చెప్పారు. ఇది చాలా ఘోరమైన విషయం . కాబట్టి ఈ జీ.ఓ. మార్చాలని కోరుతున్నాను. మరొక విషయమేమంటే రైతుల నుంచి బలవంతంగా వసూలు చేసున్నారు, ఆస్తులను వేలం వేస్తున్నారు. ఈ పరిస్థితి వుందని తెలిసి కూడా ముఖ్యమంత్రిగారు, మంత్రులు చాలా విచిత్రంగా హౌస్‌లో మాట్లాడుతున్నారు. బలవంతపు వసూళ్లను ఆపాలని, డిసెంబర్ ఆఖరు వరకు వన్‌టైమ్ సెటిల్‌మెంటు గడువును పొడిగించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా దాని మీద చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, మీకు నా రిక్వెస్ట్ ఏమంటే, మంత్రిగారిచే ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి, కేవలం నోట్ చేసుకున్నామని చెప్పడం భావ్యం కాదు.

మేడమ్ స్పీకర్ః దివాకర్ రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. వేరే వాళ్లకు అవకాశం ఇవ్వండి.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్)ః అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖా మంత్రికి సంబంధించిన విషయం . గతంలో కూడా ఈ అంశాన్ని నేను జీరో అవర్‌లో ప్రస్తావించినపుడు పరిశీలిస్తామని మంత్రిగారు చెప్పారు. మేడమ్, మీరు మా రెస్క్యూకు రావాలి. ఈసారి కూడా పరిశీలిస్తామంటే సమంజసంగా వుండదు. ఎందుకంటే ప్రజలందరూ కూడా చాలా ఆవేదనతో వున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం హైదరాబాదులో కురిసిన వర్షాల వల్ల వరదలు వచ్చి మురికి కాలువకు ఆనుకుని వున్న మురికివాడల వాసులు ఆస్తులు కోల్పోయారు, ప్రాణ నష్టం కూడా జరిగింది. దాంతో 350 మందిని నిరాశ్రయులుగా గుర్తించి వాళ్లకు శాశ్వత ఇళ్ల నిర్మాణం చేపడతామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. ముఖ్యమంత్రిగారు కూడా బాధితులను పరామర్శించారు. వారు మా నియోజకవర్గానికి వచ్చినపుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రూ. 3.5కోట్లతో నిరాశ్రయులకు పునరావాసం కల్పిస్తామన్నారు. స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి, స్థలాన్ని కూడా గుర్తించడం జరిగింది. కేవలం రూ. 3.5 కోట్లు మాత్రమే వెచ్చించ వలసి వుంది. మున్సిపల్ కార్పోరేషన్ వారే ఈ వ్యయాన్ని భరించాల్సి వుందని కలెక్టర్ గారు చెప్పడం, మాకేమీ సంబంధం లేదని మున్సిపల్ అధికారులు దీన్ని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. 17 వ జన్మభూమిలో మా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ నాగం జనార్ధన్ రెడ్డిగారి సమక్షంలో కూడా ఈ విషయాన్ని నేను ప్రస్తావించాను. ఆయన కూడా అప్పుడు స్పష్టమైన హామీ ఇచ్చారు. అతి త్వరలో ఈ విషయాన్ని పరిశీలించి ఆచరణలోకి తీసుకొస్తామని చెప్పారు. రెండు సంవత్సరాలు అయిపోయింది. జన్మభూమి కార్యక్రమంలో , గతంలో ఇదే అసెంబ్లీలో ఈవిషయాన్ని నేను ప్రస్తావించాను. ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకుండా ఈవిధంగా వ్యవహరించడం శోచనీయం . రెండు సంవత్సరాల నుంచి మురికి కాలువలో ఇళ్లు పోగొట్టుకున్న బాధితులు నిలువ నీడ లేక అభద్రతా భావంతో జీవిస్తున్నారు. రూ. 3.5 కోట్లు వ్యయం చేసి చర్యలు తీసుకోవలసిన యంత్రాంగం ఈవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు. ప్రభుత్వం తమను ఆదుకుంటుందని అక్కడి ప్రజలు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు. కాబట్టి ఆనాడు ఇచ్చిన ఆదేశాలను సత్వరమే అమలు చేయడానికి ప్రభుత్వపరంగా మంత్రిగారు స్పష్టమైన హామీ, వాగ్దానం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

ఉ. 10.10

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులకు పూర్తి వివరాలు కావాలంటే వారు మరొక ఫార్మ్‌లో వస్తే ఇవ్వడం జరుగుతుంది.

جناب سید سجاد - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر ٹیکنیکل ایجوکیشن کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ حکومت کی طرف سے EAM-CET کامیاب ہونے والے امیدواروں کی کونسلنگ کا آغاز اگست کے پہلے ہفتہ میں ہونے جا رہے ہیں- اس سلسلے میں حکومت کے علم میں یہ بات لانا ضروری ہے کہ EAM-CET کے امیدواروں کی Medicine, B.D.S., Pharmacy and Veterinary کے لئے کونسلنگ کی جانے والی ہے - ان کونسلنگ میں ایس سی، ایس ٹی اور بی سی کے امیدواروں کیلئے روسٹر طریقہ کے لحاظ سے چند نشستیں محفوظ رکھی گئی ہیں مگر اقلیتی طلباء کے لئے ایسی نشستیں نہیں رکھی گئی ہیں- میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ دیگر ریاستوں جیسے کرناٹک اور کیرالا وغیرہ میں سرکاری نوکریوں میں اقلیتی لوگوں کے تقررات میں نشستیں محفوظ کی گئی ہیں- اسی طریقہ سے تعلیمات میں بھی نشستیں محفوظ رکھی گئی ہیں- آندھرا پردیش میں اقلیتی لوگ تقریباً 25% ہیں یہاں کے اقلیتی لوگ تعلیمی میدان میں بہت پیچھے ہیں- میں ریاستی حکومت سے درخواست کرتا ہوں کہ گورنمنٹ کالجس میں کونسلنگ کے ذریعہ بھرتی کی جانے والی نشستوں میں 20% نشستیں اقلیتی امیدواروں کیلئے محفوظ کی جائیں تاکہ غریب اقلیتی طلباء بھی اس سے فائدہ اٹھا سکیں جس طریقہ سے ایس ٹی، ایس سی اور بی سی طلباء حاصل کر رہے ہیں- اقلیتی امیدوار بہت ہی غریب ہیں وہ خانگی کالجس کے اخراجات برداشت نہیں کر سکتے- چیف منسٹر صاحب تو بڑے بڑے دعوے کرتے ہیں کہ اقلیتی لوگوں کی ترقی کیلئے کئی اسکیمات دیئے گئے ہیں- میں چیف منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ کم از کم 20% نشستیں اقلیتی امیدواروں کے لئے مختص کرنے کا اعلان کریں-

جناب این محمد فاروق - میں نوٹ کر لیا ہوں-

---

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఆంధ్ర యూనివర్శిటీలో ప్రజాస్వామ్యం అపహాస్యం చేయబడుతోంది. ఆరువేల మంది విద్యార్థులు గల ఈ యూనివర్శిటీ అనేక మంది మేధావులకు పుట్టినిల్లు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు కరెంటు ఛార్జీలు, మెస్ ఛార్జీలు, రూము రెంట్లు తగ్గించమని అడిగినందుకు అనేక శాసనాలు చేసి అక్కడ వున్న వైస్ ఛాన్సలర్ రాజ్యాంగాన్ని పూర్తిగా హరించే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అడిగినందుకు విద్యార్థుల అడ్మిషన్స్‌ను రద్దు చేస్తున్నారు. ఏమీ మాట్లాడవద్దని అప్రజాస్వామికమైన పద్ధతులు అవలంబిస్తూ వైస్ ఛాన్సలర్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. దేశ చరిత్రలో, ఏ యూనివర్శిటీలో కూడా ఈవిధంగా లేదు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ ల వంటి మేధావుల ఫోటోలు వుండకూడదని అక్రమంగా తొలగించిన పరిస్థితి ఈరోజు ఆంధ్ర యూనివర్శిటీలో కనబడుతోంది. సంఘాల జెండాలు, యూనియన్ జెండాలు వుండడానికి వీలు లేదని అంటున్నారు. ఎన్‌సిసి, ఐక్యరాజ్య సమితి, రెడ్‌క్రాస్ సంస్థల వాటికి జెండాల గుర్తులున్నప్పటికీ విద్యార్థి సంఘాలు, యూనియన్లు, వాటి జెండాలుండకూడదని ఆయన ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. 11 మంది విద్యార్థుల అడ్మిషన్స్‌ను రద్దు చేశారు. ఒక సర్క్యులర్ జారీ చేసి దాని ప్రకారమే నడుచుకోవాలని అంటున్నారు. ఆడపిల్లలు సైకిళ్ల మీద వెళితే వాళ్ల మీద కూడా యూజర్ ఛార్జెస్ రూపేనా పన్నులు వేసి వేధింపులకు గురి చేస్తున్న వైస్ ఛాన్సలర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి. అనేక సంవత్సరాలుగా అక్కడ వేసవి కాలంలో హాస్టల్స్ మూసేస్తున్నారు. ఈవిధంగా చేయడం యూనివర్శిటీ చరిత్రలో, దేశ చరిత్రలో కూడా లేదు. గ్రామీణ ప్రాంతాలలో లైబ్రరీలు, సరైన వసతులు లేకపోవడం వల్ల గ్రామీణ విద్యార్థులు వేసవి కాలంలో యూనివర్శిటీలో వుండి కోచింగ్ తీసుకోవడం, పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం జరుగుతుంటుంది. హాస్టల్స్ మూసేయడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటికీ కారణమైన వి.సి. గారి పైన చర్యలు

తీసుకోవాలని కోరుతున్నాను. రద్దు చేయబడిన 11 మంది విద్యార్థుల అడ్మిషన్స్ పునరుద్ధరించాలి. అప్రజాస్వామికంగా జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.20

SRI KADIAM SRIHARI: I have noted down the subject and necessary action would be initiated.

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల): మేడమ్ స్పీకర్, మీ ద్వారా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి, మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన సమస్య. కరీంనగర్ జిల్లాలో ఉన్న పదమూడు నియోజక వర్గాలలో పది నియోజక వర్గాలకు ఎస్ఆర్ఎస్పి కెనాల్ ద్వారా అధిక ప్రాంతానికి నీరు అందుతుంది. వీటి ద్వారా అక్కడ సాగునీరు సమస్య లేదు. కాని ఎగువ ప్రాంతాలైన ఇందుర్తి, సిరిసిల్ల నియోజక వర్గాలకు త్రాగు నీరు, సాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇందుర్తిని ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో చేర్చారు. కాబట్టి సిరిసిల్ల, నేరేళ్ల కు త్రాగునీరు, సాగునీరు లేక కరువు పరిస్థితి ఏర్పడి ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో డిజైన్స్‌లో ఎస్టిమేట్స్‌లో సిరిసిల్ల అప్‌ల్యాండ్ ప్రాంతానికి, నేరెళ్ల నియోజక వర్గానికి సాగునీరు అందే విధంగా, త్రాగునీరు సమస్య తీర్చడానికి, లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఇదే ఎస్టిమేట్స్‌లో చేర్చి రుద్రంగి , నర్మాన్ ప్రాజెక్ట్సు దగ్గర బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేపట్టి, ఎస్ఆర్ఎస్పి నుండి వచ్చే ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన మూలవాగు ప్రాజెక్టు, మానేరు ప్రాజెక్టు ద్వారా .........

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో ఒక్క ప్రశ్న మాత్రమే అడగాలి. రెండవ ప్రశ్న రేపు అడగండి.

శ్రీ కడియం శ్రీహరి: గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలిస్తాము.

శ్రీ ఎన్.ఆంజనేయులు(ఎల్లారెడ్డి): అధ్యక్షా, జాతీయ రహదారి నెం .7 – కన్యాకుమారి నుండి వారణాసివరకు ఉన్న రహదారి పైన, ప్రధానంగా హైదరాబాదు నుండి నాగపూర్ రీచ్ లోపల ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి రోజు ముప్పై మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఆ ప్రాంతంలో మేడ్చల్ నుండి నిర్మల్ వరకు ఉన్న ప్రాంతాలలో యాక్సిడెంట్సు ఎక్కువగా జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి శాఖవారు, హోమ్ డిపార్ట్‌మెంట్ వారితో ప్రత్యేకంగా సర్వే చేయించి యాక్సిడెంట్సు జరిగే ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి, రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నాను. హోమ్ డిపార్ట్‌మెంట్ వారితో సర్వే చేయించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో ఆర్ అండ్ బి మంత్రిగారు, హోమ్ మంత్రిగారు చర్య తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: గౌరవ సభ్యులు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ ఐడెంటిఫికేషన్ చేసి చెబితే, వెరిఫై చేయించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి జె. దుర్గాంబ(మాచెర్ల): అధ్యక్షా, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని విధాన నిర్ణయం ఉన్నది. కాబట్టి మాచెర్ల నియోజక వర్గం వెల్దుర్తి మండలం హెడ్ క్వార్టర్‌లో జెడ్‌పి హైస్కూల్ ఉంది కనుక, దానిలో అదనంగా రెండు తరగతి గదులున్నాయి. కాబట్టి అక్కడ ఒక జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలని ఉన్నత విద్యా శాఖామంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.దామోదర్ రెడ్డి(కమలాపూర్)ః గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాము. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో గిరిజనుల కోసం, గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు నిర్మించడం జరిగింది. ఈ పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశారు. ఆ కళాశాలల్లో చేరాలంటే పదవ తరగతిలో అరవై శాతం మార్కులు లేకపోతే విద్యార్థులకు ప్రవేశం లేదంటున్నారు. అలాగే కొన్ని కళాశాలల్లో కొన్ని గ్రూపులు మాత్రమే ఉన్నాయి. కళాశాలల్లో రిజల్ట్సు సరిగా రావడం లేదని ఆరు కళాశాలలను పూర్తిగా రద్దు చేశారు. ఆ విధంగా చేయడం వల్ల గిరిజన విద్యార్థులకు చదువు అందించాలనే ఉద్దేశ్యానికి పూర్తిగా భిన్నంగా కనపడుతుంది. మొత్తం పది జిల్లాలలో 32 గురుకుల కళాశాలల్లో ఆరు కళాశాలలను పూర్తిగా రద్దు చేశారు. ఏడు కళాశాలల్లో మూడు , నాలుగు సెక్షన్సును రద్దు చేశారు. ఇలా చేయడం వల్ల వారికి చదువు అందించలేకపోతున్నాము. స్కూల్సులో ఉన్న అసౌకర్యాల వల్ల, టీచర్సు విధానం వల్ల అరవై శాతం మార్కులు రాక, పూర్తిగా రిజల్ట్సు లేకపోవడం అనేవి జరుగుతున్నాయి. వారిని ఉత్తీర్ణులను చేయడానికి పూర్తి విద్యను అందించకుండా , చదువుకునే అర్హత లేదనే పద్ధతులు చేయడం జరుగుతుంది. గిరిజనులను ఉద్ధరించడం కోసం ఒక వైపు పథకాలు ప్రకటిస్తున్నారు. కాని ఈ విధానం వారికి అన్యాయం చేసేదిగా కనపడుతుంది. ఈ కళాశాలలను అన్నింటిని కంటిన్యూ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.దామోదర్ రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యల నిమిత్తమై సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము.

## అర్జీల సమర్పణ

SRI M. MARAPPA: Madam Speaker, this petition is with regard to request for payment of pending two Dearness Allowances to the retired employees.

డా.ఎమ్.తిప్పేస్వామిః అనంతపురం జిల్లాలో ఎస్‌సిలకు సంబంధించిన సైట్సు విషయమై........

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి(ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, పొద్దుటూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ నాగన్న గౌడ్‌గారి మీద ప్రివిలేజ్ మోషన్ ఇస్తున్నాము. దానిని విచారణ చేయించి యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ ః సూళూరు లారీ అసోసియేషన్ వారికి సంబంధించిన పిటిషన్‌ను పంపిస్తున్నాము. లారీ ఓనర్స్ యొక్క ప్రాబ్లమ్స్ గురించి.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

శ్రీ ఎమ్.బుద్ధ ప్రసాద్(అవనిగడ్డ): శ్రీమతి విజయ లక్ష్మి అనే టీచర్ యొక్క శాలరీస్ గురించి .

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

శ్రీమతి బి. సునితా లక్ష్మారెడ్డి(నర్సాపూర్): ఎపి ఫుడ్ కంపెనీకి సంబంధించిన మేనేజింగ్ డైరెక్టరును నాలుగు సంవత్సరాల నుండి నియమించకపోవడం వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయి.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

శ్రీమతి కొండా సురేఖ(శాయంపేట): అధ్యక్షా, తేది.14.5.2002 జి.ఒ.నెం .49 ప్రకటించడం వల్ల చాలామంది డిగ్రీ స్టూడెంట్సు డిఎస్‌సిలో అనర్హులుగా మిగిలిపోతున్నారు.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

శ్రీ ఆర్ .వెంకట రెడ్డి(సజాతానగర్): అధ్యక్షా, ఏనుకూరు మండలంలో ఉన్న ముస్లిమ్స్ మశీదు కావాలని కోరడం జరిగింది.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు. )

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House

1. A copy of the 31st Annual Report and Accounts of Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2000, in pursuance of Section 619 (A) of the Companies Act, 1956.

2., A copy of the 30th Annual Report of Andhra Pradesh State Trading Corporation Limited for the year 1999-2000, in pursuance of Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు
## 2002, ఆంధ్రప్రదేశ్, పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్సు బిల్లు

SRI K. VIDYADHER RAO: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Industrial Single Window Clearance Bill, 2002"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Industrial Single Window Clearance Bill, 2002".

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER:Now Tea Break for ten minutes.

(The House then adjourned for Tea Break for ten minutes at 10.28 a.m.)

సభ తిరిగి గం . 10.53 ని. లకు సమావేశమైంది
శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు

**జీరో అవర్**

(కొనసాగింపు)

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ శాసన సభా పక్షం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ప్రభుత్వానికీ, పీపుల్స్ వార్ గ్రూపుకూ మధ్య కొనసాగుతున్న చర్చలు ఫలప్రదంగా ముగియాలని కోరుతున్నాం . రాష్ట్రంలో ప్రజలు సంపూర్ణమైన శాంతిభద్రతలు కోరుతున్నారు. ఏ ఒక్కరు కూడా భేషజాలకు పోకుండా ఇటు ప్రభుత్వంగాని, అటు తీవ్ర వాదులుగానీ అవసరమైన మేరకు గివ్ అండ్ టేక్ పద్ధతులలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించి, ఏ విధమైన ఇబ్బందులు వచ్చినా అధిగమించి తప్పనిసరిగా ఈ చర్చలు ఫలప్రదంగా ముగియాలని కోరుతున్నారు రాష్ట్ర ప్రజలు. రెండు రోజులలో అంటే 20వ తారీఖున నెక్స్ట్ సమావేశం జరుగుతుందని ఇంతకు ముందు విన్నాం . 20వ తారీఖున సమావేశం జరుగుతుందా లేదా అనే విషయాన్ని ప్రభుత్వంనుంచి మేము ఫర్దరెన్స్‌లో వినలేదు. కాబట్టి ప్రభుత్వం దీనికి సంబంధించిన ఇనిషియేటివ్ తీసుకొని ఎక్కడైనా ఏమైనా లోటుపాట్లు వుంటే సరిదిద్దుకొని ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని మాత్రం గట్టిగా కోరుతున్నాం. ఈమధ్యలో ఏ ఒక్కరి ఫీలింగ్స్ హర్ట్ కాకుండా వీలైనంతవరకు సామరస్యపూర్వకమైన వాతావరణంలో ఖచ్చితంగా చర్చలను కొనసాగించాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి వచ్చిన అవకాశాన్ని తప్పనిసరిగా వాడుకోవాలని కాంగ్రెస్ శాసన సభా పక్షం తరఫున ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, నక్సలైట్లతో చర్చలు జరిపి రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలన్న విషయం గత అసెంబ్లీ సమావేశాలలో చర్చకు రావడం , ఆ తరువాత ప్రభుత్వం తరఫున ఆల్ పార్టీ మీటింగ్స్ పిలిచి ఏరకంగా ముందుకు వెళ్లాలనే విషయాన్ని గురించి చర్చించడం, కాంగ్రెస్, బి.జె.పి., సి.పి.ఎం ., టి.ఆర్.ఎస్. మొదలైన అన్ని పార్టీలవారు

కూడా దీనిని ముందుకు తీసుకుపోవాలి, రాష్ట్రంలో శాంతియుత వాతావరణం రావాలని ప్రభుత్వానికి సూచించడం, దానిమీద రెండు, మూడు సార్లు చర్చించడం కూడా జరిగింది . మంచి వాతావరణం వస్తుందనే పరిస్థితి కూడా ఏర్పడింది. ఇప్పుడు 20 వ తారీఖులోపల డైరెక్టుగా చర్చలు జరుపుదామని ప్రభుత్వం కూడా చెప్పింది. కాబట్టి మీ మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలు వున్నా, ఎక్కువ తక్కువలు వున్నా దానిని కొనసాగించి రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని తీసుకువచ్చినట్లయితే అభివృద్ధి జరుగుతుంది, ప్రజలలో విశ్వాసం పెరుగుతుంది, పోలీసులపై కూడా ప్రెషర్ తగ్గుతుంది. అదేవిధంగా వారు ఆశించిన వాటిని కూడా నెరవేర్చడానికి వీలౌతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం ఈ చరచలను కొనసాగించాలి కొంచెం వెనకాముందు అయినా టైం ఎక్స్‌టెండ్ చేసి అయినా ముందుకు పోవాలని మా పార్టీ తరఫున ఆల్ పార్టీ మీటింగ్‌లో చెప్పాం . బి.జె.పి. శాసన సభా పక్షం తరఫున మరొకమారు దానిని బలపరుస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు , మేము చేసే సూచన ఏమిటంటే ఆల్ పార్టీ మీటింగ్‌లో అనేక విషయాలు చర్చించిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయానికివచ్చింది, టాక్స్ మొదలయ్యాయి. కొంత ప్రాసెస్ జరిగింది. ఈ సమస్యను లోతుగా పరిశీలించిపరిష్కరించవలసిన అవసరం ఉంది. అశాంతితో వున్న ప్రజలలో ఏ రకమైన పద్ధతులలో శాంతిని నెలకొల్పుతాం ఇబ్బందులలో వున్న ప్రజలను ఏవిధంగా ఆదుకొంటామనేది ప్రభుత్వం చూడవలసిన అవసరం ఉంది. ఒక విషయం ఏమిటంటే ఇదివరలొ ఎప్పుడూ నక్సలైట్లు చర్చలకు వస్తామని అనలేదు. ఈసారి మాత్రం అన్నారు, వారే ఇనిషియేటివ్ తీసుకొన్నారు కాబట్టి వచ్చిన అవకాశం చేజారకుండా తగిన ప్రయత్నం చేయాలని తమద్వారా కోరుతున్నాను. ఈ విషయాన్ని పార్టీలో కూడా మేము అనేకసార్లు తెలియజేయడం జరిగింది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నక్సలైట్లు మరియు ప్రభుత్వం మధ్యన జరుగుతున్న చర్చల సారాంశమంతా బహిరంగంగా చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం రావాలనే ఉద్దేశంతోటే ప్రభుత్వం ఇప్పుడు కూడా చర్చలకు అంగీకరించింది. ఆ ప్రాతిపదికన కొంతవరకు చర్చలు కొనసాగించడం జరిగింది. గత సమావేశంలో వారి తరఫున వచ్చిన ప్రతినిధులు చిట్టచివరిగా మాట్లాడిన తరువాత ఈసారి మేము డైరెక్టుగా మెయిన్ లీడర్స్‌తో చర్చించగలుగుతామని ప్రభుత్వం తరఫున ప్రతినిధులుగా ఉన్న మా కేబినెట్ కొలీగ్స్ చెప్పిన తరువాత వాళ్లు కూడా అంగీకరించడం, నెక్స్ట్ ఈ నెల 20 వ తారీఖు లోపల కూర్చుందాం , మేము మళ్లీ తెలయజేస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ డేట్ వారు పెట్టిందే తప్ప ప్రభుత్వం పెట్టింది కాదు. ప్రభుత్వం ఇప్పటికీ ఓపెన్‌గా ఉంది, వారు రావాలనే కోరుకొంటున్నాం . ఈ సమస్య చర్చల ద్వారానే పరిష్కారం కావాలి, ప్రశాంతమైన వాతావరణం రావాలని ప్రభుత్వం కోరుకొంటోంది. ఎవరూ పంతాలు, పట్టింపులకు పోవలసిన అవసరం లేదు. ఆనాడు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయి, ఈరోజు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. రాష్ట్రంలో శాంతియుత వాతావరణం రావాలి. ఈ సమస్య మూలంగా మనం వందలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం, గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడితే ఇప్పు.డు ఈ సమస్యవల్ల ఖర్చుపెట్టే డబ్బును పేదరికం నిర్మూలన కొరకు చేపట్టే కార్యక్రమాలకు డైవర్ట్ చేసుకోవచ్చు, మన దృష్టిని అభివృద్ధిపైన కేంద్రీకరించవచ్చు, అభివృద్ధి వేగవంతమౌతుందని ప్రభుత్వ ఉద్దేశం . అందువల్ల ప్రభుత్వం క్లియర్‌కట్‌గా, ఓపెన్‌గా ఉంది. ఈ చర్చలు తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి దారి తీయాలని ప్రభుత్వ కోరిక. అందరర దానికి కట్టుబడాలి .ప్రతిఒక్క సందర్భంలో అన్ని పార్టీస్‌కు చర్చల డెవలప్‌మెంట్స్ తెలియజేస్తామని మీద్వారా వారికి మనవిచేస్తున్నాను.

ఉ. 11.00

శ్రీ సి.సి. వెంకట్రాముడు (హందూపూర్)– అనంతపూర్ జిల్లాలో గత 5 సంవత్సరాలలో మూడు సంవత్సరాలు గా రైతులు నష్టపోతున్నారు . ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో క్రాప్ ఇన్స్యూరెన్సుగాని, సబ్సిడిపై విత్తనాలుగాని సరఫరా చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను . అనంతపూంలో పట్టుపరిశ్రమను ఆదుకోవాలి . ముఖ్యంగా పట్టుగూళ్లకు రేటు లేదు . చాలా ఇబ్బంధిగా వుంది . ఇప్పటికి దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు కేంద్ర మంత్రిగారితో మాట్లాడి, 35 – 40 శాతం పెంచినప్పటికి రేటు పెరగడం లేదు . చైనా సిల్కు దొంగతనంగా రావడం వల్ల రైతులు చాలా నష్టపోతునానరు . కాబట్టి మరొక్కసారి కేంద్ర ప్రభుత్వంతొ చర్చలు జరిపి వారిని ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ నిమ్మల కిష్టప్ప (గోరంట్ల)– ఈ విషయాలు నోటు చేసుకున్నాను . సంబంధిత మినిష్టరుగారికి తెలియచెస్తాను .

## 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్రంలో సాగుచేయగల పేద ప్రజలకు ప్రభుత్వ మిగులు భూమిని, బంజరు భూములను పంపిణీ చేయుటకు సంబంధించి

డా . కె . లక్ష్మణ్ – అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి యోగ్యమైన, అనువైన భూమి వుందో ఆ భూమి పంపిణి జరగాలి . ముఖ్యంగా భూమిలేని పెదలకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయడం మనయొక్క ప్రధాన ఉద్దేశ్యం . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అనేక చట్టాలు ప్రభుత్వం తీసుకురావడం జరిగింది . భూసంస్కరణలుగాని, జమీందారి రద్దు చట్టంగాని, కౌలుదారు రక్షణ చట్టంగాని, లాండు సిలింగు చట్టం గాని అనేక చట్టాలు తీసుకువచ్చినప్పటికి ఈ సమాజంలో ఇటువంటి పేద, బడుగు, బలహీన వర్గాలకు, దళితులకు, రైతు కూలీలకు, భూమి పంపిణీ జరుగలేదు . దాదాపు వారు 70 శాతం పైగా ఈరాష్ట్రంలో , ఈ సమాజంలో కొనసాగుతున్నారు వారికి భూమి పంపిణి జరగలేదు అంటె, ఒకసారి మనమందరం ఆలోచించవలసిన అవసరం వుంది . మానవజాతి మనుగడకు, వికాసానికి, అభివృద్ధి చెందడానికి భూమి మూలాధారం . వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా తీసుకుని ఈరోజు సంపదను తనకొరకే కాకుండా ఇతరులకు కూడా సంపదను సృష్టించే సాధనంగా మారినటువంటి ఈ పరిస్థితిలో పేద ప్రజలకు భూమిని పంచాలి . భూమి కేటాయించడం వల్ల వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం జరుగుతుంది . అందరు కూడా ఈ అంశం పట్ల తీవ్రంగా పరిగణించి రాష్ట్రంలో ఉన్నటువంటి, అనేకరకాలుగ వున్నటువంటి ప్రభుత్వ భూములను సద్వినియోగంలోకి తీసుకురావాలి . ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని, అన్నపూర్ణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని అంటె, బీడు భూమిని, అనేక ప్రాంతాలలో ఉన్నదానిని ఉపయోగంలోకి తీసుకువస్తేగాని సాధ్యం కాదు . వేలాది ఎకరాలు భూమి బీడు పడి వుంది . ఎన్నో చట్టాలు తీసుకువచ్చినాకూడా ఇంకా ఈ సమాజంలో 70 శాతం పైగా వున్న అనగారిన ప్రజలు వునారు . వారిలో 20 శాతం మందికి కుడా భూమి వారి చేతిలో లేదు . భూ విస్తీర్ణం ఇంత వున్నప్పటికీ కూడా కేవలం 10 శాతం వున్న భూస్వాముల చేతుల్లోనేవుంది . అంటె, ఈ ఆర్థిక వ్యత్యాసాలు ఏ విధంగా కొనసాగుతున్నాయో ఒకసారి ఆలోచన చెయాలి . ఈరోజు సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు, సామాజిక న్యాయం దళితవర్గాలకు ఈ భూమి పంపిణీ సమాధానం కాబోతోంది . వ్యవసాయ యోగ్యమైన భూమిగాని, నివాస స్థలాలుగాని, ప్రభుత్వ భూములుగాని అన్యాక్రాంతం అవుతున్నాయి . భూమిలేని పెదలకు పంపిణీ సక్రమంగా జరగాలి అంటె, దీని పట్ల ఆలోచన చేయాలి . ప్రభుత్వం ఇచ్చిన నోటులో మిగులుభూమి, గరిష్టభూమి కి సంబంధించిన వివరాలు ఇచ్చారు . కెవలం రెండు రకాలైన భూమి వివరాలు మాత్రమే ఇచ్చారు . అనేక ప్రాంతాలలో ఇంకా రకరకాల భూములు ప్రభుత్వం అధీనంలో వున్నాయి . ఇవాళ ప్రభుత్వ అధీనంలో లేకపోయినప్పటికి కూడా ఈరొజు ఆక్రమణకు గురి అవుతున్నాయి . విటన్నిటిని కూడా సాగలోకి తీసుకురావలసినవ అవసరం

వుంది . అందుకని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆక్రమణకు గురి అయన భూములను సాగులోకి తీసుకురావలసిన అవసరం వుంది . అందుకని, భారతీయ జనతాపార్టీవారు దున్నేవారికే భూమి అనే నినాదాన్ని తీసుకువచ్చింది . ప్రభుత్వ భూమిగాని, వ్యవసాయయోగ్యమైన భూమిగాని, భూసంస్కరణల చట్టం ప్రకారంగాని, మిగులుభూమిగాని, తరతరాలుగా సాగులో వున్న వాటికి పట్టాలు ఇవ్వాలి . అనేక ప్రాంతాలలో అడవులలో పోడు వ్యవసాయం సంవత్సరాల తరబడి చేస్తున్నారు . తద్వారా వారు జాతీయాదాయాన్ని పెంచుతున్నారు . కాని వారికి పట్టాలుగాని, ఇతర అనుమతి ఇవ్వడం లేదు . వృక్షాలు పెంచడానికి కావలసిన అనుమతిని ఇవ్వాలి . ఈరోజు పర్యావరణ పరిరక్షణ నినాదంతో దేశ వ్యాప్తంగా కనీసం 22 శాతం రిజర్వు ఫారెస్టుగా పరిగణలోకి తీసుకుని, అక్కడ అడవి ఉన్నప్పటికీ, లేకపోయినప్పటికీ అడవిగానే పరిగణించి, సేద్యం చేసే అవకాశం ఉన్నప్పటికీ అక్కడ అనుమతి లేకపోవడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న గ్రామస్థులు సేద్యం చేయలేకపోతున్నారు . వారికి జీవనోపాధి కల్పించకుండా వ్యవసాయానికి కూడా అనుమతి లేదు . ఆ భూమిని సద్వినియోగం చేయలెకపోతుసన్నారు . పట్టాలు లెకపోవడం వల్ల ప్రభుత్వం ద్వారా రుణాలు, వ్యవసాయ పరికరాలు, విత్తనాలు స్వీకరించలేకపోతున్నారు . అనేక సంవత్సరాల నుంచి గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్నారు . వారికి కూడా ఎటువంటి పట్టాలు లేవు .

ఉ. 11.10

ఏ జిల్లాలో చూసినా, ముఖ్యంగా తెలంగాణాలో వేలాది ఎకరాల భూమి ఆక్రమణలకు గురి అయింది. ఆ భూమిని సాగులోకి తీసుకువచ్చే అవసరం ఉన్నా, ఫర్టైల్ ల్యాండ్ ఉన్నా, రైతులు కానీ ఆక్రమణదారులు కానీ వాటిలో సేద్యం చెయ్యలేక, పోలీసు యంత్రాంగం, రైతుల మధ్య ఘర్షణ పద్ధతుల వల్ల , సేద్యం చెయ్యడానికి అవకాశం లేకుండా ఉన్న వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి అయినా, పేదలకు పంపిణీ చెయ్యవలసిన అవసరం ఉందని మా భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. బీడు పడిన భూములను సాగులోకి తెస్తే, వ్యవసాయం కానీ, వ్యవసాయాధారిత అనుబంధ వృత్తులు కానీ చేపట్టడానికి చాలా అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా చేతివృత్తుల మీద ఆధారపడిన వారు – నేత పని వారు, గీత కార్మికులు కానీ, చాకలి, మంగలి, కుమ్మరి, గొర్రెల కాపరులు, బర్రెల కాపరులు, మత్స్య కార్మికులు కానీ ఈ రకంగా ఎన్నో వృత్తుల మీద ఆధారపడిన వారున్నారు. వారందరికీ రెండు ఎకరాలో, ఎకరమో, అర ఎకరమో ఇచ్చినట్లయితే, ఆ భూమిని వారు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతారు. ఉపాధి కోసం లేదా ఉద్యోగాల కోసం గ్రామాల నుంచి పట్టణాలకు వలస వస్తున్న వారిని అరికట్టే ప్రయత్నం జరగడమే కాకుండా ఆ భూమిని సాగులోకి తెచ్చి, తద్వారా ఆ భూమిని సస్యశ్యామలం చేసే అవకాశం ఉంటుందని భారతీయ జనతా పార్టీ స్పష్టం చేస్తోంది. మా పార్టీ 'దున్నే వాడిదే భూమి' అంటే భూమి లేని పేదలకు భూమి అంటే ఆ పదాన్ని కొందరు వక్రీకరించే పద్ధతులలో మాట్లాడుతున్నారు. ఆక్రమణ భూములను ఘర్షణ పద్ధతులలో కాకుండా, సామరస్యంగా పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చి, చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఎస్.సి, బి.సి, ఎస్.టి కార్పొరేషన్స్ నామమాత్రమైన నిధులతో ఆ భూములు కొనుగోలు చేసి, భూమి లేని పేదలకు పంపిణీ చెయ్యాలనేదే మా ఉద్దేశం. దానికి ప్రభుత్వం కొన్ని వివరాలు ఇస్తోంది. ప్రభుత్వం కొనుగోలు భూమి, గరిష్ట పరిమితి భూమి మాత్రమే కాకుండా ఆక్రమణ భూమి – ప్రధానంగా తెలంగాణా ప్రాంతంలోని ఆక్రమణ భూమిని కూడా సాగు లోకి తేవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.1980 ముందు నుంచీ పేదలు సాగు చేస్తున్న అటవీ భూమి విషయంలో కూడా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఈ 8 రకాల భూములలో, ఆక్రమణ భూములను మినహాయిస్తే, మిగతా భూములను ఉచితంగా పేదలకు పంచాలి. ఈ రోజున సమాచార విప్లవం, సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోంది. సువిశాల ప్రపంచమంతా ఒక కుగ్రామంగా చేసుకునే పరిస్థితిలో, రాష్ట్రంలోని రకరకాల భూముల వివరాలు సేకరించి, ప్రభుత్వం వాటిని ప్రజల ముందు పెట్టి, అవసరం అయితే అఖిల పక్షాలతో చర్చించి, మిగులు భూమిని పంపిణీ చేసేందుకు అన్ని చర్యలనూ చేపట్టవలసిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. భారతీయ జనతా పార్టీ దీనిని ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా తీసుకుంది. ''దున్నే వాడిదే భూమి'' అనే నినాదాన్ని గ్రామాలకు తరలించి, అనేక సంవత్సరాలుగా మిగులు

భూమి ఏ ఏ గ్రామాలలో, ఎక్కడెక్కడ, ఎంత ఉందనే వివరాలు సేకరించాలి. చేతి వృత్తుల ఆధారంగా జీవిస్తున్న గీత కార్మికులు, మత్స్య కార్మికులు, ఇంకా అనేక వృత్తి పనులు చేసుకునే వారికి సంబంధించి భారతీయ జనతా పార్టీ వివిధ గ్రామాలలో వివరాలు సేకరించి, అర్హులైన పేదలను గుర్తించి, ప్రభుత్వ దృష్టికి తేవాలని ప్రత్యేకంగా ఈ కార్యక్రమం తీసుకుంది. ప్రభుత్వం కూడా గమనించాలి. మాకు వచ్చే సమాచారం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతాము, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయి, ఎక్కడ అవసరం అయితే అక్కడ గ్రామాలలో పంపిణీ చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నాము. మా భారతీయ జనతా పార్టీ దీని మీద ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతోంది.

ఈ విషయం ప్రస్తావించినప్పుడు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాతనే దానిని అమలు చేశామని, ఆ విధంగా భూపంపిణీ కార్యక్రమం పూర్తయిందని కొందరు వాదిస్తున్నారు. 'దున్నే వాడిదే భూమి' అని ఆ నాడే నినాదం ఇచ్చామని, భూములు ఆక్రమించుకోవాలని చెప్పామని ,కొందరు అన్నారు. చట్టపరంగా అధికారాలు ఇవ్వకపోవడం వల్ల, ఈ నాడు ఆ భూములు ఆక్రమణలకు గురి అయి, వాటిని బీడు పెడుతున్నారు. దీని మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వేలాది ఎకరాల భూమి ఆక్రమణలకు గురి అయిన దానికి సంబంధించి వివరాలు శ్వేతపత్రం ప్రకటించాలి. అనేక మంది జిల్లా కలెక్టర్స్ చెబుతున్నారు. వాటిని సాగు లోకి తెచ్చే అవకాశం ఉంది. నామమాత్రంగా నిధులు ఇస్తే, ఉపయోగంలోకి తీసుకురావచ్చని అంటున్నారు. ఆ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలి. కొందరు వాదిస్తున్నారు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మిగులు భూమి పూర్తయిందని అంటున్నారు. ఆ నాడే ఆ కార్యక్రమం తీసుకున్నారని, అప్పుడే ఆ నినాదం ఇచ్చారని అంటున్నారు. కానీ దానికి భిన్నంగా 70 శాతనికి పైగా ఉన్న వివిధ వర్గాల వారిని ఆదుకోడానికి 1996 లో ఒక జి.వొ ఇచ్చారు. జి.వొ నెం.560 ప్రకారం ప్రతి సొసైటీకి కూడా వనాలు పెంచడానికి, మొక్కలు పెంచడానికి కనీసం 5 ఎకరాల భూమి పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఆ రోజున గీత కార్మికులకు హామీ ఇచ్చింది. కానీ ఇంత వరకూ ఏ ఒక్క సొసైటీకి కూడా గ్రామాలలో భూమి ఉన్నా, పంపిణీ చెయ్యలేదు. గీత కార్మికులకు చెట్లు పెంచుకుని, కల్లు ద్వారా ఉపాధి కొనసాగించుకునే వర్గాలకు సంబంధించిన ఏ ఒక్క సొసైటీకి కూడా 5 ఎకరాల భూమి పంపిణీ చేసిన దాఖలాలు లేవు. జి.వొలు, రకరకాల చట్టాలు వచ్చినా, వాటిని ఆచరణలో పెట్టలేకపోతున్నాము. ఈ రోజున భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఒక ముందు చూపుతో, చిత్తశుద్ధితో, శాశ్వతంగా ఈ సమస్య పరిష్కారం చేయడానికి సుముఖంగా ఉంది. ఈ రోజున అసమానతక□ు గురి అయి, ఆర్థిక అసమానతలో ఉన్న వారిని ఆదుకోడానికి భూపంపిణీ కార్యక్రమం ప్రధానంగా దోహదపడుతుందని మా పార్టీ భావిస్తోంది. రాష్ట్రంలోని ఈ వర్గాల వారి సమస్యల పరిష్కారం కోసం ఇది సాధ్యమవుతుంది. రాష్ట్రంలో బంజరు భూమి, మిగులు భూములతోపాటు, నేను ప్రస్తావించిన 8 రకాల భూముల విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించాలి. 1979లో పంపిణీ చేసిన భూమిని తిరిగి బదలాయించకుండా నిషేధించే చట్టం సక్రమంగా అమలు చెయ్యకపోవడం వల్ల, పట్టాలు లేకుండా సంవత్సరాల తరబడీ సాగు చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజున మిగులు భూమి పంపిణీ కోసం అర్హత గల పేదలు చాలా మంది గ్రామాలలో ఉన్నారు. ఇంతకు ముందే చెప్పాను. కేవలం అడవిగా గుర్తించబడి, అడవి లేకుండా, చెట్టు సైతం లేకుండా ఉన్న ప్రాంతాలలో, అనేక గ్రామాలలో పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల వారు వ్యవసాయం మీద కానీ, వ్యవసాయాధారిత వృత్తుల మీద కానీ ఆధారపడిన వారికి భద్రత లేకుండా పోతోంది. వారికి భద్రత కల్పించవలసిన అవసరం ఉంది. దానికి అనుకూలమైన మార్గం ప్రభుత్వం కనుక్కోవాలి. కేవలం మిగులు భూమి 43 లక్షల ఎకరాలకు పైన ప్రభుత్వం గుర్తించింది. అందులో 32 వేల ఎకరాలు మాత్రమే పంపిణీకి లభ్యంగా ఉందంటున్నారు. సీలింగ్ భూమిని 5 లక్షల ఎకరాల వరకూ గుర్తించామని అంటూ, కేవలం 17 వేల ఎకరాలు మాత్రమే ఇతర శాఖలకు బదిలీ చేసి, పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం లెక్కల ప్రకారం ప్రభుత్వ భూమి, సీలింగ్ చట్ట భూమి పంపిణీకి అనుకూలంగా లేదని అంటున్నారు.

ఉ 11.20

అంతే కాకుండా నేను చెప్పేది బిజెపి నుంచి ఏమంటే దీనితోబాటు ఆక్రమణకు గురైన భూములను కొనుగోలు చేయడానికి అన్ని విధి విధానాలను అన్ని పార్టీలతో కూడా సామరస్యంగా చర్చించండి. నామ మాత్రం రుసుము చెల్లించి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా వేల ఎకరాలు అందుబాటులో ఉన్న దానిని కూడా సాగులోనికి తీసుకు రావాలని మా పార్టీ తరపున నేను కోరుతున్నాను. ప్రధానంగా ఈ రాష్ట్రంలో వినోభాభావే భూదాన యజ్ఞం పేరు మీద లక్షల ఎకరాలు సేకరించడం జరిగింది. అది మన అందరికీ తెలుసు. అనేక దాతలు ముందుకు వచ్చి అటువంటి మహా యజ్ఞంలో పాల్గొని అందరూ కూడా తమ భూములను దఖలు చేశారు. ఆ విధంగా చేసిన వినోభాభావే భూదాన పంపిణీ ఏ విధంగా జరిగింది? ఆ భూమి వివరాలు ఏమిటి? ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు? అనేక ప్రాంతాలలో అనేకమంది దాతలు వందల ఎకరాలు ఇచ్చి ఆ యజ్ఞంలో, ఆ కార్యక్రమంలో వారందరూ భాగస్వాములైతే పంపిణీ కాని భూమి వందల ఎకరాలు ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

అంతే కాకుండా ప్రభుత్వం రికార్డ్ ఆఫ్ రైట్స్‌ను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయం చేసే వారికి ఆ విధంగా రికార్డ్ ఆఫ్ రైట్స్ యొక్క హక్కులను కల్పించి వారికి రుణాలు పొందడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఇటీవల అనంతపురం జిల్లాలో కలక్టర్ గారు రు.2500 లు ఎకరం చొప్పున 6 వేల ఎకరాలు కొనుగోలు చేయడం జరిగింది. దానిని పంపిణీ చేయవలసిన అవసరం ఉంది. వరంగల్ జిల్లాలో కూడా ఆ విధంగా అనువైన భూమి ఉంది. దానిని కొనుగోలు చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా బిజెపి ప్రస్తావించినప్పుడు నిధుల సమస్య ఉత్పన్నం అవుతుందని కొంతమంది భావిస్తున్నారు. నిధుల సమస్య ఉత్పన్నం కాదు. ఎస్.సి కార్పొరేషన్ ద్వారా, బిసి కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయడానికి వారి దగ్గర నిధులు కేటాయించడం జరిగింది. ఎస్‌టి కార్పొరేషన్ కూడా కేంద్రప్రభుత్వం ద్వారా అనేక రకాలుగా వారికి గ్రాంట్ రూపంలో నిధులు కేటాయిస్తున్నారు. దీనిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కనుక చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా ఆ భూములు కొనుగోలు చేసి పంపిణీ చేయడానికి మార్గాలు ఉన్నాయి. దానిపైన ప్రభుత్వం దృష్టి సారించాలని బిజెపి కోరుతున్నది.

తమిళనాడు ప్రాంతానికి ఆనుకుని ఉన్న సత్తివేడు చిత్తూరు జిల్లాలో ఈ రోజు తమిళనాడు నుంచి వచ్చిన భూస్వాములు అనేక మంది దళితులకు కేటాయించిన భూములను వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని వారు సాగు చేస్తుంటే వారు కుడా ఈరోజు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ రోజు పట్టాలు పంపిణీ చేసిన తరువాత కూడా భూమిని వారికి స్వాధీనం చేయని అనేక ఉదంతాలు ఉన్నాయి. వందల, వేల ఎకరాలు ఉన్నాయి. పట్టాలు ఇచ్చిన వారికి భూస్వాములు స్వాధీనం చేయకపోతే బిజెపి కరీంనగర్ జిల్లాలో దళితులకు పట్టాలు ఇచ్చి గత రెండు రోజుల క్రితం ఆ భూమిని పంపిణీ చేసిన విషయం కూడా మీ అందరి దృష్టికి తీసుకు వస్తున్నాను. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో ఈ యొక్క వ్యవసాయ కూలీలకు, బడుగు, బలహీన వర్గాలకు, దళితులకు, చేతి వృత్తుల మీద ఆధార పడిన వారికి భూమి పంపిణీ చేయాలని ఒకవైపు చెబుతున్నాము. మరొకవైపు ఈ రోజు ఉపాధి కోసం పల్లెల నుంచి పట్టణాలకు వలస వస్తున్నారు. అలా వలస వచ్చిన వారు ప్రభుత్వ స్థలాలలో, మురికి కాలువలను ఆనుకుని పూరిగుడిసెలు నిర్మించుకున్న వారికి అనువైన పట్టాలు లేకపోవడం వల్ల శాశ్వతంగా ఇళ్లను నిర్మించే కార్యక్రమం కూడా జాప్యం జరుగుతున్నది. ప్రభుత్వం కూడా పట్టాలు ఇచ్చిన వారికి భూమి చూపించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నివసిస్తున్న వారికి పట్టాలు పంపిణీ చేయవలసిన అవసరం ఉంది. అందుకని ప్రభుత్వం దీనిని సమగ్రంగా ఆలోచన చేసి నిర్దుష్టమైన కాల పరిమితిలో ఈ సమస్య పరిష్కారానికి పూనుకోవాలి. దానికి కావలసిన నామ మాత్రపు నిధులతో ప్రభుత్వం ముందుకు వచ్చినట్లయితే ఈ సమస్య సామరస్యంగా పరిష్కారం అవుతుంది. బిజెపి నినాదం కాకుండా ఒక విధానంగా తీసుకు వస్తూ ఘర్షణ పద్ధతిలో కాకుండా సామరస్యంగా పరిష్కారం చేయాలని కోరుతున్నాను. అందుకని బిజెపి దున్నగలిగే వానికి భూమి అంటే వ్యవసాయ యోగ్యమైన బీడు భూములను సాగులోనికి తీసుకు రావాలి అన్నది ప్రధాన ఉద్దేశం. దాని ద్వారా జాతీయ సంపద, రాష్ట్ర సంపద పెంపొందించడానికి దోహద పడుతుంది. ఈ రోజు పేద ప్రజలకు

భూమి పంపిణీ జరగాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నది. ప్రభుత్వం కూడా ఆలోచన చేసి అవసరం అయితే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరితో చర్చించి ఏ విధంగా కొనుగోలు చేయాలో ఆ విధి విధానాలను కూడా నిర్ణయించుకుని, ఆ నిర్ణయం ప్రకారం కొనుగోలు చేసి దానిని సాగులోకి తీసుకు రావాలి. మిగతా అన్ని రకాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడానికి ముందుకు రావలసిన అవసరం ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు భారతీయ జనతా పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

## శాసనసభ కార్యకలాపాలను తేజా టీవి ద్వారా ప్రసారం చేయుట గురించి

చైర్మన్:- అసెంబ్లీ ప్రొసీడింగ్స్ విషయమై తేజ టివి వారు స్పీకర్ గారికి ఒక లెటర్ వ్రాశారు. అది చదివి వినిపిస్తాను. దయచేసి వినండి.

'' గౌరవ స్పీకర్ గారికి నమస్కారం. అసెంబ్లీ సమావేశాలు ప్రత్యక్ష ప్రసారానికి మీరు ఇచ్చిన అనుమతి వినియోగించుకుని లోగడ సమావేశాలు ప్రసారం చేశాము. దానికి మీకు ధన్యవాదాలు. ప్రస్తుత వర్షాకాల సమావేశాలను కూడా ప్రసారం చేయడానికి ముందుగానే సాంకేతిక ఏర్పాట్లు చేసుకుని అంతా సవ్యంగా ఉంది అనుకున్న సమయంలో తొలి రోజున ప్రత్యక్ష ప్రసారానికి అత్యంత కీలకమైన ఎస్ఎన్‌జి ఆపరేటస్ పని చేయలేదు. మరుసటి రోజు బెంగుళూరు నుంచి మరొక ఎస్ఎన్‌జి ఆపరేటస్ తెప్పించి ప్రయత్నించాము. అది కూడా పని చేయలేదు. నిన్నటి సమావేశ వివరాల సారాంశం 8 నుంచి 9 గంటల వరకు ఈ రోజున ప్రసారం చేస్తున్నాము. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము.''

ఈ ప్రసారం అంతరాయంలో ఎవరి ప్రమేయం లేదు. కావున సభకు తెలియజేయడమైనది.

శ్రీ డి. నాగేందర్:- ఈ రోజు నుంచి వారు కంటిన్యూ చేస్తున్నారా?

(అంతరాయం)

చైర్మన్:- వారు ఏర్పాటు చేసుకుంటున్నారు. పర్మిషన్ ఈజ్ గివెన్.

(అంతరాయం)

Let us not go into it. They have written a letter. I have read it.

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి(మెట్‌పల్లి):- గతంలో కొన్ని సందర్భాలలో రికార్డు చేసి చూపించడం జరిగింది. అరగంట ఆలస్యం అయినా అలా చేయవచ్చు కదా?

CHAIRMAN :- Let us not go into it.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

(కొనసాగింపు)

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్(చొప్పదండి):- అధ్యక్షా, 'దున్నగలిగే వానిదే భూమి' అన్న పేరు మీద బిజెపి ముందుకు వచ్చినందుకు నేను అభినందిస్తున్నాను. కాని మరి అందులో చిత్తశుద్ధి ఉన్నట్లు నాకు కనిపించడం లేదు అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే 'దున్నగలిగే వానిదే భూమి' అని వారు కరపత్రాలలో ప్రచురించారు. పేద, దళిత, గిరిజన వర్గాలకు, వ్యవసాయంలో అనుభవం ఆశక్తి ఉన్న వారికి గుర్తించి ఇవ్వాలని అన్నారు. అంటే ఎటువంటి వారు కావాలి? ట్రాక్టర్లు ఉన్న వాళ్లా, ధనవంతులా? వీరే దున్నగలిగే ఆశక్తి ఉన్నవాళ్లు అనుకోవాలా? ఇప్పటికే మండలాల్లో రు.3000, 5000 లు ఇచ్చుకున్నా పట్టా తెచ్చుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం సక్రమంగా పని చేయడం లేదు. అధికారులు ఎక్కడైనా ఒకటి, రెండు ఎకరాలు ఇచ్చినట్లు ఉన్నా రు.5000 లు, 10,000 లు ఖర్చు పెడితేనే ఇచ్చినవి తప్ప మనం ఇప్పించిన దాఖలాలు లేవు. ప్రభుత్వం ప్రకటించిన ఈ 42,768 ఎకరాల భూమి పంచారని చెప్పారు. 1969 నుంచి అందులో 80 శాతం భూమి కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసింది. ఆ తరువాత భూమి పంపిణీ చేసిన కార్యక్రమం ఏదైనా ఉంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేసింది 20 శాతం కూడా లేదు. అందులో భూమి ఇచ్చిన వారికి సౌకర్యాలు కల్పించడం లేదు. బావి తవ్వుకోవాలన్నా సౌకర్యం కల్పించని పరిస్థితి. కరెంటు లేదు. సకాలంలో విత్తనాలు ఇవ్వలేని పరిస్థితి. ఆ భూమి సేద్యం చేసుకునే అవకాశం లేకుండా ఉంది. ప్రభుత్వం ఏ మాత్రం అటువంటి పేదవారిని ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇంతకు ముందు మిత్రులు లక్షణ్ గారు చెప్పినట్లు గీత కార్మికులకు జీఓ ఇచ్చారు. అక్కడ కూడా రాష్ట్రం మొత్తం మీద కొంతమందికే భూమి ఇచ్చారు. అక్కడక్కడా మొత్తం 5 ఎకరాలు ఇచ్చి రెండు చేతులు ఎత్తేశారు భూమిలేదని. గీత కార్మికులు ప్రభుత్వంతో మొరపెట్టుకున్నారు.

ఉ 11 . 30

ఈరోజు వాతావరణ సమతుల్యం సక్రమంగా లేని పరిస్థితి ఉంది . చెట్లు పెంచుకునే కార్యక్రమం, భూమిలేని వారు కొనుగోలు చేసుకోడానికి అప్పు ఇచ్చినా రావడంలేదు, వారు చెల్లిస్తామని చెబుతున్నారు . కాబట్టి వారికి సబ్సిడిపై ఋణసౌకర్యం కలిగించాలని కోరుతున్నాను . జస్టిస్ పున్నయ్య నివేదిక చర్చ లో పాల్గొన్నప్పుడు కొన్ని విషయాలు గమనించడరం జరిగింది . నియోజకవర్గంలో ఒక దళితునికి ఒక ఎకరం వంతున ఇస్తూ పోతే ఈ భూమిలేని నిరుపేదల సమస్య పరిష్కారం కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది ఆలోచించండి . చిత్తశుద్ధి ఉండాలి . ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పుగా తెస్తున్నారు . అందులో 25 శాతం దీనికి ఖర్చు చేస్తే ఈ 30 లక్షల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందే అవకాశం ఉంది . ఈనాటి ప్రజానీకం ముఖ్యసమస్యలు భూమి సమస్య, శాంతిభద్రత సమస్య, ఆర్థిక, సామాజిక సమస్యలతో కూడుకున్న ఈ సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి కనిపించడంలేదు . దీనిని వెంటనే పరిష్కరించాలి . మిగులుభూమి వెంటనే పంపిణీ చేయాలి . వీటికి ప్రత్యేకమైన కోర్టులు పెట్టి టైం బౌండ్ కార్యక్రమంగా పెట్టి భూవివాదాలు పరిష్కరించండి . స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలవుతున్నా కూడా ఈ విషయం చర్చల రూపంలో ఉండడం నిజంగా శోచనీయం . పట్టాలు ఇచ్చిన భూములు సేద్యం చేసుకోడానికి వీలుకాని పరిస్థితిలో కొందరు బాధపడుతున్నారు . వారికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయవలసిన అవసరం ఉంది . ల్యాండ్ ఎసైన్‌మెంట్ కమిటీలలో ఇంతకుముందు శాసనసభ్యుని ఛైర్మన్‌గా ఉంచడం జరిగింది . అని ఎందుకు తీసివేశారో అర్థం కాదు . మనం రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని చెబుతుంటాము . ఈ కమిటీల ద్వారా ఎవరయినా శాసనసభ్యుడు దీనిని దుర్వినియోగం చేశారా ? శాసనసభ్యులకు ఇదివరకు డెవలప్‌మెంట్ ఫండ్ ఉండేది దానిని కూడా ఇప్పుడు తీసివేశారు . ప్రజలు మమ్ములను ఎన్నుకోలేదా ? మేము పనిచేయవద్దా ? మిగిలు భూములు ఉంటే పంపిణీ చేయండి . ప్రతిపక్షాలు ఆటంకాలు కలిగించడంలేదు కదా . ప్రభుత్వం ఇప్పుడైనా ఈ కార్యక్రమంలో ముందుకుపోవాలని కోరుతున్నాను . గత 5 సంవత్సరాల నుండి ఎంత భూమి పంచాము ? నీటి సంఘాలలో ధనవంతులు, భూస్వాములు అధ్యక్షులుగా ఉంటున్నారు . ప్రజలు వారిని ఎన్నుకుంటున్నారు . కాబట్టి నీటి సంఘాలలో కూడా రిజర్వేషన్ పాటించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను . పట్టాలు ఇచ్చినా దున్నుకోలేని పరిస్థితిలో వున్న బడుగువర్గాలను ఆదుకోలేని పరిస్థితి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి లెక్కలు చెబుతున్నాయి . కాబట్టి 25 శాతం దళితులకు, బలహీన

వర్గాలకు సంబంధించి వారికి రుణాలు ఇచ్చి, వారు భూమి దున్నుకునే అవకాశం కలిపించాలని కోరుతున్నాను . ల్యాండ్ ఎసైన్‌మెంట్ కమిటీలను పునరుద్ధరించి, ఎంఎల్‌ఏలను యధావిధిగా నియమించాలని కోరుతున్నాను . భూమి పంచే కార్యక్రమం వెంటనే ప్రభుత్వపరంగా తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

డా కె లక్ష్మణ్ : అధ్యక్షా, ఇప్పుడు కాంగ్రెస్ సభ్యులు సత్యనారాయణ రావుగారు మాట్లాడుతూ, అనుభవం వున్న వారికే భూములు ఇస్తారా అన్నారు . గ్రామాలలో మత్స్యకారులు, గీత కార్మికులు, రజకులు వీరందరూ ఉంటారు .

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, point of order. My point of order is that the rules do not allow a member to give a second speech on the same subject.

CHAIRMAN: He is reacting to a comment made by a member.

డా కె లక్షణ్ : అధ్యక్షా, ఈరోజు గ్రామాలలో ఉన్న చేతివృత్తుల మీద ఆధారపడిన వర్గాలు గీత కార్మికులు, మత్స్య, రజక వర్గాలందరికీ అనువైన కొద్దో గొప్పో భూమి కేటాయించితే వారికి ఉపయోగపడుతుంది అని మా ఉద్దేశ్యం . దీనికి అనుభవం అవసరం లేదు, ట్రాక్టర్లు అవసరం లేదు . ఈ పనిచేయడానికి ముందుకు వచ్చే వర్గాల కనీస అవసరాల మేరకు భూమి పంపిణీ చేయాలని మా ఉద్దేశ్యం . దీనిని ఎవరూ అతిక్రమించవలసిన అవసరం లేదు . సద్వినియోగం చేయడం మంచి కార్యక్రమంగా భావిస్తున్నాము . ప్రభుత్వ చిత్తశుద్ధితో ముందుకు రావాలని రిక్వెస్ట్ చేస్తున్నాము .

శ్రీ గుమ్మడి నరసయ్య : అధ్యక్షా మనముందు జరుగుతున్న చర్చ భూమికి సంబంధించింది . చాలా సంతోషం . మన రాష్ట్రంలో మొత్తం భూమిలేని వ్యవసాయ కూలీలు 120 లక్షల మంది ఉన్నారు . మన వద్ద వివిధ రకాల మిగులు భూములు 16 లక్షల ఎకరాల వరకు ఉంది . ఇందులో 3 లక్షల 85 వేలు అటవీబంజరు భూములు, 20 లక్షల ఎకరాలు వినోభాబావే సంపాదించిన భూమి . తీరప్రాంతంలో 5 లక్షల ఎకరాలు ఉంది . వివిధ రకాల వివాదాలలో 55 వేల ఎకరాల భూమి పంచడానికి వీలుగా ఉంది . వీటిని భూ సంస్కరణల పేరిట పంచగలిగితే సుమారు 25 లక్షల భూమిలేని నిరుపేద కుటుంబాలకు పంచవచ్చు . ఈ విధంగా చేసినపుడు గ్రామీత దారిద్ర్యాన్ని తొలగించడానికి వీలుపడుతుంది . రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలు ఇంతమంది ఉంటే, ఇంత భూమి ఉన్నప్పుడు ఇప్పటివరకు ఎందుకు పంచలేదు ? క్యాష్టంలో ఇప్పుడు భూ గరిష్ట పరిమితి చట్టం క్రింద అమలుచేస్తున్న భూములు, పంచవలసిన భూములు ఎన్ని వున్నాయి ? అదేవిధంగా కోర్టు లిటిగేషన్‌లో ఉన్న భూములు ఎన్ని ? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? ప్రత్యేకించి పశ్చిమ గోదావరి జిల్లాలో 1/70 యాక్ట్ పరిధి క్రింద వున్న భూములకు సంబంధించి నకిలీ జడ్జిమెంటు కాపీలు వెలుగులోకి వచ్చాయి . అటువంటి వారిపై తీసుకున్న చర్యలు ఏమిటి ? ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా రాలేదా అనేది ప్రభుత్వం చెప్పవలసి ఉంది . ఈ రకంగా భూమి పంచే కార్యక్రమం ద్వారా భూమిలేని పేదలను ఆదుకని వారిని కూడా ఈ దేశానికి తిండిపెట్టే రైతులుగా తీర్చిదిద్దడానికి కేంద్రంలో వున్న బిజెపి గానీ, స్టేట్‌లో వున్న టిడిపి గానీ కలిపికట్టుగా పెద్దవారి దగ్గర వున్న భూములను తీసి భూస్వాములు సాగు చేసుకుంటున్న 5 లక్షల భూమి నిరుపేదలకు పంచి, పట్టాలు ఇచ్చే చర్యలు తీసుకుంటే, భూసంస్కరణలు అనేవాటికి అర్థం వుంటుంది . ఇప్పటివరకు భూమి, భూమి అని భూదాహంతో వున్న పేదల దాహం తీర్చనట్లు అవుతుంది . ఈ పేదల గురించి మాట్లాడే ప్రభుత్వాలు ఒక మంచి కార్యక్రమం నెరవేర్చిన వారవుతారు . ఆ విధంగా చర్యలు తీసుకోడానికి ముందుకు రావాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఉ.11.40

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఈనాడు 304 నిబంధన క్రింద దున్నే వానికే భూమిని పంచాలనే అంశాన్ని చర్చకు తీసుకున్నందుకు చాలా సంతోషం . దున్నే వానికే భూమి కావాలని 50 ఏళ్లనాడే కమ్యూనిస్టు పార్టీ నినాదం యిచ్చింది. దేశంలోను, రాష్ట్రంలోను వున్నటువంటి భూస్వాముల నుండి , లక్షల ఎకరాల మిగులు భూమిని సేకరించి పేదలకు పంచాలని ఆనాడే కమ్యూనిస్టు పార్టీ నినాదం యిచ్చింది. ఆ నేపధ్యంలో భూసంస్కరణలు తెరమీదకు వచ్చాయనే అంశాన్ని గమనంలో వుంచుకోవాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈనాడు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు, బంజరు భూములు వున్నాయి. 1975 సంవత్సరంలో మన రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల మిగులు భూములు వున్నట్లుగా ప్రభుత్వం తేల్చి చెప్పింది. కానీ యిప్పటివరకు ఆరు లక్షల ఎకరాల మిగులు భూములను మాత్రమే పంచారు. మన రాష్ట్రంలో వున్న ఎనిమిది కోట్ల జనాభాలో ఒక కోటి 30 లక్షలమంది కడు పేదలు. అన్నమో రామచంద్రా అని అలమటిస్తూ కూలి, నాలి చేసుకొని జీవించే పేద ప్రజలకు యిప్పటివరకు పంచింది కేవలం ఆరులక్షల ఎకరాల భూమి మాత్రమే. ఎక్కడా పనికి రాని భూమికి, అడవులకు, గుట్టలకు పట్టాలు యిచ్చి చేతులు దులుపుకునే పరిస్థితిలో మన ప్రభుత్వం వుంది. మా సిపిఐ(యం) పార్టీ తరపున నేను ప్రభుత్వానికి ఒక విషయం తెలియజేయదలచుకున్నాను. పది లక్షల ఎకరాల మిగులు భూమి, బంజరు భూమి, ప్రభుత్వ భూములను భూమిలేని పేదలందరికీ పంచడం ద్వారా మాత్రమే ''దున్నే వానికే భూమి'' అనే భావానికి సార్ధకత వుంటుంది. ఆ మేరకు ప్రయత్నం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఈనాడు మూడున్నర లక్షల ఎకరాల దేవాలయ భూములు వున్నాయి. ఈ భూమి పెత్తందార్ల, స్వార్థపరుల చేతుల్లో వుంది. అనేక ప్రాంతాలలో ఆ భూములను సాగుచేస్తున్న పేద కౌలుదార్లు తాము సాగుచేస్తున్న భూములకు రక్షణ కల్పించి, తమను కౌలుదార్లుగా నమోదు చేయవలసిందిగా కోరుతున్నా, ప్రభుత్వం ఆవిధంగా యిచ్చే పరిస్థితిలో లేదు. వారిని ఏవిధంగానైనా సరే తొలగించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈనాడు మూడున్నర లక్షల ఎకరాల దేవాదాయ భూములను సాగుచేస్తున్న కౌలుదార్లకు రక్షణ కల్పించవలసిన అవసరం ఎంతయినా వుంది. పశ్చిమ బెంగాల్‌లో కౌలుదారీ చట్టం తెచ్చి పేద రైతులందరికీ కౌలు రక్షణ కల్పించిన పరిస్థితి వుంది. దేశ వ్యాప్తంగా ఆరు కోట్ల ఎకరాల మిగులు భూమి వున్నట్లుగా ఆనాడు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, పంచింది మాత్రం కేవలం 20 లక్షల ఎకరాలు మాత్రమే. పశ్చిమ బెంగాల్‌లో మాత్రమే 12 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి వారికి చేయూతనివ్వడం జరిగింది. మన రాష్ట్రంలో యింకా 10 లక్షల ఎకరాల మిగులు భూమిని పంచవలసి వుంది. మన రాష్ట్రంలో ప్రధానంగా అటవీ భూములు, పోడు భూములు వున్నాయి. ఏజన్సీ ప్రాంతాలలో, మైదాన ప్రాంతాలలో ఆ భూములను గత 30, 40 సంవత్సరాలుగా సాగుచేస్తున్న పేదలను తొలగించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. చెట్టు, పుట్ట చదను చేసి సాగు చేసిన గిరిజన, గిరిజనేతర రైతులను తొలగించే ప్రయత్నం జరుగుతున్నది. ఖమ్మం జిల్లాలోని ఇల్లెందు తదితర ప్రాంతాలలో వున్న 40,50 వేల ఎకరాల భూమిని గత 30, 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర పేదలను తొలగించే ప్రయత్నం జరుగుతున్నది. వారిని తొలగించరాదు. వారికి హక్కు భుక్తం కల్పించవలసిన బాధ్యత మన ప్రభుత్వానికి వుంది. ఆ విధంగా చేయవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను.

1978లో సుప్రీంకోర్టు ఒక తీర్పు యిచ్చింది. తెల్ల కాగితాల మీద వ్రాసిన దస్తావేజులు చెల్లవు అనేది ఆ తీర్పు సారాంశం . కానీ భూస్వాములు, పెత్తందార్లు ఆ తెల్ల కాగితాల మీద వ్రాసిన దస్తావేజులను ఎరగా చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఈనాడు రాష్ట్రంలో నెలకొని వున్న పరిస్థితుల దృష్ట్యా భూస్వాముల దగ్గర, స్వార్థపరుల దగ్గర వున్నటువంటి మిగులు భూములను ప్రభుత్వం వెలికితీసి పేదలైన గిరిజనులకు, గిరిజనేతరులకు పంచవలసిన అవసరం వుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, జిల్లా కలెక్టర్ల దృష్టికికూడా తీసుకురావడం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని జీలుగుమిల్లి, పోలాయవరం మొదలైన ప్రాంతాలలో గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను పెద్ద పెద్ద భూస్వాములు తప్పుడు పత్రాలతో తమ పరం చేసుకుంటున్నారు. తాతల తండ్రుల నాటి నుండి పేదలు సాగు చేస్తున్న భూములను పెత్తందార్లు, భూస్వాములు

అనుభవిస్తున్నారు. ఆ భూములను బేషరతుగా , చట్టప్రకారం అర్హులైన పేదలకు, గిరిజనులకు యివ్వవలసిందిగా కోరుతున్నాము. అనేక జిల్లాలలో వున్నటువంటి యిటువంటి అవకతవకలను, లొసుగులను వెలికితీసి , ఆయొక్క భూములను పేదలకు పంచడం ద్వారా మాత్రమే పేదలకు జీవనాధారం లభిస్తుంది. 1975 సంవత్సరంలో భూగరిష్ట పరిమితి చ ట్టం వచ్చినప్పుడు గరిష్ట పరిమితి 50 ఎకరాలుగా వుండేది. కానీ ఈనాడు వ్యవసాయ ప్రాజెక్టుల ద్వారా, కాల్వల ద్వారా భూములు యిరిగేట్ అవుతున్నాయి. అందువల్ల ఈనాడు భూగరిష్ట పరిమితిని 20 లేక 25 ఎకరాలు చేయవలసిందిగా కోరుతున్నాను. భూస్వాములు, స్వార్థపరులు, పెత్తందార్లు వందల, వేల ఎకరాల భూమిని ఆక్రమించుకొని వున్నారు. భూగరిష్ట పరిమితిని 25 ఎకరాలుగా చేసి, మిగులు భూమిని పేదలకు పంచే ప్రయత్నం చేయాలి.

భూగరిష్ట పరిమితి చట్టాన్ని ప్రవేశపెట్టినప్పుడు మిగులు భూములకు ఏ ధర వుండేదో, అదే ధరను ప్రస్తుతం లభించే మిగులు భూములకు కూడా యివ్వవలసిందిగా కోరుతున్నాను. తమకు వున్న భూములను దున్నకుండా పట్టణాలకు తరలివెళ్లే వారికి ఎక్కువ రేటు యివ్వడం వల్ల పేదలకు, ప్రజలకు తీరని నష్టం కలుగుతుంది. ఆనాడు మిగులు భూములకు వెల కట్టిన రేటునే ఈనాడు కూడా వెల కట్టి భూమి లేని పేదలకు యిచ్చే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

ల్యాండ్ సీలింగ్ వివాదాలను పరిష్కరించడం కోసం హైకోర్టులో ఒక బెంచ్‌ని ఏర్పాటు చేయడం ద్వారా భూవివాదాలను త్వరగా పరిష్కరించడానికి వీలు కలుగుతుందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాలలోని పోడు భూములకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు వారికి ఎప్పుడు కల వస్తే అప్పుడు, ఎప్పుడు జ్ఞాపకం వస్తే అప్పుడు , గిరిజనులు ఏర్పాటు చేసుకున్న చెరువులు, కుంటలను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారు. వారు కొన్ని గుర్తులుగా చెట్లు, పుట్టలు, చెరువులు ఏర్పాటు చేసుకుంటారు. వాటిని చిహ్నాలుగా భావించి, వాటిని కొనసాగించే ప్రయత్నం చేయాలే తప్ప తొలగించే ప్రయత్నం చేయరాదని తమ ద్వారా కోరుతున్నాను.

ముఖ్యంగా భూమి లేని పేదలందరికీ ప్రభుత్వం పది లక్షల ఎకరాల మిగులు భూములను పంచాలి. మరొక 15 లక్షల ఎకరాల మిగులు భూమి రకరకాల పేర్లతో, పిల్లి పేరుతో, కుక్క పేరుతో వున్నది. అటువంటి భూములను వెలికి తీసినప్పుడే భూ పంపిణీ సాధ్యపడుతుంది. నినాదాలకు మాత్రమే పరిమితం కాకుండా , పేదలకు చిత్తశుద్ధితో ప్రభుత్వం భూపంపిణీ చేయాలని కోరుతున్నాను. అక్రమంగా ఆక్రమించుకున్న గిరిజన భూములను తిరిగి గిరిజనులకు యిప్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని తమ ద్వారా కోరుతున్నాను. తెల్ల కాగితాల మీద వ్రాసిన దస్తావేజులు చెల్లవు అని సుప్రీం కోర్టు తీర్పు యిచ్చినందున, ఆ విధానాన్ని యధాతథంగా అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. ల్యాండ్ సీలింగ్ చట్టానికి సంబంధించిన భూవివాదాలను త్వరితగతిన పరిష్కరించడం కోసం హైకోర్టులో ఒక బెంచ్‌ని ఏర్పాటు చేయాలి. మిగులు భూముల ధర ఆ నాడు ఏదైతే వుందో, అదే ధరను నేడు కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. ఎక్కువ ధర యివ్వడం వల్ల భూస్వాములకు, పెత్తందార్లకు మేలు చేసినట్లు అవుతుంది. సమగ్ర పరిశీలన చేసి, సక్రమంగా భూపంపిణీ చేయవలసిందిగా మా సిపిఐ(యం) పార్టీ తరఫున కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.50

శ్రీ ఆర్. పాపారావు :- అధ్యక్షా, దున్న గలిగే వాడికే భూమిని ఇవ్వాలని అనే అంశం మీద చర్చ జరుగుతున్నది. ఇందాకే రాజయ్యగారు చెప్పినట్లుగా వాస్తవంగా ఈ నినాదం కమ్యూనిస్టు పార్టీలు గతంలో లేవనెత్తినా, తరువాత దానిని కాంగ్రెస్ పార్టీ అమలుచేసింది. ఇప్పుడు పంపిణీ చేయబడిన భూమి మొత్తం అంతా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే , ఇందాక సత్యనారాయణ గౌడ్

చెప్పినట్లుగా, జరిగింది. ఇప్పుడు మిగులు భూమిగా చూపించే భూమి అంతా పనికి రాని బీడు భూములు, చెట్లు, పుట్టలే. వాస్తవానికి ఇందులో వ్యవసాయానికి యోగ్యమైన భూమి చాల తక్కువుగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉన్న అశాంతికి మూల కారణం ఈ భూ సమస్యే. దీనిని ఆధారంగా చేసుకొనే కొన్ని తీవ్రవాద సంస్థలు, ఇంకా కొన్ని రాజకీయ పక్షాలు ఈ సమస్య లేవనెత్తుతున్నందు వల్ల, ఇంకా ఈ సమస్య నల్గుతూనే వస్తున్నది. అయితే భూమి కలిగి ఉన్నవాడు ఏమి అనుభవిస్తున్నాడు? భూమి ఉన్న రైతులు ఇప్పుడు నీరు లేక, పంటలు పెట్టకోడానికి కావలసిన పెట్టుబడి లేక ఒక వైపు ఆత్మహత్యలు చేసుకొంటూ ఉంటే, మరో వైపు ఈ భూమి నుండి ఎటువంటి ఆదాయం రాని పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు కూడ దీనిని తమ రాజకీయ ప్రయోజనాల కొరకు ఈ సమస్యను వాడుకుంటున్నారు. వాస్తవానికి ఈ నాడు ధనస్వాముల గురించి ఎవరూ మాట్లాడటం లేదు. భూస్వాముల గురించి, భూమిని పంపిణీ చేయాలని చెపుతున్నారు. మిగులు భూమిని పంపిణీ చేస్తేనే పేదరికం పోతుందంటున్నారు. నిజంగా పేద వాడి మీద ప్రేమ ఉండి అంటున్నారా, లేక పేద వాడిని ఉద్ధరించడానికి అంటున్నారా, లేదా కేవలం రాజకీయంగా ఓట్లు కొరకు అమలు చేయకుంటున్నారా అనేది ఇక్కడ మనం ఆలోచించాలి. ప్రస్తుతం ఇంకా భూస్వాముల చేతుల్లో ఉన్న భూమి విలువ ఎంత? ఎన్ని కోట్ల రూపాయాల ,నల్లధ నం ఈవేళ బయట ఉంది? వీటన్నింటిని పరిష్కరించాలంటే, భూసమస్య తీరాలి. మిగులు భూమినే కాకుండా, భూస్వాముల చేతుల్లో ఇంకా నిరుపయోగంగా ఉన్న మిగులు భూమిని ప్రభుత్వం కొని, కేవలం ఎస్.సి. లకే కాకుండా, బి.సి. వంటి ఇతర కులాల వారికి, వృత్తి పనులు చేసుకొనే వారికి, గ్రామాల్లో ఇంకా భూములు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలి. అలాగే సేధ్యం చేయనటువంటి బీడు భూములను ప్రభుత్వం కొని పేద వాళ్లకు పంచి ఇవ్వాలి. భూమి ఇవ్వడమే కాకుండా, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను, బావులు త్రవ్వుకోవడానికి ఆర్థిక సహాయం, మోటార్లు కొనుక్కోవడానికి పెట్టుబడుల రూపంలో కూడ ఆర్థిక సహాయం చేసే పథకాన్ని ఈ దున్నగల్గిన వాడికే భుమి పథకంలో చేర్చి , నిజమైన పేద వాళ్లకు లాభం చేకూరే విధంగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని మీరు నిరూపణ చేసుకోవాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు): – అధ్యక్షా, ప్రభుత్వ భూమి గాని, మిగులు భూమి కాని భూమి లేని వారికి ఇవ్వాలని ఈనాడు 304 క్రింద చర్చ జరుగుతున్నది. మన దేశం కాని, మన రాష్ట్రం కాని వ్యవసాయక రాష్ట్రం . అటువంటి దేశంలో ఎంత భూమి ఉన్నా కాని దానిని వ్యవసాయయోగ్యమైన భూమిగా తీర్చిదిద్దినపుడే , ఆ గ్రామం కాని, అక్కడ ఉండే రైతులు కాని బాగుపడే అవకాశాలున్నాయి. కొన్ని ప్రాంతాలు వ్యవసాయకంగా అభివృద్ధి చెందినప్పటికీ, ఇంకా కొన్ని ప్రాంతాలు నీటి వనరులు ఉన్నప్పటికీ, వాటిని ఉపయోగించుకొనే శక్తి లేక, పెట్టుబడి లేక వ్యవసాయయోగ్యమైన భూములుగా మారలేదు. దీనినే ఆధారంగా చేసుకొని ఈనాడు అనేక నినాదాలతో అనేక రాజకీయ పార్టీలు ప్రజల ముందుకు వెళ్లి చెప్పడం జరుగుతున్నది. మిత్రులు చెప్పినట్లుగా, దున్నేవాడిదే భూమి అనే నినాదం కమ్యూనిస్టు పార్టీలు గాని, నక్సలైట్లు కాని తీసుకొని రావడం జరిగింది. ఈనాడు బి.జె.పి. ''దున్నగల్గిన వాడికే భూమి '' అనే కొత్త నినాదాన్ని తీసుకొని వచ్చింది. అంటే మిగులు భూమి గురించి, ఈ సమస్య పరిష్కారం గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీని గురించి గతంలో అనేక కమిటీలు, అనేక సిఫారసులు చేశాయి. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 48 లక్షల ఎకరాల మిగులు భూమిని నిరుపేద కుటుంబాలకు, ఎస్.సి., ఎస్.టి., బి.సి. కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. అయితే ఈ విధంగా పంపిణీ చేయబడిన భూమి అంతా సాగులోకి వచ్చిందా, లేదా, ఆ భూమి వాళ్ల చేతుల్లోనే ఉందా లేక ఇంకా ఎవరికైనా అమ్మివేయడం జరిగిందా లేక ఎవరైనా అక్రమంగా అనుభవిస్తున్నారా అనే విషయాల్ని ఎప్పటికప్పుడు చూడటానికి రెవెన్యూ సదస్సులు పెట్టి, చర్చించి, పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఆలోచించి ముందుకు పోతున్నది. అయినా కాని, జన్మభూమిలోనూ, రెవెన్యూ సదస్సుల్లోనూ మేము పాల్గొంటున్నప్పుడు అనేక మంది లబ్ధిదారులు తమకు పట్టాలిచ్చారు కాని, ఆ భూమి ఎక్కడ ఉందో ఇంతవరకు చూపించలేదని చెప్పడం జరిగింది. రికార్డుల్లో మాత్రం భూమి పంపిణీ చేసినట్లుగా ఉన్నప్పటికీ, వాస్తవానికి ఆ భూమిని నిరుపేదలు అనుభవించలేని పరిస్థితులు అక్కడక్కడ ఉన్నాయి. అంతేకాకుండా, కొన్ని చోట్ల ప్రభుత్వ భూముల్ని నిరుపేదలు

సాగుచేసుకొంటున్నప్పటికీ, మనం పట్టా ఇవ్వనందువల్ల ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు గాని, బ్యాంకుల నుండి తీసుకొనే ఋణాలు కాని ఆ లబ్దిదారుడు పొందలేకపోతున్నాడు. ఇలాంటి లొసుగులు ఏమైనా ఉంటే దయచేసి ప్రభుత్వం వాటిని గుర్తించి తగు చర్య తీసుకొని పట్టా ఇచ్చిన వాడికి భూమిని చూపించడం, పట్టా లేకుండా ప్రభుత్వ భూమిని సాగు చేసుకొని జీవిస్తూ ఉంటే , అటువంటి వ్యక్తికి పట్టా ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతేకాకుండా భూసంస్కరణల చట్టాన్ని అమల్లోకి తెచ్చినపుడు, చాల మంది భూస్వాములు మంచి భూములను తమ బంధువుల పేరిట వ్రాసి, ఇంకా పనికి రాని భూములుంటే వాటిని మిగులు భూములుగా చూపించి ప్రభుత్వానికి స్వాధీనం చేయడం జరిగింది. ఒక కొండనో, ఒక గుట్టనో, ఒక బీడు భూమినో చూపించి, అదే మిగులు భూమి అని చూపించి, మంచి భూముల్ని స్వాధీనం చేయలేదు. అటువంటి బీడు భూములను పొందిన లబ్దిదారులు వాటిని సాగుచేసుకొనే ఆర్థిక పెట్టుబడి, స్థోమతు లేక వాటిని అలాగే బీడు భూములుగా ఉంచేసిన సందర్భాలున్నాయి. అంతేకాకుండా, మిగులు భూమి విషయంలో ఆనాడు అనేక మంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఆ కేసులన్నింటిని విత్‌డ్రా చేసుకొనే విధంగా చర్యలు తీసుకొని, వాటిని కూడ బలహీన వర్గాలకు పంచి పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ నాడు తెలంగాణా ప్రాంతంలో మిగులు భూములను పొందిన వారు, పట్టాలు ఉండి కూడ సేద్యం చేసుకోలేని పరిస్థితులు ఈనాడు లక్షల ఎకరాల్లో ఉన్నాయి. వాటన్నింటిని సాగులోకి తీసుకొని రావలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ఒకవైపు గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగాలాంటి నదులు పారుతున్నప్పటికీ, వ్యవసాయ అనుకూలంగా ఉన్నప్పటికీ కొన్ని గ్రామాల్లో వ్యవసాయం చేసుకోలేకపోతున్నారు. అటువంటి భూముల్ని ఎస్.సి., ఎస్.టి., బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ల ద్వారానూ, ఐటిడిఏల ద్వారానూ కొనుగోలు చేసి వాటిని సిఎంఇపై, డ్వాక్రా గ్రూపుల్లోని లబ్దిదారులకు పంపిణీ చేసినట్లయితే, బీడువారిని మిగులు భూములను వ్యవసాయ భూములుగా చేసినట్లయిత్లే, ఈ రాష్ట్రాన్ని వ్యవసాయపరంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.
మ. 12.00

ఇదే కాకుండా ముఖ్యంగా మన రాష్ట్రం వ్యవసాయంపై ఆధారపడి ఉంది. అదే విధంగా వర్షాల పైన, గ్రౌండ్ వాటర్ పైన ఆధారపడి ఉన్నాం. అయితే సేద్యం చేసే ఆలోచనలో లోపం ఉంది. ఈనాడు ఏదైనా ఒక ఇండస్ట్రీ పెట్టుకుందామనుకున్న వ్యక్తికి ఎలక్ట్రిసిటీ మరియు లోనింగ్ వంటి వాటికి వెసులుబాటు కల్పిస్తున్నాము. ఆ విధంగా ఇండస్ట్రీ పెట్టుకున్న కుటుంబ సభ్యులు ఈనాడు బాగుపడే అవకాశం ఉంది. అలాగే వ్యవసాయానికి కూడా వెసులుబాటు ఇవ్వాల్సివుంది. 'వెలుగు' పథకం కింద, ఇంకా కొన్ని ఎస్‌సి కార్పొరేషను పథకాల కింద ఉన్న సదుపాయాలను ఇచ్చి, ఒక స్కీముగా చేసి 5-6 మందిని ఒక యూనిట్‌గా చేసి, వాళ్లకు కావలసిన బావి, ఎలక్ట్రిసిటీ, ల్యాండ్ డెవలప్‌మెంట్ చేసి ఇస్తే, వారు ఆ భూమిని సాగులోకి తెచ్చి పంట పండించి స్వయం శక్తితో బ్రతికే అవకాశం ఉంది.

ప్రభుత్వం పేదవారికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 'వెలుగు' పథకం, ఎస్‌సి కార్పొరేషను నుంచి, ఐటిడిఏ నుంచి అనేక పథకాలు తీసుకుంటున్నాం. కాని ఇంప్లిమెంటేషనులోని లోపాల వల్ల సక్రమంగా అవి బెనిఫిషరీస్‌కు చేరడం లేదు. వారందరూ బిలో పావర్టీ లైను నుంచి అబవ్ పావర్టీ లైనుకు పోవాలి. అనేకమందికి పట్టా సర్టిఫికెట్సు ఇచ్చాం, మిగులు భూములను పంచాం. అయితే వీటిలో ఎక్కడెక్కడ లోపాలున్నాయో వాటిని సరిచేసుకుని పేదవారిని బిలో పావర్టీ లైను నుంచి అబవ్ పావర్టీ లైనుకు తెచ్చి, వెసులుబాటును కల్పించి, అగ్రికల్చర్ సెక్టారు కూడా ఇండస్ట్రీస్ సెక్టారుగా చేసి, వ్యవసాయరంగంలో యువకులను ప్రోత్సహించాలి. అందుకనే కొన్ని స్కీమ్సును 'వెలుగు' పథకాలలో ఇన్‌క్లూడ్ చేసి, చిన్న చిన్న చెక్‌డ్యామ్సును, పెర్కొలేషను ట్యాంక్సును కట్టుకుని, బావులను తవ్వుకుని, ల్యాండ్ డెవలప్‌మెంటు చేసుకోడానికి ఫైనాన్సింగ్, లోనింగు బ్యాంకుల నించి ఇప్పించి,

యాక్షను ప్లానులో వీటిని ఇన్‌క్లూడ్ చేసి ముందుకు పోయినపుడే బలహీనవర్గాలు, ఎస్‌సి, ఎస్‌టిలు పేదవారు బాగుపడే అవకాశం ఉంటుంది. అప్పుడే మన రాష్ట్రం గాని, జిల్లాలు గాని, గ్రామాలు గాని డెవలప్ అవుతాయి.

ముఖ్యంగా మా ఆదిలాబాదు జిల్లాలో ఉదాహరణ చెబుతాను. 1980వ సంవత్సరానికి ముందు నుంచి 50 వేల ఎకరాల భూమిని అక్కడ గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటూ ముందుకు పోతున్నారు. అయితే అది ఇప్పటి వరకూ రెవెన్యూ భూమో, ఫారెస్టు భూమో తేల్చుకోలేక, పట్టాలు ఇవ్వక, బ్యాంకుల నుంచి లోన్సు లేనందువల్ల, సబ్సిడీలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. 1980కి ముందు నుంచి, అనగా 30-40 సంవత్సరాల ముందు నుంచీ ఆ విధంగా 50 వేల ఎకరాలు సాగు చేసుకుంటున్న వారికి సర్వే చేయించి, ప్రభుత్వ భూమో, రెవెన్యూ భూమో, ఫారెస్టు భూమో అనేది జాయింటు సర్వే చేయిస్తే తేలుతుంది. ఆ భూములన్నీ వారికివ్వాలని ఈ సభాముఖంగా కోరుకుంటున్నాను.

తెలంగాణా జిల్లాలల్లో, కొన్ని ప్రాంతాలలో ఏజెన్సీ ప్రాంతాలున్నాయి. అక్కడున్న ఎస్‌సి, బిసి, ఒసి లకు ఎలాంటి స్కీమ్సు అందడం లేదు. ట్రైబల్, నాన్ ట్రైబల్ చట్టం వల్ల బలహీన వర్గాల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ బలహీనవర్గాల వారు ఉంటే, వారు చేస్తున్న వ్యవసాయ భూములకు పొసెషన్ సర్టిఫికెట్ ఇవ్వాలి. 100 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నప్పటికీ, అక్కడ నివాసం ఉంటున్న ప్పటికీ పొసెషన్ సర్టిఫికెట్ లేనందువల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి పొసెషన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇదే కాకుండా, ఎస్‌సి, ఎస్‌టిలు, బిసిలు ఏజెన్సీ ప్రాం తాలలో ఉన్నారు. వారికి కొనుగోలు పథకాలు విస్తరింపజేయాలని కోరుతున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలో భూములను కొనుగోలు చేసి, భూమి లేని ఏజెన్సీ ప్రాంతాల ఎస్‌సి, ఎస్‌టిలకు ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా ఇచ్చినపుడే వారు ముందుకు పోయే అవకాశం ఉంటుంది.

ఇంకా అనేక సమస్యలు మన ముందున్నాయి. ఇచ్చిన భూమిని కొనడం గాని, అమ్మడం గా చేయకూడదని చట్టం తెచ్చాము. అది ఉన్నప్పటికీ అనేక ప్రాంతాలలో రెవెన్యూ డిపార్టుమెంటువారు కుమ్మక్కై విలువ గల భూములను అవి ప్రభుత్వ భూములైనప్పటికీ రిజిస్ట్రేషను చేసి, అమ్మించి, ప్రోత్సహించి చాలా భూములు అమ్మివేశారు. కాబట్టి చట్టం సరిగా ఇంప్లిమెంటు చేయాలి. రిజిస్ట్రేషను అధికారులుకు స్పష్టంగా గైడ్‌లైన్సు, సూచనలు ఇచ్చి, అటువంటి భూములు రిజిస్ట్రేషను కాకుండా చూడాలి. ఈ విధంగా చేసినపుడు ప్రభుత్వం ఇస్తున్న మిగులు భూములు గాని, ప్రభుత్వ భూములు గాని, ఇతర భూములు గాని సక్రమంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు సాగు చేసుకుని, బిలో పావర్టీ లైను నుంచి అబవ్ పావర్టీ లైనుకు వచ్చే అవకాశం ఉంటుంది. ' నాకు భూమి ఉంది, నేను బ్రతకగలను, పంట పండించగలను, ఈ ఫలసాయంతో పిల్లలను చదివించుకుని ముందుకు పోయి, పావర్టీ లైను నుంచి బయటపడే ప్రయత్నం చేస్తానని' , ఆ రకంగా వారు ఆలోచించే విధానాన్ని మనం తీసుకురావాలని కోరుతున్నాను.

మనం పట్టాలు, భూములు ఇచ్చాము గాని, ఆ వ్యక్తి ఏం చేస్తున్నాడు? వారికి బిలో పావర్టీ లైను నుంచి అబవ్ పావర్టీ లైనుకు పోవడానికి కావలసిన పథకాలు అందించడానికి ఆలస్యం అవుతోంది. కొన్ని చేశాము. ఎలక్ట్రిసిటీ ఇచ్చాం. చెక్ డ్యామ్సు కట్టించాం. కట్టలు పోశాం. వీటన్నింటికీ యాక్షను ప్లాను చేసుకొని ఒక ఉద్యమ రూపంలో ముందుకు పోయినపుడు పేదవాడు పంటలు పండించుకుని అభివృద్ధి చెందుతాడు. మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, రెవెన్యూ మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముందుకు తీసుకుపోతారని నాకు వారి మీద పూర్తి నమ్మకం ఉంది. ఆ విధంగా 'వెలుగు' పథకం, ఎస్‌సి కార్పొరేషను పథకాలు, ఐటిడిఏ పథకాలు, బిసిల పథకాలు వంటివి, చెక్‌డ్యామ్సు గాని, చెరువులు గాని, పెర్కొలేషను

ట్యాంక్సు గాని అన్నింటినీ వినియోగించుకునేలా ఇంప్లిమెంటు చేస్తారని, మిగులు భూములన్నీ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో అనేక సమస్యలున్నాయి. బీడు భూములుగా ఉన్నవాటిలో సేద్యం చేసుకోలేక చాలామంది ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. యువకులకు తగిన సౌకర్యాలు, అవకాశాలు లేనందువల్ల ఇబ్బందులు పడుతున్నారు. వారికి ప్రభుత్వం అండగా ఉండి, భూమి కొనుగోలు చేసి, అలాంటి భూములలో పండ్ల తోటలు గాని, పూల తోటలు గాని, వెజిటబుల్సు గాని పండించి, వారికి జీవనోపాధి కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుడే చదువుకున్న యువకులు ' మేము చదువుకున్నాం, గవర్నమెంటు ఉద్యోగం కావాలి ' అనే భావన వారిలో పోయి, చదువుకుంటే ప్రభుత్వం సహాయం చేస్తుందని, దానితో బ్రతకగలుగుతామని ఆ విధమైన ఆలోచనా విధానంతో ముందుకు పోయే అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈనాడు మిగులు భూమి సమస్య పైన ఈ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. దానికి సంపూర్ణంగా మద్దతు తెలియజేసుకుంటూ, అసైన్‌మెంటు కమిటీలున్నాయి. ఈ కమిటీ లన్నింటినీ చక్కగా అసెంబ్లీ కమిటీలు లాగా స్ట్రెంగ్దెన్ చేసుకుని, జిల్లా స్థాయిలో గాని, నియోజకవర్గ స్థాయిలో గాని ఎమ్మెల్యేలను సభ్యులుగా పెట్టి, జిల్లామంత్రిని ఛైర్మన్‌గా పెట్టి ఎప్పటికప్పుడు ఈ ఎసైన్‌మెంటు కమిటీలు ఎంత మిగులు భూమి ఉందో చూసి, డీడీఆర్‌సి లో చర్చించి, వాటినన్నింటికీ కావలసిన వనరులు సమీకరించుకోడానికి, తీసుకోడానికి అవకాశం ఉంటే ఆ విధంగా ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.
ము . 12 . 10

అనేక విజ్ఞప్తులు వచ్చాయి . 50 సంవత్సరాల క్రితం దున్నేవారికే భూమి కావాలని కమ్యూనిస్ట్ వారు చెప్పారు . ఇప్పుడు బిజెపి వారు దున్నగలిగే వారికి భూమి కావాలని చెబుతున్నారు . సమాజంలో భూమిలేని ప్రజల ఆలోచనావిధానం ఎలా వుందనేది దీనిద్వారా తెలుస్తున్నది . భూమి ఉంటే బ్రతకగలుగుతారు అనే ఆలోచనా విధానం ఉంది . ఈ విధానంతో పేదివారి వోట్లు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నారు . దున్నేవారికి భూమి అనే నినాదంతో ముందుకు పోతూ ఎలక్షన్లలో గెలిచినా భూమి ఇవ్వలేదు . దున్నగలిగిన వాడికే భూమి అనే నినాదంతో పోతే కూడా అదేవిధమైన పరిణామం ఉంటుందని తెలియజేస్తున్నాను . ఇప్పటివరకు ప్రభుత్వం 48 లక్షల ఎకరాలు పేదవారికి పంచిపెట్టడం జరిగింది . ఇంతవరకు ఇచ్చిన వారికి కావలసిన వనరులు సమీకరించుతూ, లబ్ధిదారులను ముందుకు తీసుకునిపోతే బాగుంటుందనే ఆలోచన లేకుండా మిగులుభూములు ఉన్నాయి, పంచిపెట్టండి అని చెబుతున్నారు . ఇందుకు సంబంధించి మారుమూల ప్రాంతాలలో ఇప్పటివరకు పంచినభూములపై శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను . ప్రభుత్వం ఇచ్చిన భూములు పేదలు స్ట్రెంగ్తెన్ చేసుకోడానికి కావలసిన అన్ని సదుపాయాలు, అవకాశాలు కల్పించి స్ట్రెంగ్తెన్ చేసుకుని ముందుకు పోవాలని సభాముఖంగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, ఆదిలాబాద్ జిల్లాలో బార్డరుభూములు, మిగులుభూములు సర్వేచేయించి, 50 వేల ఎకరాలు డిస్‌ప్యూట్స్‌లో ఉన్నదానిని కూడా పరిష్కరించి, ఆ ప్రాంతాలలో ఎస్ సిలకు భూమి కొనుగోలు చేసే బాధ్యత వహించి , గిరిజనులకు ఏ విధంగా ఇస్తున్నార్లో ఎస్‌సిలకు కూడా అనేవిధంగా ఆ భూములు ఇవ్వాలని సభాముఖంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, భూ సంస్కరణలు కానివ్వండి, మిగుల భూములు పంపిణీ విషయాలు కానీ గత ప్రభుత్వాలలో జరిగినంతగా ఇప్పుడు జరగడంలేదు అనేది నిర్వివాదాంశం అనేది మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . ఇప్పుడు అసలు ల్యాండ్ ఎగ్రిగేషన్ సరిగా చేయడంలేదు . నిధులు ఉన్నాయని అంటున్నారు గానీ ల్యాండ్ ఎక్విజిషన్ సరిగా జరగడంలేదు . జరిగినా ఎందుకూ పనికిరాని భూములు పంపిణీ చేస్తున్నారు తప్ప వ్యవసాయయోగ్యంగా వున్న

భూములు పంపిణీ చేయడంలేదనేది వాస్తవం . అంతే కాదు . పనికివచ్చే భూములు, సారవంతమైన భూములు కొనుగోలు చేసే విషయంలో ధరలలో ఉండే తేడాలు కూడా సక్రమంగా బేరీజు వేయడంలేదు . గతంలో కొంత కాలంగా భూసేకరణ, గృహవసతి కేటాయింపులు లేవనేది వాస్తవం . మని కొన్ని సందర్భాలలో లాంఛనంగా ఎలాట్‌చేసి నిధులు వినియోగించని పరిస్థితి ఉంది . 1, 2 సంవత్సరాలు ఎక్కువ బడ్జెటలో కేటాయింపులు చేశాము గాని కొనుగోలు చేయని పరిస్థితి ఉంది . 10 సంవత్సరాల కాలం నుండి చేసిన కేటాయింపులు రు 284 కోట్లు అయితే 75 శాతం మాత్రమే దీనిని ఉపయోగంలోకి తెచ్చాము . బిసిలకు ఇవ్వాల్సిన భూముల విషయంలో మన ప్రభుత్వం ఈరోజు చాలా తేడా చూపిస్తున్నది . కొనుగోలు సరిగా చేయడంలేదు . ఎగ్రిగేషన్ సరిగా చేయడంలేదు . మంజూరుచేసిన నిధులు ఖర్చు కావడంలేదు . ఇంతవరకు పంచిపెట్టిన భూములలో 60 శాతం ఎందుకూ పనికిరాని బంజరుభూములే . అందులో సేద్యం చేసుకోడానికి ఎటువంటి వసతులు లేవు . వీటికి సంబంధించి ప్రభుత్వంవారు మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉంది . అది కల్పించనదే వారు సేద్యం చేయలేరని తెలియజేస్తున్నాను . దాదాపు 10 సంవత్సరాల నుండి ఇండ్లపట్టాలు కూడా చేయలేదు . గత 5 సంవత్సరాల నుండి పట్టణాలలో పొసెషన్ సర్టిఫికెట్ ఇవ్వని పరిస్థితి ఉంది . రెండు సంవత్సరాల క్రితం నాకు తెలిసినంతవరకు ఎలిజిబుల్ ఎంక్రోచెస్‌కు సంబంధించి కొన్ని నామ్స్ పెట్టి కొనుగోలు చేసుకునే సదుపాయం కలిగించారు . దానికి సరైన ప్రచారం ఇవ్వనందువలన ఆ స్కీము 10 శాతం కూడా వినియోగం కాలేదు . దీనిని మళ్లీ పునరుద్ధరించవలసిన అవసరం ఉంది . ఆ విధంగా చేసినపుడు పట్టాలు ఇచ్చే అవకాశం వస్తుంది . పది ఎకరాల లోపు భూమి ఉన్న వారికి ఉచితంగా పట్టాలు ఇవ్వాలి . మరొకమారు మంత్రిగారిని కోరుతున్నాను . టౌన్‌లో 15 కిలోమీటర్ల పరిధిలో ఉండేవారికి ఇండ్లపట్టాలు అగ్రిగేషన్ చేయకూడదు అనే నిబంధన ఉందా అని అడుగుతున్నాను . ఉంటే దీనిని సవరించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె సత్యనారాయణ (సంగారెడ్డి): అధ్యక్షా, దున్నగలిగే వారికి భూమి అనే విషయానికి సంబంధించి ఈ సభలో ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి 304 ద్వారా ఏదయితే చర్చ జరుగుతుందో దానిపై వివిధ రాజకీయపార్టీలు వారి యొక్క పార్టీ లైన్‌ను ముందుకు తెచ్చినా, రాష్ట్రంలో, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రిఫాంస్ కారణంగా చాలా పరిశ్రమలు ఈనాడు మూతపడ్డాయి . దీనిద్వారా రాష్ట్రప్రజలకు ముఖ్యంగా పేదప్రజలకు ఏమి పనిచేసి బ్రతకాలి అంటే ఏ రకమైన ఉద్యోగ అవకాశాలు లేవు . అనేక రకాలుగా నిరుద్యోగులు ఖాళీగా ఉండే పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ఉంది అంటున్నారు . మన రాష్ట్రంలో ఈ పరిస్థితి వచ్చింది . దీనిని అధిగమించడానికి ఈనాడు నిరుద్యోగులకు, నిరుపేదలకు పనిచేసుకునేదానికి పని కల్పించవలసిన అవసరం ఉంది . ఏ రకమైన పనికల్పిస్తాము అంటే నాయొక్కప్రాంతం సంగారెడ్డి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాను . ఆ ప్రాంతం ఆసియాలోనే పెద్ద ఇండస్ట్రియల్ బెల్ట్‌గా చక్కటి పేరుపొందింది . ఈనాడు 75 శాతం పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో అక్కడ ఇండస్ట్రీలు ఎన్ని వున్నా, నూటికి 80 శాతం వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నవారు . వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా ఒకసారి పరిశీలించితే పరిశ్రమలు వచ్చాయి, ఆగిపోయాయి . దానికి అనేక కారణాలు వున్నా యి . కుటుంబానికి ఎకరం, రెండు ఎకరాలు, అర ఎకరం గా వున్న ఆస్థులు . చిన్నప్పుడు తెలంగాణాలో కరువు వచ్చింది . కొంచెం కొంచెం భూములు ఉన్నవారు ఉలవలు, తైదలు ఈ రకమైన ఎండలకు కూడా పండే సామాన్యమైన పంటలు పండించుకుని తైద అంబలి, ఉలవ రొట్టె చేసుకుని తిని బ్రతికిన పరిస్థితి ఈ ప్రాంతానికి ఉంది . అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం తప్పకుండా జీవనాధారం కలిగించవలసి ఉంది .

మ.12.20

ఈ రోజు మనం ఇంకొక వైపు చూసినట్లయితే లక్షలాది ఎకరాల భూమి, అది ప్రభుత్వ భూమి కాని, అటవీ భూమి కాని, లేక మన రాష్ట్రంలో వున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, పని చేయలేక, చేయడానికి ఇష్టపడక, భూములను బీడు పెట్టి హైదరాబాదు

వచ్చి ఎ.సి. రూమ్‌లలో కూర్చోవడం వల్ల కూడా చాలా భూములు ఖాళీగా వున్నాయి. అది ఈ దేశానికి మంచిది కాదు. అటువంటి భూములను పంపిణీ చేయవలసిన అవసరం వుంది. ఎవరైతే పని చేసుకుని బ్రతుకుతారో అటువంటి వారికి పని కల్పించాలి. ఆ భూములను పంచి పనిలేని వారికి పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈనాడు చాలా మంది మాట్లాడుతూ ఈ నినాదం ఎప్పుడో వచ్చింది, మేము ఏదో చేసేసామని అన్నారు. ఇది నిరంతరం జరగవలసిన ప్రక్రియ. ఇటువంటి నినాదాలు అనేకం వచ్చాయి. 'గరీబీ హఠావో' నినాదం వచ్చింది కాని దేశం ఇంకా 'గరీబ్' అయింది. ఎన్నో కోట్ల పేద, హరిజన, గిరిజన, రైతు కుటుంబాలు వున్న ఈ ప్రజాస్వామ్య దేశంలో అటువంటి వారికి పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచించాలి. పనికి వచ్చేది తీసేసుకుని, పనికి రానిదే వుంచేసారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ శాసన సభలో వున్న మా లాంటి శాసన సభ్యులను చైనా వంటి అభివృద్ధి చెందిన దేశాలకు పంపుతున్నారు. మేము వెళ్లమని మా కమ్యూనిస్ట్ సోదరులు బాయ్‌కాట్ చేసారు. మిగతా వారు అక్కడ జరుగుతున్న రిఫార్మ్స్, పరిస్థితులూ చూసారు.

అక్కడ ఒక టీమ్‌గా ఏర్పడి వ్యవసాయం చేస్తున్నారు. ఆ రకమైన పరిస్థితులు మన దగ్గర కూడా తీసుకు రావాలి. బీడు పడి, పనికిరాని భూమలను ప్రభుత్వం బాగు చేసి, వాటిని సామూహిక వ్యవసాయం క్రిందకు తీసుకువచ్చి అభివృద్ధి చేసినట్లయితే ఆర్థికంగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, పేద వారికి చేతికి పని కల్పించిన వారమవుతాము. ఈనాడు వేలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, అనేక కార్యక్రమాలలో ముందుకు వెళుతున్నప్పటికీ, చేసుకొనేందుకు పని లేని పరిస్థితి వున్నపుడు ఇదంతా వృధా అని తెలియజేస్తున్నాను. అటువంటి వారికి పని కల్పించడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యతగా చెప్పక తప్పదు.

నేను శాసన సభ గిరిజన సంక్షేమ కమిటీలో మెంబర్‌గా రాజస్థాన్ వెళ్లడం జరిగింది. అక్కడకు వెళ్లి చూసినపుడు ప్రభుత్వం ప్రజలకు ఉపాధి కల్పించడానికి టూరిజమ్ మీద అనేక కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లుగా తెలుసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో వున్న ప్రజలకు పని కల్పించడానికి ఏ మేరకు అవకాశం వుంటే ఆ మేరకు పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రభుత్వం మన రాష్ట్రంలో వున్న మిగులు భూములను పంపిణీ చేయడం ద్వారా పేద ప్రజలకు, పని లేని ప్రజలకు పని కల్పించవలసిన అవసరం వుంది.

అట్లాగే ఈ రోజు ఈ కార్యక్రమం గురించి కొందరు విమర్శిస్తూ, పత్రికలలో కాని, ఈ హౌజ్‌లో కాని, హేళనగా మాట్లాడడం జరిగింది. ఈ విషయంపై కొందరికి అసలు సీరియస్‌నెస్ లేదు. ఎవరి మటికి వారు వారి వారి పనులలో వున్నారు. ఎందుకంటే ఇది పేద ప్రజలకు సంబంధించింది. భూ పంపిణ□ వల్ల ఎంతమంది పేదవారికి ప్రయోజనం కలుగుతుంది అనేది వారు చూడడం లేదు. వారి దృక్పథం ఎట్లా వుందంటే, ఏదో ఒక సబ్జక్ట్ తీసుకుని, దాని మీద అల్లరి చేద్దామనే కాని, పేద ప్రజల సంక్షేమాన్ని గురించి పట్టించుకోరు. వారు ఈకార్యక్రమాన్ని గురించి తేజా టి.వి.లో చూడరు, పత్రికలలో చూడరు. కాని ఆ విధానం మంచిది కాదు, ఆ విధంగా వారు భావించడం పొరపాటు. అట్లా కాకుండా వారు కూడా సీరియస్‌గా వుండి ఆలోచించాలి. భూమి లేని నిరుపేదలకు భూమిని కల్పించడం మన ప్రధమ కర్తవ్యం. ప్రతి చేతికీ పని కల్పించడం మన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్లేలా ఈ సబ్జక్ట్ మీద యావత్తు శాససన సభ ఒక తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపించాలి. కేంద్రంలో వుండే అప్పటి గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు కేంద్రం నుంచి ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం వుంటుందని చెప్పారు, అట్లాగే మన ప్రియతమ ప్రధాని శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ గారు ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా తీసుకోవాలని ఆలోచిస్తున్న తరుణంలో ఈ రాష్ట్ర శాసన సభలో వున్న అన్ని పక్షాల వారూ, సమగ్రంగా, సంపూర్ణంగా దీనిని ముందుకు తీసుకువెళ్లాలని నేను కోరుతున్నాను.

అట్లాగే ఈ రోజు ఈ కార్యక్రమం గురించి  కొందరు విమర్శిస్తూ, పత్రికలలో కాని, ఈ హౌజ్‌లో కాని, హేళనగా మాట్లాడడం జరిగింది. ఈ విషయంపై కొందరికి అసలు సీరియస్‌నెస్ లేదు. ఎవరి మటికి వారు వారి వారి పనులలో వున్నారు. ఎందుకంటే ఇది పేద ప్రజలకు సంబంధించింది. భూ పంపిణ□ వల్ల ఎంతమంది పేదవారికి ప్రయోజనం కలుగుతుంది అనేది వారు చూడడం లేదు. వారి దృక్పథం ఎట్లా వుందంటే, ఏదో ఒక సబ్జక్ట్ తీసుకుని, దాని మీద అల్లరి చేద్దామనే కాని, పేద ప్రజల సంక్షేమాన్ని గురించి పట్టించుకోరు. వారు ఈకార్యక్రమాన్ని గురించి  తేజా టి.వి.లో చూడరు, పత్రికలలో చూడరు. కాని ఆ విధానం మంచిది కాదు, ఆ విధంగా వారు భావించడం పొరపాటు. అట్లా కాకుండా వారు కూడా సీరియస్‌గా వుండి ఆలోచించాలి. భూమి లేని నిరుపేదలకు భూమిని కల్పించడం మన ప్రథమ కర్తవ్యం. ప్రతి చేతికీ పని కల్పించడం మన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్లేలా  ఈ సబ్జక్ట్ మీద యావత్తు శాసనసన సభ ఒక తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపించాలి. కేంద్రంలో వుండే అప్పటి గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు కేంద్రం నుంచి ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం వుంటుందని చెప్పారు, అట్లాగే మన ప్రియతమ ప్రధాని శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ గారు ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా తీసుకోవాలని ఆలోచిస్తున్న తరుణంలో ఈ రాష్ట్ర శాసన సభలో వున్న అన్ని పక్షాల వారూ, సమగ్రంగా, సంపూర్ణంగా దీనిని ముందుకు తీసుకువెళ్లాలని నేను కోరుతున్నాను.

అట్లాగే ఈ రోజు ఈ కార్యక్రమం గురించి  కొందరు విమర్శిస్తూ, పత్రికలలో కాని, ఈ హౌజ్‌లో కాని, హేళనగా మాట్లాడడం జరిగింది. ఈ విషయంపై కొందరికి అసలు సీరియస్‌నెస్ లేదు. ఎవరి మటికి వారు వారి వారి పనులలో వున్నారు. ఎందుకంటే ఇది పేద ప్రజలకు సంబంధించింది. భూ పంపిణ□ వల్ల ఎంతమంది పేదవారికి ప్రయోజనం కలుగుతుంది అనేది వారు చూడడం లేదు. వారి దృక్పథం ఎట్లా వుందంటే, ఏదో ఒక సబ్జక్ట్ తీసుకుని, దాని మీద అల్లరి చేద్దామనే కాని, పేద ప్రజల సంక్షేమాన్ని గురించి పట్టించుకోరు. వారు ఈకార్యక్రమాన్ని గురించి  తేజా టి.వి.లో చూడరు, పత్రికలలో చూడరు. కాని ఆ విధానం మంచిది కాదు, ఆ విధంగా వారు భావించడం పొరపాటు. అట్లా కాకుండా వారు కూడా సీరియస్‌గా వుండి ఆలోచించాలి. భూమి లేని నిరుపేదలకు భూమిని కల్పించడం మన ప్రథమ కర్తవ్యం. ప్రతి చేతికీ పని కల్పించడం మన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్లేలా  ఈ సబ్జక్ట్ మీద యావత్తు శాసనసన సభ ఒక తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపించాలి. కేంద్రంలో వుండే అప్పటి గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు కేంద్రం నుంచి ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం వుంటుందని చెప్పారు, అట్లాగే మన ప్రియతమ ప్రధాని శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ గారు ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా తీసుకోవాలని ఆలోచిస్తున్న తరుణంలో ఈ రాష్ట్ర శాసన సభలో వున్న అన్ని పక్షాల వారూ, సమగ్రంగా, సంపూర్ణంగా దీనిని ముందుకు తీసుకువెళ్లాలని నేను కోరుతున్నాను.

ఈ భూమి గురించి అనేక వర్గాల వారికి అనేక రకాలైన అపోహలున్నాయి. కమ్యూనిస్ట్ వారు ఇచ్చిన స్లోగన్‌కు, 'దున్నగలిగిన వాడికే భూమి' కార్యక్రమానికీ చాలా తేడా వుంది. ఉన్న వాడి దగ్గర గుంజుకోవడం, జెండాలు పాతడం అనేది వారి పద్ధతి. ఆ విధంగా కాకుండా 'దున్నగలిగిన వాడికే భూమి' కార్యక్రమాన్ని కొత్త రూపంలో తీసుకువచ్చాము. ఇది ఏదో ఒక వర్గం వారికి సంబంధించింది అనుకోవడం చాలా తప్పు. హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారితోపాటు, దున్నుకోగలిగిన ఏ వర్గం వారైనా నిరుపేదలైనట్లయితే, వారికి భూమిని ఇవ్వాలి. ప్రభుత్వం ఈ భూమిని కొనుగోలు చేసి ఇప్పించాలి. అందుకు కేంద్రం కూడా సహకరిస్తుంది. అందుచేత ప్రభుత్వం ఆ రకంగా భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

అంతే కాకుండా, పనిలేని రోజులలో మరొక రకంగా పని కల్పించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. అందులో భాగంగా గీత కార్మికులకు చెట్లు పెంచుకోడానికి అవకాశం కల్పిస్తే దాని ద్వారా వారికి ఉపాధి దొరుకుతుంది, రెవిన్యూ వస్తుంది. అట్లాగే గొర్రెల కాపరులకు కొంచం భూమిని ఇచ్చినట్లయితే వారికి ఆదాయం వస్తుంది, ప్రభుత్వానికీ రెవిన్యూ పెరుగుతుంది. చేపల పెంపకం దార్లకు భూమిని కేటాయించి చెరువులను ఏర్పాటు చేసినట్లయితే వారికీ, ప్రభుత్వానికీ ప్రయోజన కరంగా వుంటుంది. అట్లాగే, మీట్ ఎక్స్‌పోర్ట్, ఫిష్ ఎక్స్‌పోర్ట్, కూరగాయల ఎక్స్‌పోర్ట్, పువ్వుల ఎక్స్‌పోర్ట్ – ఈ విధంగా ఎన్నో రకాల వ్యవసాయాధారిత ఉత్పత్తులను విదేశాలకు పంపించి విదేశీ మారక ద్రవ్యాన్ని పొందే అవకాశం ఈ పథకం ద్వారా వుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాను.

అదే విధంగా చాకలి వారు ధోబి ఘాట్లు లేకుండా అనేక గ్రామాలలో ఇబ్బందులు పడుతున్నారు. అందరికీ తెల్లటి బట్టలు కావాలి కాని వారిని గురించి పట్టించుకునే వారు లేరు. ధోబీ ఘాట్లను ఏర్పాటు చేస్తే, వారికి ఉపాధి దొరుకుతుంది. ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం చేయాలని కోరుతున్నాను. నేను శాసన సభ్యుడ్ని కాగానే నా దృష్టికి ఒక సంఘటన వచ్చింది. 30 సంవత్సరాల క్రితం 80 మంది లబ్దిదారులకు భూమిని ఇచ్చి, సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. అక్కడ భూమి వుంది, వారి దగ్గర సర్టిఫికెట్లు కూడా వున్నాయి. కాని వారికి దున్నుకొనే అవకాశం లేదు, దాని ద్వారా వారికి లాభం వచ్చేది లేదు. మా ఎం.పి. గారిని తీసుకెళ్లి, అక్కడ మీటింగ్ పెట్టి ఎం.ఆర్.ఒ., ఆర్.డి.ఒ. లను పిలిపించి భూమిని ఇప్పించే ప్రయత్నం చేస్తే, అక్కడి పెత్తందార్లు ఆటంకాలు పెడుతున్నారు.

ఆ రకంగా ఆటంకాలు పెట్టే వారి మీద కఠిన చర్యలు తీసుకునే విధంగా ఒక చట్టం తీసుకు రావాలి. ఒకవేళ ఆల్‌రెడీ చట్టం వుంటే, దానిని సమర్ధవంతంగా ఇంప్లిమెంట్ చేయడానికి అధికారులకు తగినన్ని అధికారాలు ఇవ్వాలి. అలాగే, ఏజన్సీ ప్రాంతాలలో కూడా అనేక సంవత్సరాల నుంచి గిరిజనులు, హరిజనులు, బలహీన వర్గాల ప్రజలు అక్కడి భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ, వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. వారు ఎంతో కష్టపడి పని చేస్తున్నారు. అటువంటి వారికి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల వారికి ఏ రకమైన లబ్ది రావడం లేదు. అనేక గ్రామాలలో ఆ రకమైన పరిస్థితి వుంది. అటువంటి వారికి పట్టాలను వెంటనే ఇప్పించాలి.

అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన 'కిసాన్ క్రెడిట్ కార్డ్' ద్వారా అనేక రకాలైన పంటలు వేసుకోవడానికి పూర్తిగా ఆర్థిక సహాయం అందే అవకాశం వుంది. అలాగే పంటలు నష్టపోతే వారికి పంటల బీమా పథకం వర్తింపజేయవచ్చు. ఒక పేద రైతుకు భూమి పట్టా కాని, సర్టిఫికెట్ కాని ఇచ్చే విషయంలో వెనుకకు పోయినపుడు ఎంతో నష్టం జరుగుతుంది. ఈ నష్టం లేకుండా రాష్ట్రంలో వుండే పేద ప్రజలకు పని కల్పించే ఆలోచనతో ప్రభుత్వం సర్టిఫికెట్లను ఇచ్చి ప్రజలను ఆదుకోవలసిన అవసరం వుంది.
మ.12.30

కొన్ని చోట్ల దున్నుకొంటున్నారు కానీ సర్టిఫికెట్ లేదు. కొన్ని చోట్ల సర్టిఫికెట్స్ ఉన్నాయి కానీ భూములు వారి ఆదీనములో లేవు. ఈ కార్యక్రమ విషయమై ప్రభుత్వం సంపూర్ణంగా ఆలోచించాలి. ఎస్.సి. ఎస్.టి. పేద వర్గాల కోసం చేతి వృత్తుల వారిని ఆదుకోడానికి ప్రభుత్వం పథకాలు చేసిందో అవి సక్రమంగా, పేద వర్గాలకు అందుబాటులోకి తేవాలి. ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ నాడు భూములు ఇవ్వడమే కాదు, గ్రామాల్లో, పట్టణాల్లో మేజర్ గ్రామ పంచాయితీల్లో గ్రామ గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేక, చాలమంది పేదవారు బాధ పడుతున్నారు. ఇళ్ల స్థలాల పంపిణీలో అనేక రకాల జాప్యం జరుగుతోంది. అధికారులు అనేక విధాల అడ్డంకులు కల్పిస్తున్నారు. పట్టణ, పల్లె ప్రాంతాల్లో పేద ప్రజలకు, ఇళ్లు లేని నిరుపేదలకు, ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఇళ్లు కట్టుకోడానికి ఎమ్.ఎల్.ఏ. కోటా క్రింద 500 ఇళ్లు, డి.డి.ఆర్.సి.లో 500 ఇళ్లు, జన్మభూమి క్రింద మరో 500 ఇళ్లు మొత్తం 1500 ఇళ్లు ఇస్తే ,

పట్టా సర్టిఫికెట్ లేదని, పొసెషన సర్టిఫికెట్ లేదని అధికారులు విఘాతం కల్గిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగాలంటే ఇళ్ల పట్టాని, సర్టిఫికెట్ని తప్పకుండా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. కార్పోరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకంలో కేంద్రం వాటా ఎంత, రాష్ట్రం వాటా ఎంత, డబ్బు ఎంత అవసరం ఉంటుంది అనే విషయాలు సభ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. దున్నగలిగేవాడికి భూమి అనే కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేస్తే తప్పకుండా రాష్ట్రం దారిద్ర్య దశ నుండి బయట పడడానికి అవకాశం ఉంటుంది. అంతా మంచి జరుగుతుంది. ప్రజలు మంచిగా బ్రతికే అవకాశం ఉంటుంది. ఈనాడు ముఖ్యమంత్రి గారు విజన్ 2020 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ ని సాధించాలంటే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నప్పుడే అధి సాధ్యమౌతుంది. ప్రతి ఒక్కరికి పని దొరకాలి. ప్రతి ఒక్కరికి న్యాయం , లాభం జరగాలి. ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమాలు సక్రమంగా జరగాలంటే ప్రతి జిల్లాలో ఒక స్పెషల్ టీమ్ని, ఒక 'సెల్'ని' ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామంలో ఏ ఏ పనులు చేయాలి, ఏ విధంగా పనిచేస్తే ప్రజలకు లాభం కలుగుతుంది, ఏ విధంగా ప్రజలను అభివృద్ధి చేయవచ్చు, ఏ ఏ భూములు నిరుపేదలకు ఇవ్వాలి లాంటి విషయాలు ఆ సెల్లో చర్చించి చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ఈ విధంగా చేసినట్లైతే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని పదలకు భూమిని అభివృద్ధి చేసి ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, చేతి వృత్తుల వారికి, పేద ప్రజలకు అన్ని విధాల అవకాశం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే రెవెన్యూ మంత్రుల సదస్సులో గట్టిగా మాట్లాడాలి. ఈ సభలో సభ్యులు చేసిన సజషన్స్ని అక్కడ ప్రస్తావించి పేద ప్రజలకు లాభం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య :-అధ్యక్షా, గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు మాట్లాడుతూ, కమ్యూనిస్టులు భూములు లాక్కున్నారని, ప్రజలకు పంచకుండా జండాలు పాతుతున్నారని చెప్పారు. వారికి బహుశా చరిత్ర తెలియదనుకొంటాను. 1949-51వ సంత్సరంలో ఆంధ్ర రాష్ట్రములో కమ్యూనిస్టులు జమిందార్ల చేతుల్లో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చారు. దాదాపు నాలుగు వేల మంది కమ్యూనిస్టు వీరులు నేలకొరిగారని తెలియజేస్తున్నాను. ఆ చరిత్ర బహుశా వీరికి తెలియదనుకొంటాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, 304 నిబంధన క్రింద ఈ చర్చే నేడు సమయం తీసుకొనేట్లు ఉంది. అంతంత సేపు అనుమతిస్తున్నారు.

ఛైర్మన్ :- రాజశేఖరరెడ్డి గారు నిన్న మనం నాలుగు గంటలకు పైగా ఆ అంశంపై చర్చించాము. మీ పార్టీకి చెందిన నాలుగురైదుగురు సభ్యులు అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, నిన్న రైతులకు సంబంధించిన ముఖ్యమైన అంశం చేపట్టాము.

ఛైర్మన్ :- ఇది కూడా ముఖ్యమైన అంశమే.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :-తప్పనిసరైతే టైమ్ తీసుకొనే అవసరం ఉంటుంది. ఊరికే కావాలని సభని నడిపిస్తే ఎట్లా?

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు):- అధ్యక్షా, రూల్ 304 క్రింద ఒక రోజు ''దున్న గలిగే వానికి భూమి'' అనే అంశం క్రింద అలౌ చేసి అనుమతిని ఇచ్చారు. ఆ తరువాత ఇచ్చిన ఎజండాలో '' రాష్ట్రంలో ప్రభుత్వ మిగులు మరియు బంజరు భూములను, సేద్యం చేయగలిగిన పేద ప్రజలకు పంపిణీ చేయుటను'' గూర్చి ప్రస్తావిస్తారు అని మార్చారు. ఎందుకు మార్చారో తెలియడం లేదు. అధ్యక్షా, గతంలో తెలంగాణాలోనైతే నేమి, నార్త్ సర్కార్ జిల్లాల్లో అయితేనేమి, దేశంలో స్వాతంత్ర్యం రాక

ముందైతేనేమి వచ్చిన తరువాతనైతేనేమి, జాగీర్దార్లని, ఇనామ్‌దార్లని, దేష్‌ముఖ్‌లని, దేష్‌పాండేలని, పాటిల్ అని వేలాది, లక్షలాది ఎకరాలు వీరి ఆధీనములో ఉండేవి. ముఖ్యంగా తెలంగాణాలో అతి పెద్ద ఎస్టేట్స్ ఉండేవి. గద్వాల ఎస్టేట్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ఎస్టేట్. 817 స్క్వేర్ మైళ్లు ఉండేది. అదే రకంగా వనపర్తి ఎస్టేట్ 605 స్క్వేర్ మైళ్లు ఉన్న ఎస్టేట్. అమరచింత ఎస్టేట్ చాలా వందల మైళ్లు ఉండేది. ఇవన్నీ ఒకరి అధీనములోనే ఉన్నటువంటివి. జమిందార్లు, జాగీర్దార్లలో మార్పులు తీసుకురావడానికి..... మేము మా చిన్న తనంలో అనుకునే వారం , వరంగల్‌లో ఒక భూస్వామికి ఉన్న భూమిలో నుండి దాదాపు అరగంట సేపు రైలుప్రయాణం చేస్తుందని అనుకొనే వారం.
మ12.40

చాలా పెద్ద ఎక్స్‌టెంట్‌లో కొంతమంది భూస్వాముల వద్ద పొలాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో అందరికీ కూడా భూములు దక్కాలన్న ఉద్దేశ్యంతో మనం చాలా చట్టాలను తీసుకురావడం జరిగింది. 1947 వ సంవత్సరం నుంచి చట్టాలు మనం చేసుకుంటూ పోతున్నాము. ముఖ్యంగా మన రాష్ట్రంలో జమీందారీ అబాలిషన్ యాక్ట్ , ల్యాండ్ సీలింగ్ యాక్ట్ వీటన్నింటినీ అమలు చేశాము. ఇది చాలా ఓల్డ్ కాన్సెప్ట్. ఈ నాడు దున్నేవాడిదే భూమి అని అంటున్నాము. ఎక్సెస్ భూమి ఉన్న వారి వద్ద భూమిని తీసుకుని పేద వారికి పంచాలన్నది భారత దేశ చరిత్రలో ఈ నాటి విషయం కాదు. 'జమీందారీ పద్ధతి', లేకపోతే ' రైతువారీ పద్ధతి ' అని దాదాపు శతాబ్దాలుగా అంటున్నదే. శతాబ్దాలుగా మన దేశంలో రైతాంగానికి భూమి మీద హక్కు ఉండేది కాదు. నాడు బ్రిటిష్ వారు తమ ఆదాయాన్ని పెంచుకొనేందుకు కాలక్రమేణా కొన్ని చట్టాలు తెచ్చారు. ఆ విధంగా సర్ థామస్ మన్రో మన రైతులకు భూమిపై హక్కులను కల్పించడం జరిగింది. అందువల్ల మనం ఆయనను గుర్తు పెట్టుకోక తప్పదనీ తెలియజేస్తున్నాను. రైతాంగానికి అవసరమైన హక్కులు కల్పించడానికి ఆయన చేసిన సేవలను మనం ఎవరం మరువలేనివి. మా రాయలసీమలో ఇప్పటికి కూడా రైతులు తమ తమ పిల్లలకు మన్రో గారి పేరు పెట్టుకునే పరిస్థితి ఉందని కూడా తెలియజేస్తున్నాను.

నిజానికి నేను ఎవరినీ కించపరచడం లేదు. ఇది కాలం చెల్లిన స్లోగన్. ముఖ్యంగా వ్యవసాయం చేస్తూ రైతు బ్రతుకుతున్నాడనే పరిస్థితి ఈ రోజు లేదు. ఈ రోజు ' వ్యవసాయం చేస్తూ రైతు చస్తున్నా ' డనే పరిస్థితి ఉంది. పేదలకు పొలాలను పంచినా, ఇచ్చినా కూడా అది అతనిని దారిద్ర్యంలోకి మరింతగా తీసుకుని పోయేవీ, అతనిని దరిద్ర నారాయణునిగా చేసే పరిస్థితులే తప్ప బాగుపరచే పరిస్థితులు కావని గుర్తు చేస్తున్నాను. నేడు పది ఎకరాలకు పైబడి పొలం ఉన్న రైతులందరూ కూడా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అతను అర్ధాకలితో బ్రతుకును ఈడుస్తున్నాడు. మనం ఈ రోజు పేదవానికి పొలం ఇచ్చి నువ్వు వ్యవసాయం చేసుకుని బ్రతకమని చెబుతున్నట్లు లేదు. ఈనాడు పేదవానికి భూమిని ఇచ్చి వ్యవసాయదారునిగా అతనిని అప్పుల ఊబిలో ఇరుక్కుపొమ్మని, మేము ఏ విధంగా సర్వనాశనం అయ్యామో అలాగే భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఉన్నటువంటి పరిస్థితిలోకి నీవూ దిగజారమని చెప్పడం తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

ఈ ల్యాండు సీలింగు యాక్ట్ ప్రకారం నేను ఒక విషయం అడుగుతున్నాను. దేశ వ్యాప్తంగా ఈనాడు మనం ' దున్నేవాడిదే భూమి' అనే ఒక స్లోగన్‌ను పేపర్లలో చూస్తున్నాము. దున్నే వాడికి భూమి ఇవ్వాలని అంటున్నాం . నిజమే, అదీ మిగులు భూమిని ఇవ్వాలని అంటున్నాం. ఇక్కడ ఉన్న దానిని కొంత మార్పు చేసి నేను చదువుతాను వినండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :– అధ్యక్షా, నేను ఒక విషయం చెబుతాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి :– ఇంద్రసేనా రెడ్డి గారూ నన్ను మాట్లాడనీయండి . తర్వాత మీరు మాట్లాడండి. మీరు హైదరాబాదు వాళ్లు. మీరు సేద్యగాళ్లు అవునోకాదో, మీరు సేద్యం చేస్తున్నారో లేదో నాకు తెలియదు. ముందు నన్ను మాట్లాడనీయండి. తర్వాత మీరు మాట్లాడండి.

ఛైర్మన్ :– ఆయన ఒప్పుకోవడం లేదు. మీరు తర్వాత చెప్పండి.

శ్రీ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. మనం ఇప్పుడు చూడవలసింది వ్యవసాయ రంగాన్ని ఏ విధంగా బాగు పరచాలి, దానికి ఏమి చేయాలన్న విషయం . ముఖ్యంగా జమీందారీ వ్యవస్థను రద్దు చేయడానికి .....

శ్రీ కోట శ్రీనివాసరావు (విజయవాడ–తూర్పు ):– అధ్యక్షా, వారు ....

శ్రీ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, వారు కూడా వ్యవసాయంతో సంబంధం లేని వారు. వారిది సినిమా ఫీల్డ్ .

(అంతరాయం )

నేను మొత్తం దేశానికి సంబంధించిన విషయమై చెబుతున్నాను. గ్రామీణుల గురించి చెబుతున్నాను. ఇది అత్యంత ప్రాముఖ్యత గల అంశం. వాస్తవంగా రాయలసీమలో , ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామీణ ప్రజానీకం సంవత్సరానికి 365 రోజులు ఉంటే అందులో రైతులకు 120 రోజులు మాత్రమే పని దొరుకుతున్నది. మిగిలిన 240 రోజులూ దాదాపుగా వారికి పని దొరకక ఇంటి వద్దనే ఉంటున్నారు. లేకపోతే మైగ్రేట్ అయి వెళుతున్నారు. మనం వారికి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలి తప్ప ఏదో పొలం ఇచ్చామనడం కాదు. మిగులు భూమిని ఇస్తున్నారు. నిజమే . అది మిగులు భూమి అంటే మిగులు భూమే. వాస్తవంగా నేను ఒక విషయం చెబుతాను వినండి.

మా గ్రామంలో ప్రొద్దున్నే ఒక గంపనిండా పళ్లు నింపుకుని అమ్ముకునేందుకు వ్యక్తులు వస్తారు. ఐతే కొనుక్కోడానికి వచ్చిన వారు ఏరి ఏరి పళ్లను కొనడం జరుగుతుంది. పళ్లను అమ్మేందుకు వచ్చిన వారు సాయంత్రం అయ్యేసరికి తాము అమ్మడం పూర్తి చేసుకుంటారు. అప్పుడు వారి గంపలో కొన్ని పళ్లు మిగిలిపోతాయి. ఆ మిగులు పళ్లు పుచ్చినవి, పురుగులు పట్టినవి, మెత్తబడి పోయినవి, పనికి రానివి ఉంటాయి. అలాగే ప్రభుత్వం ఇచ్చే మిగులు భూములు కూడా సేద్యానికి పనికిరానివే తప్ప, సేద్య యోగ్యమైనవి కాదని తెలియజేస్తున్నాను.

ల్యాండ్ సీలింగ్ యాక్ట్ వల్ల మొత్తం ఫ్రాగ్మెంట్ ఐపోయాయి. ఈనాడు మనం లెక్కలు చూసినట్లైతే ఒక ఎకరా కంటే తక్కువ ఉన్నటువంటి ల్యాండ్ హోల్డింగ్స్ ఉన్నాయి. అవి దాదాపు 50 శాతం పైన ఈ దేశంలో ఉన్నాయని తెలియజేస్తున్నాను. అలాగే 2 ఎకరాలకు పైబడిన , 5 ఎకరాలకు లోపు భూములు చూసినట్లైతే దాదాపు 20 శాతం హోల్డింగ్స్ ఉన్నాయని తెలియజేస్తున్నాను.

మ.12.50

అసలు ల్యాండ్ హోల్డింగ్సులో ఎవరికి గిట్టుబాటు కావడం లేదు. ఈ రోజు భారీ పరిశ్రమలు పట్టణాలలో క్లోజ్ అయిపోయినాయి, అర్బన్ ఏరియాస్‌లో ఉన్నాయి. ఈ యొక్క ప్రపంచ గ్లోబలైజేషన్ లేకపోతే ప్రపంచ వాణిజ్య సంస్థవల్ల కాని ప్రాచీన కాలం నుంచి ఉన్న కాటేజి ఇండస్ట్రీస్, విలేజి ఇండస్ట్రీస్ ఈ రోజు సర్వనాశనం అయిపోయినాయి. దానివల్ల ఉపాధి

పోయింది, ఉపాధి పోవడంవల్ల గ్రామాల్లోనేకాదు అర్బన్ ఏరియాస్‌లో కూడా అన్‌ఎంప్లాయిమెంటు, అండర్ ఎంప్లాయిమెంటు అన్నది తీవ్రస్థాయిలో ఉన్నదని చెప్పి తెలియచేస్తున్నాను. ఈ ఎంప్లాయిమెంటు కల్గించే దానికోసం మనం ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలి. ఇండస్ట్రీస్ రివైవ్ చేయాలి. ఉపాధి కల్పించే మార్గాలు అన్వేషించాలి. అందరికి తినేందుకు తిండిఉండేటట్లుగా బట్టకట్టే విధంగా దారిద్ర్య నిర్మూలన చేయాలి. దానికి ప్రయత్నం చేయండి కాని ఏదో ఒక ఎకరం, రెండు ఎకరాలు దున్నేదానికి వీలుకాందీ దున్నలేని వానికి, గిట్టుబాటు రానివారికి, గిట్టుబాటు కాని సేద్యం మనం ఇస్తే కూడా వారికి పొలం ఇవ్వడం కాదు ప్రస్తుత పరిస్థితులలో వానికి మందు సీసా ఇచ్చి నీవు త్రాగి చావు అని చెప్పడం తప్ప ఇంకా ఏమి కాదని చెప్పి నేను తెలియచేస్తున్నాను. ముఖ్యంగా దీంట్లో మనం గమనించవలసింది వ్యవసాయం మీద లేకపోతే గ్రామాల మీద ఒత్తిడి ఎక్కువ అవుతుంది. ఒక వైపున పాపులేషన్ పెరుగుతావున్నది. ఇంకొక వైపున పొలం అయితే ఎక్స్‌ప్యాండ్ అయ్యేదానికి వీలులేదు. ఉన్న పొలంలోనే మనం ఎక్కువగా పండించవలసిన అవసరం ఉన్నది కాని పొలం మాత్రం లిమిటెడ్ రిసోర్సెస్ అని చెప్పి తెలియచేస్తున్నాను. పట్టణాలలో ఉన్న జనాభా కూడా గ్రామాల మీద ఆధారపడే స్థాయికి రావడంవల్ల తీవ్రస్థాయికి చేరుకున్నాయని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. దానిని సవరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎబౌవ్ పావర్టీ లైన్, బిలో పావర్టీ లైన్ చెప్పి చాలామంది తెలియచేస్తున్నారు, దీంట్లో కూడా న్యాయం లేదని చెప్పి నేను తెలియచేస్తున్నాను. దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖ పైన ఉన్న వాళ్లు ఎంతమంది ఉన్నారు, దారిద్ర్యరేఖకు క్రింద ఉన్న వాళ్లు ఎంతమంది ఉన్నారని చెప్పి లెక్కతీస్తున్నాము. పంజాబ్‌లో ఒకే దారిద్ర్య రేఖ, మహారాష్ట్రలో ఒకే దారిద్ర్య రేఖ అదే కాకుండా బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలలో ఒకే దారిద్ర్య రేఖ వుంది. పూర్తిగా దారిద్ర్యంలో కొట్టిమిట్టాడుతూ, కరువుకాటకాలకు గురి అయ్యే అత్యంత దారుణమైనటువంటి ప్రాంతాలు ఉన్నాయి. ఒక దారిద్ర్య రేఖ పెట్టి ఎబౌవ్ పావర్టీ లైన్, బిలో పావర్టీలైన్ మనం చూస్తున్నాము. ఈ రాష్ట్రంలో ల్యాండ్‌లెస్ పూర్ ఎంతమంది ఉన్నారు, పొలం లేకుండా ఉపాధి కోల్పోయినటువంటి వాళ్లు గతంలో 20 లక్షల మంది ఉంటే ఈ రోజు విలేజి ఇండస్ట్రీస్ డిస్ట్రాయికావడంవల్ల, ప్రాగ్‌మెంటేషన్‌వల్ల 10 సంవత్సరాల క్రిందట ఒక కుటుంబం ఉంటే ఈరోజు 4 కుటుంబాలుగా మారిపోవడంవల్ల ఉన్న పొలాన్ని సమానంగా పంచుకోవడం వల్ల ఈ దారిద్ర్యం ఇంకా తీవ్రంగా అవుతావుంది. ల్యాండ్‌లెస్ వారి సంఖ్య ఈ 10 సంవత్సరాలలో 150 లక్షలకు చేరుకున్నది.

బాగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కాని తెలంగాణా ప్రాంతంలో కాని అసలు పనులు దొరకకుండా మైగ్రేట్ అయ్యే కుటుంబాలు ఉన్నటువంటి ప్రాంతాలు ఉన్నాయి. కాని ఒక్క దారిద్ర్యరేఖతోనే మనం లెక్కలు చూడాల్సిన పనిలేదు. దారిద్ర్య రేఖతోబాటుగా ఇంకొక రేఖ కూడా గీయాల్సి వుంది, అదే పరమదారిద్ర్యరేఖ. ఒక రేఖ గీసి దాని క్రింద కూడా ఎంతమంది ఉన్నారో చూడవలసిన అవసరం వుందని చెప్పి నేను తెలియచేస్తున్నాను.

మ.1.00

గతంలో ఎప్పుడో ఈ స్లోగన్స్ ఇచ్చారు. సాధారణంగా పొలిటికల్ పార్టీస్ ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలసీస్ చేస్తూ ఉంటాయి. కొన్ని రాజకీయలబ్ది కోసం స్లోగన్స్ ఇస్తూ ఉంటాయి, కాని అవి పాలసీస్ రూపంలో రావు. ఏదైనా పకడ్బందీగా పాలసీచేసి మనం ప్రజల మన్ననలను పొందాలి. లేకపోతే పకడ్బందీగా స్లోగన్స్ ఇచ్చినా ఏదో ఒకవిధంగా రాజకీయంగా ముందుకుపోవాలి. ఈ సందర్భంగా ఒక ఉదాహరణ చెప్పదలచాను. మనం అప్పు తీసుకుని 3 సంవత్సరాలు దాటిపోతే మనం వ్రాసి ఇచ్చిన ప్రామిసరి నోట్ చెల్లుబాటు కాదని పల్లెల్లో అనుకుంటూంటారు. కనుక 3 సంవత్సరాల లోపే కొద్దోగొప్పో ఎమౌంట్ కట్టించుకుని చెల్లువేస్తూ ఉంటారు. ఆ నోట్‌కు లైఫ్ పోకుండా ఉండేందుకు కొద్దోగొప్పో ఎమౌంట్ తీసుకుని చెల్లువేస్తూ ఉంటారు. అదేపద్ధతిలో మరల ఒక స్లోగన్ ఇచ్చి ఇక్కడ మరొకసారి చర్చ చేసుకుంటున్నాము తప్ప దీనివల్ల ప్రయోజనంలేదు. పేదలకు ఉపాధి కల్పించాలి. పరమ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారి ఆకలి తీర్చాలి. ఉపాధి కల్పిస్తే అన్‌ఎంప్లాయ్‌మెంట్ సమస్య తీరిపోతుంది, గ్రామీణ వ్యవస్థ బాగుపడుతుంది. ఈ అవకాశం ఇచ్చిన మీకు నా కృత జ్ఞతలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను. జై జవాన్, జై కిసాన్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు ఈమధ్యన ఒక క్రొత్త పుస్తకం వ్రాశారు.

CHAIRMAN: Don't go into controversy, don't name anyone.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఆయన కాంట్రవర్సీలేని విషయం ఏమైనా మాట్లాడారా? వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు, మేము మాట్లాడినదానికి వ్యతిరేకంగా మాట్లాడారు. వారు ఇస్యూగురించి మాట్లాడలేదు. ఆయన హైదరాబాద్‌లో లేకపోతే ఎక్కడ ఉన్నారు. స్లోగన్స్ తీసుకువస్తున్నారన్నారు, పాత స్లోగన్స్ అన్నారు. గ్లోబలైజేషన్‌వల్ల ఉపాధిపోయిందన్నారు. ముఖ్యమంత్రిగారిని అదే చెప్పమనండి. వారి పాలసీ అదే అయితే అదే చెప్పమనండి. పనికిరాని భూములు మాత్రమే పేదలకు ఇస్తున్నారన్నారు. అటువంటి భూములనే ఇచ్చామని ప్రభుత్వాన్ని చెప్పమనండి. గత 50 సంవత్సరాలనుండి ఇప్పటివరకు దున్నుకునేవారు అట్లానే ఉన్నారన్నారు. పనికిరాకపోతే వారు భూములు ఎట్లా తీసుకుంటారు? దీనికి సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్‌వారు కమిటీలు వేశారు. ఏ భూముల్లో ఏవి పండుతాయో రిపోర్ట్స్ ఇచ్చారు. కొన్ని రకాల తోటలు వేసుకోవచ్చుని, పంటలు పండించుకోవచ్చుని అన్నారు. అటువంటివారిని పేదలకు పంచారు. బుక్స్ వ్రాసినవారికి ఈ విషయాలు కూడా తెలియకపోతే ఎట్లా? వారియొక్క పార్టీ లైన్ ఏమైనా ఉంటే చెప్పమనండి. వారు వ్యతిరేకించేట్లయితే అక్కడ మాట్లాడమనండి. వారు ఇక్కడ ఏమి మాట్లాడారు? ఇస్యూ ఏమైనా మాట్లాడారా? ఇంద్రసేనారెడ్డిగారికి భూమి తెలియదు, వ్యవసాయం తెలియదు, నాగలి అంటే ఏమిటో తెలియదంటున్నారు. ఎన్ని తాళ్లు, పగ్గాలు ఉంటాయో ఆ వివరాలతో సహా చూపిస్తాము, రమ్మనండి. వారికి తెలియకపోతే తెలియనట్లుండాలి. అవకాశం వచ్చిందని మాట్లాడితే సరిపోతుందా? రాజశేఖరరెడ్డిగారిపై నాకు వ్యక్తిగతంగా మంచి అభిప్రాయం ఉన్నది, వ్యక్తిగతంగా నాకు వారిపై వ్యతిరేకత లేదు, వారిపై మంచి గౌరవం ఉన్నది. వారు బుక్స్ వ్రాశారు. దానిగురించి మేము బాగా అనుకున్నాము. ఈరోజు వారు మాట్లాడిన పద్ధతి చూస్తే చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ఆ రకంగా కాకుండా సబ్జక్ట్ మీద మాట్లాడమనండి. పనికిరాని భూములు మాత్రమే ఇస్తున్నారని చెప్పటం జరిగింది. ఈ ప్రపంచంలో పనికిరాని భూమంటూ ఏదీ లేదు. ప్రతి భూమి పనికివచ్చే భూమే. ఎడారుల్లో ఈనాడు ఇజ్రాయెల్‌వారు పంటలు పండిస్తున్నారు. ఆ టెక్నాలజీని మీ గవర్నమెంట్ తీసుకువచ్చింది. మీరు ఈ విషయాన్ని ఎట్లా కాదంటారు? వారు చెప్పినవన్నీ విత్‌డ్రా చేసుకున్న తరువాత మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి: నేను చెప్పింది ఏమంటే ప్రపంచంలో ఉన్న పరిస్థితులదృష్ట్యా రైతు పరిస్థితి అధ్వాన్నంగా మారిపోతోందన్నాను. ఇది ఒక్క ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు, దేశవ్యాప్తంగా రైతాంగాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. దానిని చక్కదిద్దమని అడిగాను.

(అంతరాయం)

ల్యాండ్ ఎక్విజిషన్ జరిగితే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్యూస్‌పైన ల్యాండ్ ఎక్విజిషన్ జరిగితే డబ్బు కట్టటానికి ఈనాడు ప్రభుత్వంవద్ద మినిమమ్ సోర్సెస్ ఉన్నాయి. కలెక్టర్ ఆఫీసు దానిని జప్తుచేసే పరిస్థితి ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఆ ఇస్యూ వేరు, ఈ ఇస్యూ వేరు.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి: ల్యాండ్ పర్చేజెస్‌కు సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్‌వారు ఫండ్స్ అందచేసే విషయంలో క్లియర్ షేర్ రాష్ట్రానికి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: సెంట్రల్ గవర్నమెంట్ షేర్ సక్రమంగానే ఇస్తున్నది. మీకు ఆ విషయం కూడా తెలియకపోతే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి: వ్యవసాయానికి విలువ వచ్చిన తరువాత, వ్యవసాయం మీద మనం కూడా బ్రతకవచ్చనే కాన్ఫిడెన్స్ క్రియేట్ చేసిన తరువాత వీటిగురించి ఆలోచన చేయమని చెప్పాను తప్ప మరొకటి కాదు.

CHAIRMAN: He has given his personal opinion. It has nothing to do with our party or any party.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ సర్, దున్నేవాడికే భూమి అనేదాంట్లో ఎవరికీ అభ్యంతరంలేదు. ఇక్కడి తగాదా చూస్తుంటే ఒక చిన్న కథ నాకు గుర్తుకువస్తున్నది. ''ఇద్దరు అతిథులు ఒక ఇంటికి భోజనానికి వెళ్లారు. వారికి భోజనం పెట్టాల్సి వస్తుందని భార్యాభర్తలు ఇద్దరు కొట్టుకున్నారు. ఆ భార్యాభర్తల తగాదా విడిపించలేక ఆ ఇద్దరు అతిథులు భోజనం చేయకుండానే వెళ్లిపోయారు.'' ఆవిధంగానే మేము కూడా ఈ సభనుండి బయటకు వెళ్లాల్సి రావచ్చు.

శ్రీ కోట శ్రీనివాసరావు: ఇంతకుముందు వారి పార్టీకే చెందిన గౌరవసభ్యులు జనార్దన్‌గారు ఈ పథకం చాలా మంచి పథకమని, పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ గౌరవసభ్యులేమో ఇది మంచిది కాదని, ఎండ్రిన్ త్రాగించినట్లు అవుతుందని చెబుతున్నారు. దీంట్లో ఏమైనా అర్థం ఉందా? ఆయనకు ఏమైనా ఎండ్రిన్ ఫ్యాక్టరీ ఉందేమో నాకు తెలియదు. వారి పార్టీ సిద్ధాంతం ఏమిటో, వారి పార్టీ నాయకత్వం ఏమి చెప్పిందో ఆలోచించుకోవాలి. హైదరాబాద్‌లో ఉంటున్నవారికి వ్యవసాయంగురించి ఏమి తెలుస్తుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ఎక్కడనుండి వచ్చారు? రాష్ట్రాన్ని ఎలా పరిపాలించగలుగుతున్నారు? వారెంతో బ్రహ్మాండంగా రాష్ట్రాన్ని పరిపాలించగలుగుతున్నారు. వ్యవసాయంగురించి తెలియాలంటే హైదరాబాదులో ఉన్నారా, కంకిపాడులో ఉన్నారా అనేది కాదండీ. వారు పుస్తకం కూడా వ్రాశారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలి. వారు సీనియర్ మెంబర్స్. ఈ విషయాన్ని తెలుసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, దున్నేవాడికే భూమి, భూమిలేనివాడికి భూమి ఇవ్వాలనే ఆలోచన స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారిది. ఈ దేశంలో మొట్టమొదటిసారిగా పేదలకు భూమి పంపిణీ చేసింది స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారే. అందులో భాగంగా ఈ రాష్ట్రంలో 43,43,659 ఎకరాలు పంచారని తమరిద్వారా తెలియచేస్తున్నాను. రెండవ విషయమేమంటే గౌరవ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ప్రభుత్వ మిగులు భూమి 32,629 ఎకరాలు మాత్రమే ఉందని అన్నారు. గరిష్ఠ పరిమితి మిగులు భూమి 17,000 ఉందన్నారు. మొత్తం కలిపి రమారమి 50,000 ఎకరాల కంటే ఎక్కువ లేదు. 50,000 ఎకరాలు పంచి ఎంతమందికి భూమి ఇవ్వగలమో చెప్పండి. ఈ భూమినైనా ఎప్పటిలోగా పంచుతారు? ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుంటారా? ఈ రాష్ట్రంలో లక్షలాదిమంది హరిజనులు, గిరిజనులు, పేదలు ఉన్నారు. ఒక్క సెంటు భూమి లేనివారు అన్ని వర్గాలవారిలో ఉన్నారు. వారందరికీ భూమి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈనాడు బి.జె.పి. వారు 304 ఇచ్చారు. కేంద్రంలో బి.జె.పి.వారు అధికారంలో ఉన్నారు, రాష్ట్రంలో వారికి మద్ధతునిచ్చే ప్రభుత్వం ఉన్నది. మీరేదైనా మంచి పని చేస్తే మేము ఖచ్చితంగా మద్ధతిస్తాము. వెయ్యి కోట్లు లేక అయిదు వందల కోట్ల రూపాయలైనా ఈ ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ క్రింద కేటాయించి భూమిలేని నిరుపేదలకు భూమి ఇవ్వటానికి ఏదైనా చట్టం తీసుకువస్తారా అని సభాముఖంగా అడుగుతున్నాను. దయచేసి గౌరవ మంత్రిగారు ఆలోచించాలి, ఎన్.డి.ఎ. ప్రభుత్వంతో కలిసి ఆలోచించాలి, ఇంద్రసేనారెడ్డిగారితో కలిసి ఆలోచన చేస్తే చాలా మంచిది. దున్నేవాడికి భూమి మాత్రమే కాదు గుడిసెలు వేసుకుని నివసించటానికి పేదలకు ఇండ్ల స్థలాలు కూడా ఇవ్వాలి. హైదరాబాదువంటి పట్టణాల్లో భూగరిష్ఠ పరిమితి ఉన్నది. ప్రభుత్వపరంగా ఇండ్లస్థలాలు లేనివారికి ఇండ్లస్థలాలు ఇస్తారా? స్లమ్స్ ఒక్కసారి చూడండి. అటువంటి ప్రదేశాల్లో నివాసం ఉండేవారికి ఇండ్లస్థలాలు ఇవ్వటానికి ఏదైనా చట్టం తీసుకువస్తారా? అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద తీసుకువస్తారా? బి.జె.పి.వారు కేంద్రంనుండి డబ్బులు ఇప్పిస్తే బాగుంటుంది. నేను పేదల తరుపున అడుగుతున్నాను. రాష్ట్రంలో పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చినప్పటికీ భూమిలేనటువంటి వారు ఉన్నారు. అదేవిధంగా పట్టా సర్టిఫికెట్స్ లేనప్పటికీ భూమి ఉన్నటువంటి వారూ ఉన్నారు. వారందరికీ పట్టా సర్టిఫికెట్ ఇప్పించటానికిగాను సర్వే జరిపించి, డిమార్కేషన్

చేపించేవిధంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తారా? వరంగల్ జిల్లాలోని మహబూబాద్ డివిజన్‌లో సుమారు లక్ష ఎకరాలు పట్టా సర్టిఫికెట్ ఇవ్వకుండా పట్టేదారు డిక్లరేషన్‌లో చూపించి ఆ భూమిని ఇంకా వారి కబ్జాలోనే ఉంచుకున్నారు. ల్యాండ్ సీలింగ్ చూపించారు, హేండోవర్ చేయలేదు. అటువంటివాటన్నింటినీ పేదలకు ఇవ్వటానికి చర్యలు తీసుకుంటారా? అదేవిధంగా నా నియోజకవర్గంలో ఒక జాగీర్దార్ భూమి ఉమ్మాపాలెంలో 1000 ఎకరాలు, వంజరలో 500 ఎకరాలు, మొత్తం కలిపి సుమారు 1500 ఎకరాల భూమిని ఎప్పుడో జాగీర్దారు వారియొక్క డిక్లరేషన్‌లో చూపించారు. ఇంకా పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వవలసిన పేదలు ఉన్నారు. వారికి పట్టా సర్టిఫికెట్స్ వెంటనే ఇప్పించాలి.

**మ.1.10**

అధ్యక్షా, నా డిమాండ్ ఏమిటంటే చాలా మంది రైతులు నేడు సరిగా పంటలు పండక తమ భూములను అమ్ముకోడానికి సిద్ధంగా వున్నారు. కాబట్టి అలాంటి వారి దగ్గర ప్రభుత్వం ల్యాండ్ పర్చేజ్ చేసి భూమి లేని వారికి ఇస్తారా? అదేవిధంగా ఇళ్ల స్థలాలు లేని వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇస్తారా?

శ్రీ ఎన్. నరసిం

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారికి రెండు మూడు వివరణలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఒకవైపు దున్నేవాడికే భూమి అన్నా మరొకవైపు దున్నగలిగేవానికే భూమి అన్నా దాని కోసం తగాదా కాదు కాని రెవిన్యూ మంత్రి గారు దయచేసి తమ దగ్గరున్న లెక్కల ప్రకారం ఇప్పటికి కోర్టుల్లో పెండింగ్‌లో వున్నభూమి తగాదా కేసులను తొందరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటే మరికొంత అదనంగా భూమి వస్తుంది. దానిని పేదలకు పంచడానికి వీలుంటుంది. కాబట్టి దాని మీద దృష్టి సారించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా సీలింగ్ భూమిని పంచకుండా నిరుపయోగంగా వున్న విషయం తమరి దృష్టికి వచ్చిందా? దానిపై కూడా దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఇంతకు మిత్రులు రెడ్యానాయక్ గారు చెప్పినట్లు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా పేదలకు పంచబడిన సీలింగ్ భూములు ఇంకా వారి పొసెషన్‌లోకి రాకుండా బినామీ పేర్లతో ఇంకా జమీందార్లు, జాగీర్దార్ల స్వాధీనంలోనే వున్న దాఖలాలున్నాయి. ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? వస్తే ఇప్పటికైనా ఆ ఫైళ్ల దుమ్ము దులిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా మీ దగ్గర వేస్ట్ ల్యాండ్ ఎక్కడెక్కడ ఎంతెంత వుందో ఎవరి ఆక్రమణల్లో వుందో వాటిని తిరిగి స్వాధీనం చేసుకోడానికి గవర్నమెంటు ప్లీడర్ల ద్వారా ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. నాకు తెలిసి దేశవ్యాప్తంగా 18 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారనుకుంటే అందులో 12 లక్షల ఎకరాలు వెస్ట్‌బెంగాల్‌లో పంచారు. దున్నగలిగే వానికే భూమి అన్నా దున్నేవాడికే భూమి అన్నా దాని ప్రయోజనం ఏమిటనేది తెలుసుకోవాలంటే ఒక కథ చెబుతాను. ఒక ఊర్లో ఎల్లయ్య– మల్లయ్య అనే వ్యక్తులు ఒకడు బండి కొనేటట్లు ఇంకొకడు ఎద్దులు కొనేటట్లు ఇద్దరూ కలిసి బండిని బాడుగలకు తిప్పి డబ్బు సంపాదించాలని అనుకొని ఒక ఒప్పందానికి వచ్చారు. అయితే వచ్చిన బాడుగలను పంచుకొనే విషయంలో నేను ఎక్కువ డబ్బు తీసుకోవాలని, నేను ఎక్కువ డబ్బు తీసుకోవాలని కొట్లాడుకొని చివరికి ఎల్లయ్య ఎద్దులు కొన లేదు. మల్లయ్య బండి కొన లేదు. ఆవిధంగా దునేవానికే భూమి అన్నా దున్నగలిగేవానికే భూమి అన్నా ఇచ్చింది లేదు పుచ్చుకున్నది లేదు. మిత్రులు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ఆయన వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పినా వాస్తవాలు చెప్పారు. ఇప్పటికీ డిక్లరెంట్స్ ఇచ్చిన భూమి బినామీ పేర్ల మీద వారి దగ్గరే వుంది. ఇక్కడ జాతీయ పార్టీల మిత్రులున్నారు. బి.జె.పి. మిత్రులున్నారు. మిత్రులు రెడ్యానాయక్ గారన్నట్లు సీలింగ్ భూముల చట్టాన్ని స్వర్గీయ ఇందిరాగాంధీ గారే తెచ్చారు. కాని దానిని అమలు పరచడంలో ముందున్నది మేము. ఎవరెవరు అధికారంలో వున్నప్పుడు ఎంతెంత పంచారో లెక్కలు తీయండి. వాస్తవాలు తెలుస్తాయి. వెలిసిపోయిన రంగు వేసుకోడానికి ఎందుకండీ ఈ దున్నగలిగేవానికే భూమి అనీ.... దున్నే వానికే భూమి అనీ కార్యక్రమాలు?

శ్రీ పి.అశోక గజపతిరాజు: అధ్యక్షా, ఈ సమస్యపైన ఇంత లైవ్ డిబేట్ జరుగుతుందని నేను ఎన్నడూ ఊహించలేదు. సవరించిన నోటీసు నిన్ననే నాకు అందింది. దానిలో ప్రభుత్వ మిగులు మరియు బంజరు భూములు సేద్యం

చేయగలిగిన పేదప్రజలకు పంపిణీ చేయుట గురించి పరిశీలిస్తారని ఆ నోట్‌లో ఇచ్చారు. మొన్న నాకు వచ్చిన నోటీసులో ఐ డిడ్‌నాట్ నోహౌ టు ఆన్సర్. అందులో "దున్న గలిగేవానికే భూమి" అని ఇన్వర్టెట్ కామాలలో వుంది. దానిని గురించి ప్రస్తావించుటకు అని వుంది. అయితే మళ్లీ సవరణ చేసిన నోటీసు కూడా ఆ తరువాత వచ్చింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఆ నోటీసు మా పార్టీ తరఫున ముందుగా మేమే ఇచ్చాము. దున్నగలిగేవానికిభూమి గురించి ప్రస్తావించుట అని ఇచ్చాము. ఆ తరువాత స్పీకర్ గారు రెవిన్యూ మినిస్టర్ గారికి దున్నగలిగేవానికే భూమి అంటే సరిగా అర్థం కాదేమోనన్న అనుమానం వ్యక్తం చేసినప్పుడు వారికి సరిగా అర్థం కావడం కోసమని దానిని విడదీసి డిటెయిల్స్ అన్నీ కూడా వారి యొక్క సౌకర్యార్థం ఇచ్చాము. ఈ హౌస్‌లో వారందరికీ అది అర్థమౌతుంది. ఎందుకంటే గత సంవత్సర కాలం నుండీబి.జె.పి. తీసుకున్న కార్యక్రమాలన్నీ అందరికీ తెలుసు. వారి సౌకర్యార్థమేమళ్లీ మార్చి ఆ సవరించిన నోటీసు ఇవ్వడం జరిగింది. కాబట్టి దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sri, I am deeply grateful to Sri Indrasena Reddy Garu. నాకు కనీసం రిప్లై ఇచ్చే అవకాశం ఇచ్చినందుకు. అదేవిధంగా రివైజ్డ్ నోటీసు ఇచ్చి దానిపై క్లారిటీ ఇచ్చినందుకు I am very very deeply grateful to him. అధ్యక్షా, ఈ అగ్రేరియన్ రిఫార్మ్స్‌లో భూదాన్ కూడా వుంది. భూదాన్‌లో total extent they were able to distribute was 1,12,443.02 acres to 42, 096 people. Sir, this is besides the notes which I have already given to the Hon'ble Members. సర్, హౌస్ సైట్స్ గురించి కొందరు అడిగారు. అది కూడా నోట్‌లో ఇచ్చాము. అధ్యక్షా, స్వాతంత్ర్యానంతరం మన దేశంలో when we were only 32 crores of population, ఈ సమస్య మీద డిబేట్ స్టార్టయ్యింది. ఇప్పుడు మనం వంద కోట్ల జనాభా దాటేశాము. అయినా డిబేట్ ఇంకా కొనసాగుతూనేవుంది.

**మ 1.20**

ఇవి మన దేశ పరిస్థితులు . మిత్రులు నరసింహయ్యగారు మాట్లాడుతూ, వెస్ట్ బెంగాలులో చాలా బాగా భూములు పంచారని అన్నారు. I have not much to say on that, because I have not done sufficient exercise on West Bengal. But it is a fact that poverty still remains in West Bengal.

శ్రీ నోముల నరసింహయ్యః మనకంటె అక్కడ కొనుగోలు శ క్తి అక్కడ ఎక్కువగా వుంది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజుః నిర్వచనాలు మారినప్పటికీ భారతదేశంలో పేదరికం వుందని అందరూ అంగీకరిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం 17 శాతం వుందని లక్డావాలా కమిషన్ చెప్పింది, అదే విధంగా మరొక కమిషన్ చెప్పింది. Ok, figures may vary from State to State. But, అన్ని రాష్ట్రాలలో పేదరికం వుందని అందరూ అంగీకరిస్తారు. మన కంటె తక్కువ వుందా, ఎక్కువ వుందా అన్నది తర్వాత సంగతి. అది ఇమ్మెటీరియల్. The problem here is, land was the only means of production once upon a time. But today it is not the only means of production. But everybody agrees that it is an important ingredient for the elimination of poverty. ఆంధ్రప్రదేశ్‌లో పేదరికాన్ని నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక స్టేట్ కమిషన్‌ను వేస్తే వారు కూడా ఇదే విధమైన మాట చెప్పారు. The subject was " Issues in linking the land to the poor". వారు స్టడీ కేసు క్రింద శ్రీకాకుళం జిల్లాలో గల రెండు మండలాలను తీసుకున్నారు. వారి స్టడీలో కొన్ని విషయాలు బయట పడ్డాయి. ఇంతవరకు జరిగిన అసైన్‌మెంట్ ల్యాండ్సులో కొన్ని ఇబ్బందులు ఈ రెండు మండలాలలో బయటపడ్డాయి. చాలా మండలాలలో కూడా పరిస్థితి ఈవిధంగానే వుండి వుంటుందని నేను భావిస్తున్నాను. Assigned lands which were not yet assigned.... ను ఒక కేటగిరీ గా చేశారు. Lands which

were assigned but not yet physically handedover ... ఇది ఇంకొక టైప్ కేటగిరీ క్రింద చేశారు. Lands which were given physical possession to the beneficiaries and revenue records were not changed in favour of the beneficiaries....సమస్య కూడా బయట పడింది. Lands assigned to the eneligible beneficiaries అన్నది కూడా స్టడీలో బయట పడింది. Assigned lands encroached upon by ineligible persons.... కేసులు కూడా వున్నాయి. టెనెన్సీ సమస్యలు కూడా వున్నాయి . ఇతర అగ్రేరియన్ రీఫార్మ్స్‌కు సంబంధించి కొన్ని ల్యాండ్స్ విషయం సెటిల్ కాలేదు. ఇంటర్ స్టేట్ బార్డర్ డిస్ప్యూట్స్, ఫారెస్ట్ ల్యాండ్స్ డిస్ప్యూట్స్, లిటిగేషన్స్ బయటపడ్డాయి. These things need to be attended to, because land is an essential ingredient for he upliftment of our people in the war against poverty. దీంట్లో రెండు అభిప్రాయాలు లేవు. ల్యాండ్ పెరగదనే విషయం అందరికీ తెలుసు. ల్యాండ్ పెరగలేదు కాని జనాభా మాత్రం విపరీతంగా పెరిగింది. ఇది మనకు తెలిసిన విషయమే. So, pressures are also very very different today. Sir, when my late mother and late father fought for land distribution, in a free India, they were put in jail for a few days. I am also aware of it and many people are also aware of it. Sir, there is another version, which says, మీరు భూస్వాముల కుటుంబం నుంచి వచ్చారు, జమీందారీ కుటుంబం నుంచి వచ్చారు కాబట్టి ... you should be deserted and hanged... అనే అభిప్రాయాలను వ్యక్తం చేసిన సభ్యులు ఈ శాసనసభలో కూడా వున్నారు. కాని what we need today and what our intention results in....దాన్ని చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. చాలా సెన్సిటివ్ ఇష్యూ. అర్బన్ ల్యాండ్ సీలింగు విషయాలను కూడా రివర్స్ చేసిన వాళ్లున్నారు. రకరకాల లెజిస్లేషన్స్ రాష్ట్రంలో వున్నాయి. Therefore, only imposing of land ceiling and bringing in land reforms will not eliminate poverty. మన జీవిత అనుభవాల ద్వారా అది మనకు స్పష్టంగా తెలుస్తోంది. But this is an essential ingredient towards that direction. There is no doubt about it.... అన్నది ఈరోజు మన డిబేటే చెబుతోంది. ఈసమస్యను మేము పరిష్కరించామని కొంతమంది క్లెయిమ్ చేస్తున్నారు. అసలు ఈ సమస్యను పరిష్కారం చేసి వుంటే ఈరోజు దీనిమీ చర్చ వుండేదే కాదు. సమస్య పరిష్కారం కాలేదని, చర్చలు జరుగుతున్నాయని మనకు అర్థం అవుతోంది. Therefore, we have to necessarily address this problem. Sir, Government of Andhra Pradesh have brought in a scheme, though not exactly land based..... 6726 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేసి అందులో గిరిజనులను, షెడ్యూల్ క్యాస్ట్స్ వారిని, వెనుకబడిన తరగతు వారిని ఇన్వాల్వ్ చేయడం జరిగింది. వన సంరక్షణ సమితుల్లో 13.6 లక్షల మందికి పైగా సభ్యులున్నారు. ఇందులో మహిళలు 6లక్షలు, ఎస్‌టి లు 7లక్షలు, ఎస్‌సిలు 2.7 లక్షలు వున్నారు. ఫారెస్టులను రెజువినేట్ చేయడానికి వీరు కృషి చేస్తున్నారు. దీంట్లో for 250 samithis women are the charpersons and 50,000 women are the members of these VSSs. They have already addressed to this problem and 7.27 lakh hacs. have been treated so far. Sir, in fact, if we look at the issue, in recent days the forest encroachment was reduced by 82%. Grazing cases have been reduced by 57%. Illegal felling of trees has been come down by 74%. So, like this their average income has gone up by Rs.5,000 per every head. The Government is doing utmost to bring more people above the poverty line. అందరికీ భూమి కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి లేదా రాష్ట్ర ప్రభుత్వం అయినా ఇవ్వాలని, ప్రతి పౌరునికి ఎకనామిక్ సైజ్ ఆఫ్ ల్యాండ్ ఇవ్వాలని అంటున్నారు. ఏ ప్రభుత్వమైనా కూడా ఆ పని చేయగలుగుతుందని నేను అనుకోవడం లేదు. కొంతమంది మన్రో గురించి చెప్పారు, మరి కొంతమంది కమ్యూనిస్ట్ మూవ్‌మెంటు గురించి మాట్లాడారు. ఇంకా కొంతమంది హిస్టరీ గురించి మాట్లాడారు. Sir, we know, that the land was existing on the surface of the earth much before our parties came into existence. Now, how to manage this land is the question. కొందరైతే ఫారెస్ట్ నరికేసి అందులో పట్టాలు ఇవ్వాలని సలహాలు కూడా ఇచ్చారు. I do not think that it is a solution at all. Sir, we are already having ecological problems. In fact, every country should have 1/3rd of its area as forest cover. But somehow it is not existent. We want to create it. Therefore, నీరు– మీరు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. So, this problem has been tackled. Poverty alleviation programmes have been taken up in a big way and we should involve everybody in these programmes.

మ.1.30

ఇది అక్కడికి దారి తీయదని తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తెస్తున్నాను. 2727 cases are still pending. They have to be decided and they will be decided according to law. తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇన్‌ఫాక్ట్ మన విజన్ డాక్యుమెంట్‌లో పెట్టుకున్నాము. 25లక్షల హౌస్ సైట్స్ వీకర్ సెక్షన్సుకు 2005లోపల ఇవ్వాలని విజన్ డాక్యుమెంటులో పెట్టుకున్నాము. We are working to make that vision which we share with the people in our State. We are working in that direction. మరల డైవర్స్ ఒపీనియన్సు వచ్చాయి. ఈ రోజు ఫారెస్టు గురించి చెప్పారు. Tapers have not been able to make use of the Government order for their land. Five acres limit for growing trees మన దృష్టికి సభ్యులు తెచ్చారు. I will get it enquired. I will find out why we are not able to implement that G.O. The farmer definitely requires more inputs than land. Land is one input only. Water, seeds, pesticides - all types of inputs are required. It is said that MLAs have been removed from land assignment committees అని గౌరవ సభ్యులు సత్యనారాయణ గౌడ్ అన్నారు. I think that it is incorrect. The assignment review committee is constituted vide G.O. 146 dt.5.2.96. Chairman is MLA concerned. Convenor is RDO. MRO is a Member. These committees are still continuing.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః రీసెంట్‌గా జివో వచ్చింది.

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, ఇక్కడ కూడా డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉంది. నేను కనుక్కుంటాను.

(అంతరాయం)

పాపారావుగారు కూడా అడిగారు. వివేకానందరెడ్డిగారు ల్యాండ్ అక్విజిషన్, క్వాలిటి అండ్ ప్రైస్ గురించి మాట్లాడారు. I think it is beyond the scope of this notice. There are problems. ల్యాండ్ అక్విజిషన్‌కు బ్యాన్ ఉందన్నారు. I do not think there is any ban. However, I will get it checked up. చాలా జనరల్ ఇష్యూస్ వచ్చాయి. It is a fact that we are working under certain stresses and strains and with the help of everybody, I am sure, we will overcome them. I am delighted that after a long gap - I have been a Member for a couple of years - I have not come across such a lively debate on agrarian reforms. I am thankful for all the Members who have participated in the debate.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చక్కగా మాట్లాడారు. కాని అల్టిమేట్‌గా ఏమి చెప్పలేదు. మా పార్టీ తరపున స్పష్టంగా అడిగాము. మిగులు భూములు, బంజరు భూములు, సర్‌ప్లస్ ల్యాండ్స్ ఉన్నాయి. 20 లేక 50 సంవత్సరాల నుండి ఆక్రమణలో ఉన్న వారున్నారు. వారి విషయంలో పట్టా సర్టిఫికెట్సు ఇవ్వండి. దీని మీద ఒక కమిటీ వేయండి. స్పెషల్ సెల్ వేయండి. వారు మానిటర్ చేస్తారు. కేంద్ర ప్రభుత్వం పి.వి.నర్సింహారావుగారు ఉన్నప్పుడు ముఖ్యమంత్రుల సమావేశంలో ఆరు నెలల్లో భూములు పంచుతామన్నారు . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ప్రతిరోజు పంచుతామని చెబుతున్నారు. కాని పంచలేదు. ఎక్కడైతే అమ్మడానికి సిద్ధంగా ఉన్నారో కేంద్ర ప్రభుత్వం కొనడం కొరకు ప్రత్యేకంగా డబ్బులు ఇచ్చింది. అవి ఖర్చు పెట్టలేదు. వాటికి క్వైరీస్ వేస్తున్నారు. వాటిని ఎప్పటి వరకు చేస్తారు? ఎలా చేస్తారు? వీటి మీద స్పెషల్ ఎఫర్ట్స్ ఏవె□నా పెడతారా? దీని మీద కమిటీ వేయండి. రెగ్యులర్‌గా కూర్చో పెట్టండి. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి. ఈ నెలలో ఇది చేశామని, ఏమి చేయాలో మీటింగ్‌లో చెప్పండి. వారు మీటింగ్ పెట్టడం లేదు. నా నియోజక వర్గంలో వంద సంవత్సరాల నుండి భూమిని దున్నుకుంటున్నారు. వారంతా ఏమి చేయాలి? ఎక్కడకు వెళ్లాలి ? పట్టా సర్టిఫిక్‌ట్సు ఇస్తే డెవలప్ చేసుకుంటారు. దాని మీద ఇంట్రస్టు పెరుగుతుంది. మంత్రిగారి వెంటనే స్పెషల్ సెల్ వేసి ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం) : తేజ టివి రిలేవిషయంలో రఘువీరారెడ్డిగారు అనవసరమైన ప్రస్తావన తెచ్చి సభను తప్పుదోవ పట్టించడం జరిగింది. దాని గురించి క్లియర్‌గా చెప్పడం జరిగింది. అటువంటి విషయాలను తెలుసుకోకుండా సభలో చెప్పినందుకు వారు వెంటనే దానికి అపాలజి చెప్పాలి. దానికి సంజాయిషీ చెప్పాక వారికి పర్మిషన్ ఇవ్వండి.

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం) : తేజ టివి రిలేవిషయంలో రఘువీరారెడ్డిగారు అనవసరమైన ప్రస్తావన తెచ్చి సభను తప్పుదోవ పట్టించడం జరిగింది. దాని గురించి క్లియర్‌గా చెప్పడం జరిగింది. అటువంటి విషయాలను తెలుసుకోకుండా సభలో చెప్పినందుకు వారు వెంటనే దానికి అపాలజి చెప్పాలి. దానికి సంజాయిషీ చెప్పాక వారికి పర్మిషన్ ఇవ్వండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: గౌరవ సభ్యులు నా మీద అభియోగం మోపుతున్నారు. నిన్న ఏదైతే స్పీకర్‌గారి దృష్టికి తెచ్చానో ఐ స్టాండ్ బై దట్. ఖచ్చితంగా తేజ టివిలో రిలే కాలేదని రోజూ వందల ఫోన్లు వస్తున్నాయి. రిలే కావలసి ఉంది. గత మూడు రోజులుగా రిలే కావడం లేదని తెలిసినా, ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ కాలేదు. దాని గురించి చైర్ దృష్టికి తీసుకువెళ్లాను. ఏమి చేయాలి? గతంలో అనేక సందర్భాలున్నాయి.

మ. 1.40

శ్రీ కాగిత వెంకట్రావు : – అధ్యక్షా, వారు నిన్న మాట్లాడినప్పుడు ఇంటలిజెన్స్ రిపోర్ట్స్‌వల్ల ఈ ప్రభుత్వం కావాలనే కేన్సిల్ చేసింది, అదే విషయాన్ని చైర్మన్‌ద్వారా ఈ సభలో చెప్పించడం జరిగిందని వారు అన్నారు. టి.వి. వారి దగ్గరనుంచి మీరు ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొన్నారు. వారు టెక్నికల్ ఫాల్ట్ అని చెప్పడం జరిగింది. అలాంటప్పుడు వారు సత్యదూరమైనవి మాట్లాడి సభను తప్పు ద్రోవ పట్టిస్తుంటే మీరు ఎట్లా ఎలా చేస్తారు ఇలాంటి విషయాలను? ఇలాంటి సత్యదూరమైనవి చెప్పవద్దు, నిజాలను చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నిన్న గౌరవ సభ్యులు తేజ టి.వి. కి సంబంధించి ప్రస్తావించిన విషయానికి సంబంధించి చైర్ వివరాలు తెప్పించుకొని చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని మరొక్కమారు చెప్పి ఆ సభ్యుడికి ఏ రకమైన డైరెక్షన్ ఇస్తారో ఇవ్వండి. దానిని మరొక్కమారు ఆయనకు చదివి వినిపించి వాస్తవాలు తెలియజెప్పండి. ఎందుకంటే ఆయన 'యస్', 'యస్' అని చెప్పుకోవడం సరిగా లేదు. మీరు డైరెక్షన్ ఇవ్వండి. ఆయన వ్యవహరించే తీరును సరిదిద్దుకొమ్మని చెప్పండి.

చైర్మన్ : – రఘువీరారెడ్డిగారూ, ఇందాక నేను చదివినప్పుడు హౌస్‌లో మీరు లేరు. తేజ టి.వి. వారు క్లియర్‌గా ఒక లెటర్ వ్రాసారు. మొదటి రోజున, రెండవ రోజున టెక్నికల్ రీజన్స్‌వల్ల మేము ఫెయిల్ అయిపోయాము, ఇన్‌స్ట్రుమెంట్ పాడైపోయింది, బెంగుళూరునుంచి కొత్త ఇన్‌స్ట్రుమెంట్ కూడా తెప్పించాము, అది కూడా పని చేయలేదు , అందువల్ల ఫెయిల్ అయ్యామని వారు తెలిపారు. నిన్న జరిగిన ప్రొసీడింగ్స్‌ను ఈ రోజు ఉదయం 8 గంటలనుంచి 9 గంటలవరకు We are trying to correct it immediately అని వారు చెప్పారు. ఒకవేళ మీరు మళ్లీ ఎస్ , ఎస్ అంటే మాత్రం మీరు కావాలనే అంటున్నారని వారు అనుకోవలసి వస్తుంది ఇక అది వదలివేయండి.

SRI N. RAGHUVEERA REDDY: You give me opportunity.

( శ్రీ ఇ. దయాకర్‌రావు, శ్రీ కాగిత వెంకటరావు తదితర తెలుగుదేశం సభ్యులనుంచి అభ్యంతరం )

శ్రీ ఇ. దయాకర్‌రావు ః యస్, యస్ అట......

చైర్మన్ (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) ః- ఏం చేయమంటారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః- దీని మీద డిబేట్‌కు ఎలౌ చేస్తున్నారా? ఎలౌ చేస్తే తయారుగా ఉన్నాం . చైర్‌మీద నాకు అపారమైన గౌరవం ఉంది. అదేవిధంగా మీడియా మీద కూడా చాలా గౌరవం ఉంది.

(అంతరాయం)

కాకపోతే గవర్నమెంట్ ఫెయిల్యూర్‌ను నేను చెప్పాను I stand by it అన్నాను. ఇక నేను రెవెన్యూ మంత్రిగారిని రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఇప్పటికైనా ఆలస్యం కాకుండా చూడండి, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూడాలి.

(అంతరాయం)

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తేజ టి.వి. ద్వారా ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను చూడాలని చాలా ఆతృతతో ఉన్నారు. వారికి ఇక్కడి విషయాలు తెలుసుకొనే హక్కు వుంది. కాబట్టి వారి హక్కును కాలరాచే ప్రయత్నాలు ఎవరూ చేయడానికి వీలు లేదు. దయచేసి మీరు ఇంటర్‌ఫియర్ అయి ఇమిడియట్‌గా రిలే అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని చెపుతూ నేను రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. రెవెన్యూ మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్‌లో చెప్పారు.......

(శ్రీ కాగిత వెంకట్రావు తదితరులనుంచి అంతరాయం)

CHAIRMAN: Venkata Rao garu, I have told him very clearly about what has happened. If he still pretends to be ignorant we cannot do anything. It is his fault. We cannot correct it.

(Interruptions)

శ్రీ నోముల నర్సింహయ్య ః ఏమిటి సర్ ఇది? వీళ్లు చేసే పనేనా ఇది?

SRI N. RAGHUVEERA REDDY: How can they direct me? Chair is there.

మీరు కాదండీ డైరెక్ట్ చేయవలసింది. రెవెన్యూ మినిస్టరుగారిని రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను.....

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి ః మీరు ఒక డైరెక్షన్ ఇచ్చారు, కాని ఆయన వేరే సబ్జక్ట్ లోకి వెడుతున్నారు. ఇది మీరు ఎలా చేస్తున్నారా?

చైర్మన్ ః- వేరే సబ్జక్ట్ కాదు, క్లారిఫికేషన్ అడుగుతున్నారు.....

శ్రీ కడియం శ్రీహరి ః మీరు చెప్పారు, ఆయన అట్లా ఆలోచించడం తప్పని కూడా మీరు అంటున్నారు, కాని ఆయన మాత్రం ఒప్పుకోవడం లేదు....

CHAIRMAN: Yes. That is his fault. I told him.

శ్రీ కడియం శ్రీహరి ః మీ డైరెక్షన్‌ను కూడా ఫాలో కాకపోతే ఎట్లా ? సభా గౌరవాన్ని పాటించాలి. చైర్ అంటే గౌరవం వుండాలి కదా? ఈ సభలో కూడా యిలా చేస్తామంటే ఎట్లా సర్?

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, చైర్‌కు సంబంధించినంతవరకు ఏ రకమైన అట్రిబ్యూషన్స్ వున్నా మళ్లీ ఒకసారి స్పీకర్‌గారి ఛాంబర్లో అన్ని పార్టీలవారితో ఒక మీటింగ్‌ను ఏర్పాటుచేసి చెప్పాలేగాని ఈవిధంగా ఒక సబ్జక్ట్ గురించి క్లారిఫికేషన్స్ అడుగుతుంటే విప్‌గా వుండి మధ్యలో ఈ రకంగా చేయడం ఏమిటండీ? ఒకవేళ తప్పు జరిగితే మాట్లాడదాము,కాని సబ్జక్టును పక్కకు పెట్టే పద్ధతి ఏమిటి? అది న్యాయమా? మీరు ఎలా చేస్తారా? ఇది ఎట్లా కరెక్ట్ ? ఇది సాంప్రదాయం అవుతుందా చెప్పండి.

శ్రీ కాగిత వెంకట్రావు ః అధ్యక్షా, మీరు విషయాన్నంతా చెప్పారు. మేము దీనిని గురించి రెయిజ్ చేసాము. ఆయన మీకు సమాధానం చెప్పాలి, అంతేకాని 'యస్' అంటే మీరు తీసుకొన్న నిర్ణయానికి విలువ ఏముంది? అధ్యక్ష స్థానానికి ఏమి విలువ ఇచ్చారు? దానిని బలపరుస్తూ నర్సింహయ్యగారు మాట్లాడుతున్నారు. ఆయన లెజిస్లేచర్ పార్టీ లీడర్, వారిది నేషనల్ పార్టీ అంటున్నారు, ఆయన పొంతన లేకుండా మాట్లాడుతున్నారు. ఏమిటి అధ్యక్షా ఇది. చైర్ మీద కామెంట్ చేసారు.

చైర్మన్ (లేచి నిలబడి) ః వెంకట్రావుగారూ, కూర్చోండి.....

(గౌరవ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

హౌజ్‌కు నేను మనవిచేస్తున్నాను, దయచేసి వినండి. నిన్న జరిగిన విషయం నేను పూర్తిగా చెప్పాను. ఆయన పొరపాటుపడి ఆవిధంగా అన్నారని కూడా చెప్పాను. It is something like reprimand. More than that the Chair cannot do anything.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The problem here is that while Raghuveera Reddy was addressing the Chair had cast aspersions on the Government on one side and on the Assembly which is an exclusive domain of the Hon'ble Speaker on the other side. తమకు తెలియంది కాదు. This precincts belongs to the Hon/ble Speaker. It does not belong to the Government. It is the Hon'ble Speaker"s domain. Now, he cast aspersions on the Honble Speaker. It was clarified by the Hon'ble Speaker and it is not clarified by the Government. The Hon'ble Legislative Affairs Minister brought it to the notice of the Chair that the Government is in traparency. When he was the Speaker and I was Legislative Affairs Minister he worked out and we had this transparency. it started on payment initially.

మ .1.50

Everybody can draw from here and show pictures here. We cannot compel them to show or we cannot obstruct them from showing. So, it was a free thing for all. That has become the exclusive domain of the Hon'ble Speaker. The Hon'ble Chairman made it clear also that this is his exclusive domain. Then the Hon'ble Member gets up and asserts again. This is the problem. If he did not assert and if he had gone straight to the question there would not have been any problem at all. He asserted that he stands by what he said. He is still asserting that.

Sir, you were kind enough to again bring to the notice of the House what you read out. You said that it is unbecoming of a legislator to say this and still he is in that belligerent mood and asserting himself. So, one thing is very very clear that Hon'ble Member intentionally wants to commit the privilege of this august House. Now it is not for the Speaker to directly defend the privilege. It is for the members to defend the privilege of the House because aspersion on the Chair is aspersion on the august House itself. So, in this connection, we feel pained that some political parties have not understood it in its right perspective. It is O.K. It is left to them. My request to the Hon'ble Chairman who is in the Chair on behalf of the Hon'ble Speaker and who is to defend this House, is to suo motu refer this matter to the Committee on Privileges for study and report to this august House. This is all we request. We do not want this House to be thrown into filibustering or any other thing. Please do this.

(ఇంటరప్షన్)

డా . వై .ఎస్ .రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, వన్ సబ్మిషన్. I want to read out before you what our Hon'ble Member Sri Raghuveera Reddy spoke yesterday.

( అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? ఎందుకు టెలికాస్ట్ కావడం లేదు? ఎందుకు భయపడుతున్నారు? రాష్ట్రానికి సంబంధించిన విషయాలు ఇక్కడ మాట్లాడుతూ ఉంటే, ...

( అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

CHAIRMAN: It is all unnecessary, Sir. ధర్మారావుగారూ మాట్లాడండి. You need not read it out. It will not form part of the record…. I am trying to explain to the other members.

(Interruptions)

Let us not complicate it. These are all very simple things. It was either misunderstood or proper information was not given to you. The information is that there was a technical failure with respect to Teja's live telecast and the information was given to the House in the morning. He (Sri Raghuveera Reddy) was probably not there in the House and even if he was there, there was some misunderstanding. Therefore, he said that he is still asserting that. I am trying to explain to the other members that it was misunderstood. Leave it at that. ప్రతి దానిని ఇష్యూ చేయడం, రాద్ధాంతం చేయడం ఏమిటి?

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, ఆఖరుకు నిన్న శ్రీ రఘువీరారెడ్డిగారు అన్నారు – లెజిస్లేచరు ఎఫైర్స్ మినిస్టరుగారు ..

ఛైర్మన్ –ఆయాంనాట్ ఎలౌవింగ్ ..

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – మీరు ఎందుకండి భయపడతారు?

ఛైర్మన్ – నొ.. నొ ..

(ఇంటరప్షన్స్ )
(కాంగ్రెసు శాసనసభ్యులు కొందరు పోడియంలోకి వెళ్లారు . )

CHAIRMAN: I have not asked you to read out anything. No, you cannot do that. It is already on record. Why do you want to read it? ఎందుకు చదవాలి? పాత విషయమే చెపుతున్నారు . నేను ఎక్సుప్లేన్ చేశాను .

మ. 2.00

(పోడియం వద్ద గల కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాలకు వెళ్లారు.)

ఛైర్మన్ః రాజశేఖర రెడ్డిగారూ,..

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఒక్క విషయం. ఈ సభలో ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారు అంటే మాకు గౌరవం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, మీరు మంత్రిగారికి అవకాశం ఇచ్చారా?

శ్రీ కడియం శ్రీహరిః రాజశేఖర రెడ్డిగారు తరువాత మాట్లాడతారు.

శ్రీ జక్కంపూడి రాంమోహన రావు(కడియం)ః వారు అడిగితే వెంటనే ఇస్తారు. ఇక్కడ ఇవ్వరు.

శ్రీ కడియం శ్రీహరిః నేను విమర్శలు చెయ్యడం లేదు. ఒక్క నిమిషం. 1978 నుంచీ వారు ఇక్కడ శాసన సభ్యులుగా ఉన్నారు. అధికార పార్టీ సభ్యులు కానీ, ప్రతిపక్ష సభ్యులు కానీ ఎవరు తప్పుగా ప్రవర్తించినా, వారి స్వంత పార్టీ సభ్యులు చేస్తున్న యాక్ట్స్ ప్రొసీడింగ్స్‌కు భిన్నంగా ఉన్నా, రెక్టిఫై చెయ్యవలసిన వ్యక్తి ప్రతిపక్ష నాయకులు. దాదాపు 24 సంవత్సరాల రాజకీయ అనుభవం వారికి ఉంది. మేము క్రొత్తగా వచ్చాము. నిన్నటి ఇన్సిడెంట్‌కు సంబంధించి, సభ్యుడు మాట్లాడింది వారు చదివారు. తేజా టీవీలోరిలే గురించి చెప్పారు. ప్రభుత్వం మీద కొన్ని ఆరోపణలు చేశారు. దానికి సంబంధించి నిన్ననే లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. అవసరమయితే 5 నిమిషాలు సభను అడ్జర్న్ చేసి, అక్కడికక్కడే వెరిఫై చేసి, సభలో అనుమానాలకు నివృతి చెయ్యడానికి వీలుగా సమాచారం సేకరించాలని చెప్పారు. చెప్పిన తరువాత, మీరు వెరిఫై చేసి ఈ రోజున మీ స్థానం నుండి వాస్తవాలను చెప్పారు. టీవీ రిలేకు సంబంధించి, టి.వి వారు వివరణ ఇచ్చారు. టెక్నికల్ ఫాల్ట్ వల్ల రిలే చెయ్యలేకపోతున్నామని అన్నారు. ఆ విషయం స్పష్టంగా చదివి వినిపించి, వారు చేసిన ఆరోపణ సరైంది కాదు అన్నారు. చెప్పిన

తరువాత వారు లేచి మళ్లీ అదే సందర్భంగా ""I  will stand by it" అనే విధంగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు, రాజశేఖర రెడ్డిగారు హుందాగా ఛైర్ మీద గౌరవం ఉంచి, సభా సాంప్రదాయాల మీద గౌరవం ఉంచి ''నిన్న జరిగిందేదో జరిగింది, అంతటితో ఊరుకోండి'' అని వారి సభ్యునికి డైరెక్షన్ ఇచ్చి ఉంటే బాగుండేది. అట్లా కాకుండా, ప్రొవోక్ చేసే విధంగా, సభ పట్ల కానీ ఛైర్ పట్ల కానీ గౌరవం లేకుండా, పోడియం వద్దకు వారంతా రావడం సరైన విధానం కాదు. శ్రీహరి తప్పు చేసినా, ఎవరు తప్పు చేసినా రెక్టిఫై చేసే ప్రయత్నం చెయ్యాలి. వారే ప్రొవోక్ చేసే విధంగా మాట్లాడడం సరైనది కాదు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, కడియం శ్రీహరి గారు చెప్పిన తరువాత పూర్తిగా I am in the state of delirium. నాకు అర్థం కాలేదు ఏం చెప్పాలో. ప్రొవొకేట్ చేసినట్లు మాట్లాడుతున్నానని అన్నారు. నేను అసలు మాట్లాడనే లేదు. ఏం మాట్లాడాను? ఎవరిని ప్రొవొకేట్ చేసి ఏం మాట్లాడాను? నా అంతట నేను ఏమీ మాట్లాడలేదు. రఘువీరా రెడ్డిగారు నిన్న మాట్లాడింది చదివాను. అది కూడా వద్దు అంటున్నారు. చెప్పేది చెప్పమని అంటున్నారు. ఓ.కె. నాకు అభ్యంతరం లేదు. రఘువీరా రెడ్డిగారు మాట్లాడినప్పుడు మీరు, నేను అందరం ఉన్నాము. రఘువీరా రెడ్డిగారు గవర్నమెంట్ ఏ విధంగా పని చేస్తోందో.....

( అధికార పక్షం నుండి అంతరాయం )

శ్రీమతి  పి. వరలక్ష్మి (విశాఖపట్నం)ః కావాలని చేస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మమ్మలిని మాట్లాడమని అంటున్నారా? వెళ్లిపొమ్మని అంటున్నారా? ఈ హౌస్‌లో స్థానం లేదు అంటే వెళ్లిపోతాము. ఏం అంత పెద్ద? ఈ పద్ధతి బాగా లేదు. నేను ప్రొవోక్ చేశానంటారు. ఆ మాట మాట్లాడింది సీనియర్ మంత్రిగారు.

ఒక గౌరవ సభ్యుడుః  ''మీ ఎక్స్‌ప్రెషన్ ఆ రకంగా ఉంది''

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిఃఎట్లా ఉండాలి? పోనీ చెప్పండి. అయ్యా, అమ్మా, అక్కా అంటున్నాము. ఏమని అనమంటారు?

రఘువీరా రెడ్డిగారు నిన్న కానీ, ఈ రోజు కానీ ఛైర్ మీద కానీ టి.వి మీడియా మీద కానీ యాస్పర్షన్స్ ఏమీ చెయ్యలేదు. మాకందరికీ ఛైర్ అంటే ప్రత్యేకమైన నమ్మకం, విశ్వాసం ఉంది. అందులో అనుమానం లేదు. ప్రభుత్వంలో ముఖ్యంగా మాకు ఎదురుగా ఉన్న పార్టీకి చెందిన మంత్రిగారు నిన్న మాట్లాడుతూ he took the credit in getting system installed. 'మా తెలుగుదేశం ప్రభుత్వం ఈ సిస్టంను తెప్పించింది'' అన్నారు. పారదర్శకత మాకు చాలా కావాలి అనుకునేవారం అన్నారు. నేను అడుగుతున్నాను. అంతకు ముందు ముఖ్యమంత్రిగారి స్పీచ్ రిలే రాకపోతే, ఈరకంగానే ఇంటరప్షన్ వస్తే, శనివారం అనుకుంటాను జరిగింది, మళ్లీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఆదివారం నాడు ప్రత్యేకంగా ప్రసారం చేసేలా ఆ టీవీ వెంట పడి ఈ ప్రభుత్వం చేసిందా,   లేదా? ఇప్పుడు కూడా ఆ విధంగా చెయ్యండి.

(ఇంటరప్షన్)

మూడు రోజులుగా రావడం లేదు. సాంకేతిక కారణాల వల్ల జరిగిందంటే, పారదర్శకత మీద పూర్తిగా నమ్మకం ఉంటే అదే విధమైన  ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించి, తిరిగి ఎందుకు ప్రసారం చేయించలేదు అని అడుగుతున్నాము. ఆ పని చేయించండి.

ఈ రోజు అన్నారే, టి.వి నుంచి లెటర్ వచ్చిందని చదివారే, దానిలో ఈ రోజున 8 – 9 గంటల మధ్య సంక్షిప్తంగా చూపిస్తామని అన్నారని నాకు తెలిసిన విషయం. hear say. అది ఉదయం అయితే ఈ రోజు ఆ టైంలో రాలేదట.

ఛైర్మన్: అది వారు వ్రాసిన లెటర్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అదే చెబుతున్నాను. ఉదయం అని చెప్పి ఉంటే, అది కూడా రాలేదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఉంది. అది కూడా కరెక్ట్ చెయ్యండి. మళ్లీ టెక్నికల్ ప్రాబ్లం వస్తే, ఉదయం రాకపోయినా, సాయంత్రం అయినా చెయ్యమని చెప్పండి, మరొక రోజు అయినా చెయ్యమని చెప్పండి. అప్పుడు ముఖ్యమంత్రిగారి స్పీచ్ టోటల్‌గా డిలే టెలికాస్ట్ చేశారు. నిన్న జరిగిన కార్యక్రమం కూడా డిలే టెలికాస్ట్ గవర్నమెంట్ ద్వారా చేయించమనండి. మొత్తం ప్రొసీడింగ్స్ డిలే టెలికాస్ట్ చెయ్యమని చెప్పండి. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారి స్పీచ్‌కి ఇన్‌ఫ్లుయెన్స్ ఏ రకంగా ఉపయోగించారో, అదే రకంగా ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించి చెయ్యాలని కోరుతున్నాను. సవినయంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. మరొక విషయం ఏమంటే, ఈ లైవ్ టెలికాస్ట్ మిగతా టీ.విలకు కూడా ఇచ్చే కార్యక్రమం చెయ్యండి. వారు కూడా టెలికాస్ట్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. వారికి కూడా రిలీజ్ చెయ్యడానికి అవకాశం ఇప్పించండి అని కోరుతున్నాను. నేను ఎవరినీ ప్రొవోక్ చెయ్యడం లేదు. ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టడం లేదు. నాకు ఆ ఉద్దేశం లేదు. ఒక వేళ సమస్య వస్తే, సమస్యను అందరం కలసి ఆలోచిద్దాము. ఈ సమస్యను రీఓపెన్ చేసింది అటువారే తప్ప మేము కాదు.

( అధికార పక్షం నుండి అంతరాయం )

మ 2.10

ఛైర్మన్:– ఈ ఇష్యూకి గవర్నమెంట్‌కి సంబంధం లేదు. ఇక్కడ హౌస్‌లో ఏమి జరిగినా అది స్పీకర్ గారి అథారిటీ క్రింద జరుగుతుంది. TV live telecast is an issue which falls under the authority of Speaker. It is not within the purview of the Government. In fact, Government has nothing to do with it. The opposition has made so many allegations against the Government and this is one such allegation. Government has nothing to do with it. I have already read out a letter in the morning and once again I would like to reiterate it.

It is only due to technical defect.....

శ్రీ జక్కంపూడి రామ్‌మోహన రావు:– సెమీ రిలే చేయమనండి. ఇది వరకు చేశారు.

(అంతరాయం)

మీరు ఇవ్వనివ్వరు. మీరు భయపడుతున్నారు. మీరు ఇవ్వలేరు. ష్యూర్.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, the situation is very clear now. Whatever demanded from the Government, is ok. To agree or not to agree is left to the Government. Like Government, the Leader of the Opposition is well within his rights to present his version. He is well within his rights. But the problem here is that the issue lies within the purview of the Speaker.

చైర్మన్:- ఇంకా ఎవరైనా ప్రైవేట్ ఛానల్ వారు టెలికాస్ట్ చేయడానికి వచ్చినా వారికి ఇవ్వడానికి స్కోప్ ఉంది. వారిని రమ్మనండి. ఇన్వైట్ చేద్దాము. Let them approach the Speaker and the Speaker would definitely provide them with an opportunity. ఈ ఇష్యూ ఇంతటితో క్లోజ్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మళ్లీ అదే విషయం వారు మాట్లాడుతున్నారు. ఆ విషయం వారిని క్లోజ్ చేయమనండి.

(అంతరాయం)

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, through you, I wish to say something to this House. The domain of the Speaker is slightly different from that of the Government. Sir, the request of the Members is that the Chair can sud-mou refer this matter. Sir, in this House, we have Congress Members are there, TDP Members are there and all Members are there. They can look at what is fair.

CHAIRMAN : This matter is referred to the Speaker. Let me give my reply.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- నేను ఇంకా క్లారిఫికేషన్ అడుగుతున్నాను. కంప్లీట్ కాలేదు.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- కమిటీస్ వేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు సూచించారు. అసలు ప్రోగ్రెసే లేదు అనుకుంటే ---

చైర్మన్:- వారు ఇంతకు ముందు సబ్జెక్ట్ మీద క్లారిఫికేషన్ అడుగుతున్నారు. అది కానివ్వండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మంత్రిగారి స్టేట్మెంట్లో గవర్నమెంట్ సర్ప్లస్ ల్యాండ్స్ 32 వేల ఎకరాలని, సీలింగ్ సర్ప్లస్ ల్యాండ్స్ 17 వేల ఎకరాలు అంటే మొత్తం 50 వేల ఎకరాలు పంచకుండా ఉంది అని చెప్పారు. ఇది ఏ టైమ్ లోపల ఇస్తారు? నెలా? ఆరు నెలలా? ఈ 50 వేల ఎకరాలు మొత్తం ప్రభుత్వం దగ్గర సెంటు భూమి కూడా లేకుండా పంపకం చేస్తారా? రెండవది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం నక్సల్స్ ప్రాబ్లమ్ వల్ల, అక్కడున్నటువంటి ప్రాబ్లమ్స్ వల్ల చాలామంది సాగు చేయకుండా హైదరాబాదు, తదితర పట్టణాలకు చేరుకుంటున్నారు. లక్షల ఎకరాల బీడు భూమి ఉంది. బీదవారు సాగు చేసుకుంటుంటే అక్కడ పోలీసులు వారిని సాగు చేయనివ్వడం లేదు. లక్షల ఎకరాల భూమి బీడుగా ఉన్నప్పుడు దానిని సాగులోనికి తీసుకు రావడానికి మీ దగ్గర ఉన్న ఆలోచన ఏమిటి? ఒకవేళ ఎవరైనా వారు మళ్లీ గ్రామాలకు వెళ్లి సాగు చేయలేని భూమి ఉంటే వాటికి నామినల్ కాస్ట్ ఇచ్చి కొని పేదవారికి పంచే ఆలోచన ఉందా?

డా. ఎమ్. తిప్పేస్వామి:- ఇంతకు ముందు ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. ఈ మధ్య we have received a Government Order. It says that the Assignment Committees are not there. Sir, we know that MLAs are the Chairmen of the Assignment Committees. అసైన్మెంట్ కమిటీస్ పూర్తిగా రద్దు అయ్యాయని అన్నారు. ఇంతకు ముందు అసైన్మెంట్ కమిటీస్‌కు ఎమ్ఎల్ఏ చైర్మన్‌గా ఉండేవారు. లెటర్ వచ్చింది. అది నిజమా? అసైన్మెంట్ కమిటీస్ చాలా ఇంపార్టెంట్. అసైన్మెంట్ కమిటీస్ ఉంటే ఎమ్ఎల్ఏలు ఉంటారు. అధికారులు ఉంటారు. మిగులు భూమిని పేద వారికి ఇచ్చే అవకాశం ఉంటుంది. తిరిగి ఈ అసైన్ కమిటీలను పునరుద్ధరిస్తారా?

డా. కె.లక్ష్మణ్:- మేము అడిగింది. ఖచ్చితంగా వేలాది మందికి పట్టాలు ఇచ్చి ఉన్నప్పటికీ కూడా భూమి వారికి స్వాధీనం చేయని ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. వారికి ఈ భూమి ఎప్పుడు స్వాధీనం చేస్తారు? దానికి నిర్దుష్టమైన ఆలోచన ప్రభుత్వానికి ఉం దా? అది స్పష్టం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూములలో, మిగులు భూములలో పట్టాలు ఇప్పించడానికి ప్రభుత్వం ఏమైనా నిర్దుష్టమైన ఆలోచన చేసి కాల పరిమితిలో వారికి పట్టాలు ఇవ్వడానికి

ప్రభుత్వం ముందుకు వస్తుందా, లేదా? అదే విధంగా తెలం గాణా ప్రాంతంలో ఆక్రమణకు గురైన భూములు రైతుల వద్ద కొనుగోలు చేసి పేదలకు అక్కడికి అక్కడ పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకుంటుందా, లేదా? దీని మీద ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి. వినోభాభావే భూదాన యజ్ఞం పేరు మీద వారు చెప్పారు. 1,42,000 పై చిలుకు చేశామని అన్నారు. వాస్తవంగా దానిలో లబ్దిదారులకు స్వాధీనం చేసిన భూమి ఎంత? ఎన్ని ఎకరాలు? దాతలు అది పంచామని చెబుతున్నారు. మిగులు భూమి ఎంత? ఈ మిగులు భూమిని ఎప్పటిలోగా పంపిణీ చేస్తారు?

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి:- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన గ్రామాలలో పునరావాస గ్రామాలుగా ప్రకటించి పట్టాలు ఇచ్చారు. పట్టాలు ఇచ్చిన వారికి భూమి లేదు. భూమి ఉంటే వారి అధీనంలో లేదు. దీని మీద ఇంతవరకు చర్యలు తేసుకోలేదు. ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్):- ఇంతవరకు ఎసైన్ చేసిన ల్యాండ్ ఎన్ని లక్షల ఎకరాలు? ఎంత సాగులో ఉంది? దాని ద్వారా ఎంతమంది రైతులు ఎబౌ పావర్టీ లైన్ లోకి వచ్చారు?

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- పిడబ్ల్యుడి కి సంబంధించిన భూములు చాలా మంది చాలా సంవత్సరాల నుంచి ఇరిగేట్ చేసుకుంటున్నారు. వంకలు, వాగులు ఇరిగేషన్ ల్యాండ్‌గా ఉన్నాయి. పిడబ్ల్యుడి పోరంబోకు ఉంది. 20, 30 సంవత్సరాల నుంచి వేస్ట్‌గా ఉంది. కాని పట్టా ఇచ్చే సమయంలో ఇది పిడబ్ల్యుడి పోరంబోకు, ఇవ్వడానికి వీలు లేదని అంటున్నారు. వేస్ట్‌గా ఉన్న పోరంబోకు ల్యాండ్‌కు పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను.
మ.2.20

డా. ఎం.ఎస్. పార్థసారధి:- అధ్యక్షా, అసైన్‌మెంట్ కొరకు మేజర్ ప్రాబ్లమ్ సర్వేయర్స్ కొరత. నా నియోజక వర్గంలో దాదాపుగా 18 వేల ఎకరాలు అందరు దున్నుకుంటున్నారు కానీ వాళ్లకు పట్టాలు ఇవ్వలేదు. మొన్న అసైన్‌మెంట్ కమిటీ పెట్టినప్పుడు సర్వేయర్ల కొరత వున్నదని ఆ మీటింగ్‌లో తెలిసింది. అందుచేత ఆ కొరత తీర్చడానికి సర్వేయర్ల పోస్టులు ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారోతెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు:- అధ్యక్షా, ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా భూములు కొనుగోలు చేసి ఇవ్వడం జరుగుతున్నది. ఈ సందర్భంగా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది తెలంగాణా ప్రాంతంలోని చాలా మంచి రైతులు భూములను వదులుకొని పట్టణాలకు వలస పోతున్నారు. అవి బీడుపడి వున్నాయి. అవి మంచి భూములు. ఎన్ని సంవత్సరాల నుంచో బీడు పడి వున్న వాటిని సెలెక్ట్ చేసి ఎస్.సి. కార్పొరేషన్‌ద్వారా అయినా, బి.సి. కార్పొరేషన్ ద్వారా అయినా, ఐ.టి.డి.ఎ. ద్వారా అయినా రైతులకు అందేటట్లు పట్టా సర్టిఫికేట్లు ఇస్తే బాగుంటుంది. తెలంగాణా ప్రాంతంలో వేల ఎకరాల భూములు పెండింగ్‌లో వుంటాయి. అన్నీ ఒక్కటే సారి తీసుకోవాలంటే ప్రభుత్వానికి ఇబ్బందిగా వుంటుంది కాబట్టి బాండ్స్ ద్వారా రైతుల ద్వారా ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో ఇంత పెట్టి అయినా అవన్నీ తీసుకుంటే బాగుంటుందని నేను మంత్రిగారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, దయచేసి మంత్రిగారిని ఒకసారి స్టేట్‌మెంట్‌ను చూడమనండి. 32,629 ఎకరాల మిగులు భూమి అన్నారు. 17,539 ఎకరాల గరిష్ట పరిమితి మిగులు భూమి అంటున్నారు. ఎంత తలకొట్టుకున్నా అర్థం కావడం లేదు. ఇంకా లభ్యం అయ్యే భూమి అన్నారు. మేము ఇంతకు ముందే కాటగారికల్‌గా అడిగాము. దయచేసి భేషజాలకు పోవద్దు. మా మీద కోపం తెచ్చుకోవద్దు. పంచడానికి వీలున్న భూముల్లా,లేకపోతే ఇంతకు ముందు చెప్పినట్లు గుట్టలు, బోర్‌లు ఏమైనా వున్నాయా? కోర్టు లిటిగేషన్‌లో వున్నదా? పంచుతారా లేదా? దయచేసి చెప్పండి. ఇప్పుడు వేరే కొన్ని తీవ్ర వాదుల

సమస్యతోటి దున్నే భూములు మిగిలి వున్నాయని మిత్రులు చాలా మంచి చెప్పారు. భూస్వాములకు మార్కెట్ వాల్యూ కట్టి ఇవ్వడం అంటే సాధ్య పడే పని కాదని ప్రభుత్వ ఆలోచన వుండవచ్చు. వాస్తవంగా అది సాధ్య పడదు. కాబట్టి వారు ఈ ల్యాండ్‌కు ఏదైతే ఎమౌంట్ గతంలో నిర్ధారించారో అదే ఎమవంట్ యిస్తారా? ఆ పరిస్థితులలో భూస్వాములు మీకు అప్పజెబితే మీరు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారా? ఈ రెండు చెప్పండి.

నేను స్పెసిఫిక్‌గా ఇంకో కేసు చెబుతున్నాను. సీలింగ్ భూమికి మేము అసెస్‌మెంట్ ఇచ్చాము. నకిరెకల్ మండలం, పాలెం గ్రామంలో ఇప్పటి వరకు మీ అధికారులు వాళ్లను సేద్యంలో పెట్టలేదు. 4, 5 అసైన్‌మెంట్ కమిటీ మీటింగులు పెట్టినా చెప్పలేదు. వాళ్లకు స్వా□ధీన పరచలేదు. ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా వున్నది. మంత్రిగారు ఆలోచించాలి. కోపము తెచ్చుకోవద్దు.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- అధ్యక్షా, కోపము వస్తే ఎవరికి నష్టం? నాకే బ్లడ్ ప్రెజర్ పెరిగి పోతుంది. నేనే డాక్టర్ బిల్ కట్టాలి. అభాండాలు వేసే ముందు గౌరవ సభ్యులు కొంత ఆలోచన చేస్తే బాగుంటుంది. మొదట ఆరోపణలు చేసి తరువాత నవ్వడం అనేది ఎవరి లక్షణమో నాకైతే తెలియడం లేదు. నాకు కోపమైతే లేదు కానీ బాధైతే వున్నది. Ths is not democratic process. It is an unfair practice. ఇప్పుడు ల్యాండ్ పర్చేజ్ స్కీము గురించి చాలా మంది గౌరవ సభ్యులు అడుగుతున్నారు. ల్యాండ్ పర్చేజ్ స్కీమున్నది. ఎస్.సి., ఎస్.టి, కానీ, వెలుగు కార్యక్రమం క్రింద కానీ ల్యాండ్ పర్చేజ్ చేస్తున్నారు. అయితే ముఖ్యంగా కల్టివబుల్ ల్యాండ్స్ గురించి మాట్లాడుతున్నారు. కొన్ని లిటిగేషన్స్ వున్నాయి. కొన్ని సేద్యం చేయగలిగిన భూములకు కల్టివేషన్స్ జరగడం లేదు. అలాగే తీవ్ర వాదుల ప్రాబ్లమ్స్‌తో మరియు ఫ్యాక్షనిస్టుల ప్రాబ్లమ్స్‌తో రకరకాలుగా కొన్ని జరగడం లేదనే విషయం మనందరికి తెలుసు. Therefore, a strategy has to be developed wherein this unproductive assets may be made productive. ఆ గ్రామాలన్నీ పోతున్నాయి. ఎకనమిక్ యాక్టివిటీ పోతున్నది. దాని వలన అందరు నష్టపోతున్నారు. We would like to develop strategies for bringing these lands under cultivation. ఇంద్రసేనారెడ్డిగారు కమిటీ గురించి చెప్పారు. ఏ పని ఆగలేదు. Keeping the Committees angle on the one side, I want to give some figures to this august House. From 1-4-2002 to 31-5-2002, this year in Cuddapah District 123 beneficiaries have received 204 acres. in Prakasam District 200 beneficiaries have received 702 acres, in Nizamabad District 11 beneficiaries have received 12.38 acres. In Nalgonda Distrsict 18 beneficiaries have received 17.84 acres and in Medak District 585.52 acres were distributed among 475 beneficiaries. In Ananthapur District 44 beneficiaries have received 82.6 acres. In Karimnagar District 5 beneficiaries have received 5.15 acres. So, the Government is at it. It is reviewing the progress and I would also like to assure the House that we would continue the same process in the days to come, because distribution of land is also in our people's interest.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- సర్‌ప్లస్ భూమి వుంది. బెనిఫిషరీస్ రడీగా వున్నారు. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ 40 సంవత్సరాలో, 50 సంవత్సరాలో చెప్పండి. There should be a time bound programme.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : It is difficult to say like that. It is a continuing process. అయితే సర్వే ప్రాబ్లమ్స్ వున్నాయి. Sir, there is also another question. How many of these people who received land have come up above the poverty line ? The answer does not seems to be a satisfactory one, because only by bringing in land reforms or land distribution, people will not come above poverty line. No doubt, distribution of land is an effective step towards that direction, but by itself it would not totally contribute for the alleviation of poverty. There are also other factors involved in it. Knowing the importance of land reforms, the Government is asking the concerned departments to take necessary care towards that direction. We are also asking the district administration to look at it seriously.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

( **The House then adjourned at 2-29 PM to meet again at 8-30 AM on Friday, the 19th of July 2002 )**